# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

శుక్రవారం 1, ఆగష్టు 2025 | 16 పేజీలు




## బాలుడి మెడ కోసిన దుండగులు

### విచారణ జరుపుతున్న పోలీసులు



కేసముద్రం, జూలై 31, ప్రభాతవార్త : ఆరేళ్ల బాలుడిపై గుర్తుతెలియని వ్యక్తులు కత్తితో దాడి చేసి మెడ కోసి పారిపోయిన సంఘటన మండలం లోని నారాయణపురం గ్రామంలో గురువారం తెల్లవారుజామున జరిగిం ది. వెంటనే బాలుడిని మహబూబాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స చేయిస్తు న్నారు.

2వ పేజీలో...



# రియల్ ధమాల్..!

- జిల్లాలో రియల్ వ్యాపారం పతనం..
- కోట్లలో భూములకు పెట్టుబడులు..
- అమ్మకాలు లేక తడిచి మోపడవుతున్న వడ్డీల భారం
- అభివృద్ధి చెందినా పెరగని ప్లాట్ల కొనుగోళ్లు
- సామాన్యుడికి అందుబాటులో లేని గృహ నిర్మాణ ముడిసరుకుల ధరలు

16 లో..

## రియల్ వ్యాపారులు, ఇన్వేస్టర్ల గుండెల్లో దడ..

జీవితంలో ప్రతి ఒక్కరూ సొంతింటి కల కనడం సహజం. ఈకోరికను నెరవేర్చుకు నేందుకు పైసా..పైసా కూడబెట్టుకొని ప్లాట్‌నో లేక అపార్టుమెంట్‌ను కొనుగోలు చేస్తారు. ముఖ్యంగా రియల్ దందా పట్టణాల నుండి పల్లెల వరకు విస్తరించింది. కొన్ని సంస్థల ప్లాట్లు విక్రయాల పేరుతో ప్రజల ముందుకు వస్తుండగా, మరికొన్ని నిర్మాణాల పేరుతో ముందు వాలుతు న్నాయి. దీంతో వ్యవసాయ భూములు ప్లాట్లుగా మారాయి. భూముల ధరలు పెరిగిపోయాయి. కాలనీల్లో సెంటు భూమి లక్షలు పలుకు తుండడం విశేషం. అయితే ఈపరిస్థితి మాత్రం నేడు తారు మారైంది. ప్లాట్లను కొనేవారు లేరు. రియల్ యజయా నులు తెచ్చిన అప్పులకు వడ్డీలు కట్టలేక అల్లాడిపోతున్నారు. ఇక ప్లాట్లు కొనుగోలు చేసినవారు ముడిసరుకుల ధరలు పెరిగిపోవడంతో నిర్మాణాలు చేపట్టలేక పోతున్నారు.

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో



## పదవి విరమణ వృత్తికే కాని..

# వ్యక్తిత్వానికి కాదు

2వ పేజీలో...

### ఏ సమస్య వచ్చిన మీకు అండగా ఉంటానన్న జిల్లా ఎస్పి శబరిష్...

ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త, పోలీస్ శాఖలో తమ పదోన్నతి కాలాన్ని పూర్తి చేసుకుని గురువారం పదవీ విరమణ చేసిన ఏఆర్ హెడ్ క్వార్టర్స్ నందు విధులు నిర్వహిస్తున్న ఆర్ఎస్ఐ సంపత్ రావును ఘనంగా సన్మానించారుఈ పదవి విరమణ కార్యక్రమానికి జిల్లా కేంద్రంలోని పోలీస్ కాన్ఫరెన్స్ హాల్ వేదికగా నిలిచింది.పదవీ విరమణ చేసిన ఆర్ఎస్ఐ సంపత్ రావును ములుగు జిల్లా ఎస్పీ శాలువా కప్పి, జ్ఞాపికను బహూకరించి పదవి విరమణ శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సన్మానించారు.

## ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో

# బర్రెలతో నిరసన..



2వ పేజీలో...

భూపాలపల్లి, ప్రభాతవార్త

తమకు చెందిన డైరీ ఫామ్ షెడ్ ను అక్రమంగా కూల్చివేశారని భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని బీసీ కాలనీకి చెందిన కూరాకుల లలిత ఓదెలు దంపతులు బర్రెలను తీసుకొని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం సాయంత్రం నిరసన వ్యక్తం చేశారు. తమకు జరిగిన అన్యాయం విషయంలో పేద కుటుంబానికి చెందిన వారు ఇటు వంటి నిరసన వ్యక్తం చేయడం భూపాలపల్లి జిల్లాలో చర్చనీ అంశంగా మారింది.

# రియల్ ధమాల్...!

-జిల్లాలో రియల్ వ్యాపారం పతనం..

-కోట్లలో భూములకు పెట్టుబడులు..

-అమ్మకాలు లేక తడిచి మోపడవుతున్న వడ్డీల భారం

-అభివృద్ధి చెందినా పెరగని ప్లాట్ల కొనుగోళ్లు

-సామాన్యుడికి అందుబాటులో లేని గృహ నిర్మాణ ముడిసరుకుల ధరలు

-రియల్ వ్యాపారులు, ఇన్వెస్టర్ల గుండెల్లో దడ..

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

జీవితంలో ప్రతి ఒక్కరూ సొంతింటి కల కనడం సహజం. ఈకోరికను నెరవేర్చుకునేందుకు పైసా..పైసా కూడబెట్టుకొని ప్లాటో లేక అపార్టుమెంట్‌ను కొనుగోలు చేస్తారు. ముఖ్యంగా రియల్ దందా పట్టణాల నుండి పల్లెల వరకు విస్తరించింది. కొన్ని సంస్థల ప్లాట్లు విక్రయాల పేరుతో ప్రజల ముందుకు వస్తుండగా, మరికొన్ని నిర్మాణాల పేరుతో ముందు వాలుతున్నాయి. దీంతో వ్యవసాయ భూములు ప్లాట్లుగా మారాయి. భూముల ధరలు పెరిగిపోయాయి. కాలనీల్లో సెంటు భూమి లక్షలు పలుకుతుండడం విశేషం. అయితే ఈపరిస్థితి మాత్రం నేడు తారుమారైంది. ప్లాట్లను కొనేవారు లేరు. రియల్ యజయానులు తెచ్చిన అప్పులకు వడ్డీలు కట్టలేక అల్లాడిపోతున్నారు. ఇక ప్లాట్లు కొనుగోలు చేసినవారు ముడిసరుకుల ధరలు పెరిగిపోవడంతో నిర్మాణాలు చేపట్టలేక పోతున్నారు.

### -జోరందుకున్న రియల్ వ్యాపార సంస్థలు..

పేద, మధ్యతరగతి అభిరుచులకు అనుగుణంగా రియల్ వ్యాపారం ఊపందుకోగా, అందుకు అనుగుణంగా రియల్ వ్యాపార సంస్థలు వెలిశాయి. రియల్ వ్యాపారం జోరుగా సాగడంతో ఇటు ప్రభుత్వ ఆదాయం గణనీయంగా పెరుగుతూ వచ్చింది. ఈక్రమంలో గత కొన్నేళ్ల కాలంగా జిల్లాలో రియల్ వ్యాపారం ఆకాశానికి ఎదిగింది. సాధారణ జీవితం గడుపుతున్న వ్యక్తులు కూడా రియల్ వ్యాపారంలో దిగి నాలుగురాళ్లు వెనకేసుకున్నారు. గడిచిన 10 ఏళ్లలో ఎందరో రియల్ వ్యాపారులు అందనంత స్థాయికి ఎదిగారు. మార్కెట్‌లో రూ.లక్ష పలికే భూమి ధర రూ.10లక్షల నుంచి 20లక్షలకు చేరుకుంది. ఇక పట్టణ ప్రాంతంలో అయితే వీటి ధరలు అందనంత ధరలకు చేరాయి. అంటే కోట్లు పలుకుతున్నాయి.

### ప్రభుత్వ భవనాలు, ఫ్యాక్టరీల పేరుతో భూములకు ధరలు

జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని ఒ రెండు మండలాల పరిధిలో ఎకరా భూమి కోట్లలో పలుకుతున్నాయి. ఇందుకు కారణం బూచిగా ప్రభుత్వ భవనాలు, ఫ్యాక్టరీలు వస్తాయంటూ బూచి చూపెడుతూ త్వరలో ఈప్రాంతం అభివృద్ధి చెందుతుందంటూ అమాయక ప్రజలను బురిడి కొట్టిస్తూ భూముల ధరలను అమాంతం పెంచేస్తూ నిలువునా దోచుకున్నారు. దీంతో కొంతమంది మాత్రం ఏకంగా టోకెన్ అడ్వాన్స్‌లు మరి తీసుకున్నట్లు తెలిసింది. మరికొందరైతే తెలిసిన వారి వద్ద వడ్డీలకు తెచ్చుకొని ఎకరాలకు ఎకరాలు కొనుగోలు చేశారు. ఈక్రమంలో ప్రభుత్వ నిబంధనలు తుంగలో తొక్కి





రాజకీయ పలుకుబడితో ఇష్టారాజ్యంగా వెంచర్లు వేలిశాయి. ఇటీవల అక్రమ వెంచర్లపై ఆరా తీస్తే అనేకం గుర్తించం కొసమెరుపు. మొత్తంగా అందమైన ప్రకటనలు, ఆకర్షణీయమైన బ్రోచర్లతో 24గంటల విద్యుత్, ఆట వస్తువులు, చక్కటి రోడ్లు, పూల మొక్కలు, ఆహ్లాదకరమైన వాతావరణం అని కొందరు, మరికొందరైతే హైవే సమీపంలో ప్రభుత్వ కార్యాలయాలు వస్తాయని నమ్మబలుకుతూ వెంచర్లు వెలిశాయి.

### -ఒక్కసారిగా పతనమైన రియల్ వ్యాపారం..

ఇదిగో..అదిగో వస్తుంది అంటూ ఇప్పటికే ఏళ్ల గడుస్తున్నాయి. జిల్లాలో జాతీయ రహదారి పక్కన రూ.కోటి నుండి సుమారు 3కోట్ల వరకు పలికినవి లేకపోలేదు. గత ప్రభుత్వంలో అనేక వెంచర్లు వెలువగా రియల్ వ్యాపారులతో పాటు సామాన్యులు, అన్ని వర్గాల వారు రియల్ వ్యాపారంలో దిగారు. కొందరు వ్యాపారులు అప్పట్లో స్థలాలు కొనుగోలు చేసి చేతులు మార్చడంతో రూ.లక్షల కోట్ల ఆదాయంను కండ్ల చూశారు. ఆశకు మాత్రం అంతం లేకుండా పోయింది. ఇంట్లో ఉన్నవి, బయట నుండి డబ్బులు తీసుక వచ్చి ఖాళీ స్థలంతో పాటు, ఎక్కడ భూములు కనబడితే ఇష్టారాజ్యంగా తాహతుకు మించి కొనుగోలు చేశారు. చాలా మంది టోకెన్ అడ్వాన్స్‌లు సైతం చెల్లించారు. తీరా భూముల ధరలు పెరగడంతో కొనుగోళ్లు మాత్రం సన్నగిల్లాయి.

### ఐపిలతో పలాయనం..

ఇదే క్రమంలో స్థలాల క్రమబద్ధీకరణ భూముల రిజిస్ట్రేషన్ ధరలను ప్రాంతను బట్టి ప్రభుత్వం పెంచడం, మరోవైపు ఇళ్ల ముడి సామాగ్రి ధరలు పెరగడంతో రియల్ వ్యాపారం సన్నగిల్లింది. వడ్డీలు తడిసి మోపడవుతున్న స్థలాల అమ్మకాలు లేకపోవడంతో దిక్కుతోచని స్థితిలో రియల్ వ్యాపారులు పడ్డారు. ఇదే సమయంలో వడ్డీ వ్యాపారులు అన్ని గ్రహించి వడ్డీలకు తీసుకున్న రియల్ వ్యాపారులపై ఒత్తిడిలు పెంచారు. స్థాయికి మించి అప్పులు చేసి వ్యాపారాలు కనుచూపు మేర లేకపోవడంతో కుటుంబ సభ్యులకు చెప్పుకోలేక, వడ్డీలు కట్టలేక కొందరు సతమతమవుతున్నారు. కొందరికైతే భూములపై టోకెన్ అడ్వాన్స్‌గా ఇచ్చినా సొమ్ము కూడా రాకుండా పోతుందని ఆందోళన తప్పడం లేదు. ఇక వ్యాపారులకు వడ్డీలకు ఇచ్చిన ఇన్వెస్టర్ల పరిస్థితి కూడా దిక్కుతోచని విధంగా మారింది. ఏదిఏమైనా జిల్లాలో ఒక్కసారిగా రియల్ వ్యాపారం ఢమాల్ అనడంతో అటు వ్యాపారుల్లో ఇటు వడ్డీ వ్యాపారుల్లో అలజడి మొదలైంది.





### పదవి విరమణ వృత్తికే కాని..

# వ్యక్తిత్వానికి కాదు

జిల్లా ఎస్పి శబరిష్.పి,ఐపిఎస్.

ఏ సమస్య వచ్చిన మీకు అండగా ఉంటానన్న ఎస్పి

ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త, పోలీస్ శాఖలో తమ పదోన్నతి కాలాన్ని పూర్తి చేసుకుని గురువారం పదవీ విరమణ చేసిన ఏఆర్ హెడ్ క్వార్టర్స్ నందు విధులు నిర్వహిస్తున్న ఆర్ఎస్ఐ సంపత్ రావును ఘనంగా సన్మానించారుఈ పదవి విరమణ కార్యక్రమానికి జిల్లా కేంద్రంలోని పోలీస్ కాన్ఫరెన్స్ హాల్ వేదికగా నిలిచింది.పదవీ విరమణ చేసిన ఆర్ఎస్ఐ సంపత్ రావును ములుగు జిల్లా ఎస్పీ శాలువా కప్పి, జ్ఞాపికను బహూకరించి పదవి విరమణ శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సన్మానించారు.ఏ సమస్య వచ్చిన మీకు అండగా ఉంటా...ఎస్పీ శబరిష్.పి,ఐపిఎస్.ఏఆర్ హెడ్ క్వార్టర్స్ నందు విధులు నిర్వహిస్తున్న ఆర్ఎస్ఐ సంపత్ రావు పోలీస్ శాఖలో సుదీర్ఘంగా సేవలందించి,పదవీ కాలం పూర్తి చేసుకుని ఉద్యోగ నిర్వహణలో అంకిత భావంతో పనిచేసి అందరి మన్ననలను పొందారని ప్రశంసిస్తు జిల్లా ఎస్పీ ,ఆర్ఎస్ఐ సంపత్ రావుకి శుభాకాంక్షలు తెలియజేశారు.పోలీస్ విభాగంలో సుదీర్ఘ కాలంగా విధులు నిర్వహించి పదవీవిరమణ చేసిన సిబ్బంది సేవను మరువమని, పదవీవిరమణ చేసిన మీరు పోలీస్ కుటుంబంలో ఎలాంటి సమస్య వచ్చిన తనను సంప్రదించవచ్చని అన్నారు."పోలీసు రిటైర్ మెంట్ కేవలం వృత్తికే...కాని వారి వ్యక్తిత్వానికి కాదు" అని కొనియాడారు. విధి నిర్వహణలో పగలనక, రాత్రనక, పండగల సమయంలో భార్యా,పిల్లలకు దూరంగా ఉండి విధులు నిర్వహించినారన్నారు. పదవి విరమణ చేసిన పోలీసులు ఇకపై కుటుంబ సభ్యులతో ఆనందంగా వారి భావిజీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని జిల్లా ఎస్పీ ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో ఎస్ బి ఇన్స్పెక్టర్ శంకర్,ఆర్ఐలు స్వామి, తిరుపతి, వెంకటనారాయణ,పదవి విరమణ పొందిన సంపత్ రావు కుటుంబ సభ్యులు,తోటి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## బాలుడి మెడ కోసిన దుండగులు

## విచారణ జరుపుతున్న పోలీసులు

కేసముద్రం, జూలై 31, ప్రభాతవార్త : ఆరేళ్ల బాలుడిపై గుర్తుతెలియని వ్యక్తులు కత్తితో దాడి చేసి మెడ కోసి పారిపోయిన సంఘటన మండలంలోని నారా యణపురం గ్రామంలో గురువారం తెల్లవారుజామున జరిగింది. వెంటనే బాలుడిని మహబూబాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స చేయిస్తు న్నారు. ఈ సంఘటన సమాచారం అందుకున్న పోలీసులు గ్రామానికి వెళ్లి విచారణ చేపట్టారు. గ్రామస్తులు తెలిపిన ప్రకారం వివరాలిలా ఉన్నాయి. నారాయణపురం గ్రామానికి చెందిన పందుల ఉపేందర్, శిరీషల పెద్ద కుమారుడు పందుల మునీష్‌కుమార్ (6) అదే గ్రామంలోని యూపిఎస్‌లో ఒకటవ తరగతి చదువుతున్నాడు. రోజులాగే బుధవారం రాత్రి తన తల్లిదం డ్రులు, మరో బాలుడితో కలిసి పడుకున్న మునీష్‌కుమార్ గురువారం తెల్లవా రుజామున ఒక్కసారిగా రోదించడంతో లేచిన తండ్రి ఉపేందర్, నానమ్మ మంగమ్మలు ఏం జరిగిందోనని చూసారు. గొంతునుండి రక్తస్రావమవుతూ ఏడుస్తున్న మునీష్‌కుమార్‌ను చూసి వారు ఒక్కసారిగా నిచ్చేష్టులయ్యారు. వెంటనే తేరుకొని గ్రామంలోని ఆర్ఎంపి వైద్యుడి దగ్గరికి ఆ తర్వాత మహ బూబాబాద్ ఏరియా ఆసుపత్రికి మునీష్‌కుమార్‌ను తరలించి చికిత్స చేయిస్తు న్నారు. ఈ సందర్భంగా బాలుడి తండ్రి ఉపేందర్ మాట్లాడుతూ ఇంట్లోకి చొరబడిన గుర్తుతెలియని వ్యక్తులు ఈ ఘాతుకానికి పాల్పడ్డారని, ఎనిమిది నెలల క్రితమే తన చిన్న కుమారుడు నీటి తొట్టిలో పడి మృతి చెందాడని, ఇప్పుడు పెద్ద కొడుకుపై కత్తితో దాడి జరిగిందని విలపిస్తూ తెలిపాడు, గ్రామంలో తనకు ఎవరితో శత్రుత్వంలేదని అన్నాడు. ఇదిలా ఉండగా కేసముద్రం పిఎస్ఐ నరేష్ తన సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. సంఘటనపై విచారణ జరుపుతున్నట్లు తెలిపారు.

## ఉపాధ్యాయ వృత్తిలో గోవింద సత్యనారాయణ సేవలు ఎనలేనివి...

పిఆర్టియు జిల్లా అధ్యక్షుడు సుభాకర్.


చిట్యాల, జూలై 31 ప్రభాతవార్త; ఉపాధ్యాయ వృత్తిలో గోవింద సత్యనారాయణ సేవలు ఎనలేనివనీ పి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు రేగూరి సుభాకర్ రెడ్డి అన్నారు. మండలం లోని చల్లగరిగ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయునిగా విధులు నిర్వర్తిస్తున్న గోవింద సత్యనారాయణ పదవి విరమణ సన్మాన సభ పరకాల పట్టణంలోని ఆర్ ఆర్ గార్డెన్స్ లో గురువారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షుడి గా పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయుడు శ్రీపాల్ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా జిల్లా అధ్యక్షుడు రేగూరి సుభాకర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ అన్ని వృత్తుల్లో కెల్లా ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనదని అన్నారు. ఈ వృత్తిలో ఉన్న గౌరవం మరే వృత్తిలో చెప్పారు. సుదీర్ఘ కాలం పాటు వివిధ పాఠశాలల్లో అంకితభావంతో పనిచేసి ఎంతో మంది విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేసిన ఘనత గోవింద సత్యనారాయణ కు దక్కుతుందన్నారు. సంఘంలో ఎన్నో పదవులు అనుభవించి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడిగా పని చేస్తూ, గోవింద సత్యనారాయణ తన సంఘం కోసం ఇతోదికంగా కృషి చేశారని తెలిపారు .ఉపాధ్యాయుల అపరిష్కృత సమస్యల పరిష్కారానికి పిఆర్టియు ముందంజలో ఉంటుందని స్పష్టం చేశారు. ఉపాధ్యాయ సమస్యల పరిష్కారమే పిఆర్టియు ధ్యేయమన్నారు. అనంతరం భూపాల్ పల్లి జిల్లా విద్యాశాఖ అధికారి ముద్ద మల్ల రాజేందర్ మాట్లాడుతూ విద్యా రంగములో సత్యనారాయణ సేవలు ఎనలేనివని అన్నారు సేవా భావమే లక్ష ్యంగా పాఠశాల అభివృద్ధి కోసం విద్యార్థుల భవిష్యత్తు కోసం గోవింద సత్యనారాయణ ఎన్నో సేవలు చేశారని కొనియాడారు. వారిని స్ఫూర్తిగా తీసుకొని నేటితరం ఉపాధ్యాయులు పనిచేయలన్నారు.

### ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో

# బర్రెలతో నిరసన..

భూపాలపల్లి, ప్రభాతవార్త

తమకు చెందిన డైరీ ఫామ్ షెడ్ ను అక్రమంగా కూల్చివేశారని భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని బీసీ కాలనీకి చెందిన కూరాకుల లలిత ఓదెలు దంపతులు బర్రెలను తీసుకొని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం సాయంత్రం నిరసన వ్యక్తం చేశారు. తమకు జరిగిన అన్యాయం విషయంలో పేద కుటుంబానికి చెందిన వారు ఇటువంటి నిరసన వ్యక్తం చేయడం భూపాలపల్లి జిల్లాలో చర్చ నీ అంశంగా మారింది. భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని మంజు నగర్ బీసీ కాలనీ చెందిన కూరాకుల లలిత ఓదెలు కు చెందిన డైరీ ఫామ్ షెడ్డును ఇటీవల మున్సిపాలిటీకి చెందిన సిబ్బంది కూల్చివేశారు. దీంతో ఆ దంపతులు మున్సిపాలిటీ పోలీసులను ఆశ్రయించగా మాకు ఎటువంటి సమాచారం లేదు అని చెప్పడంతో దిక్కుతోచగా వారికి జీవనోపాధి అయిన బర్రెలతో క్యాంపు కార్యాలయం లోపలికి పంపి నిరసన చెప్పారు. ఈ సందర్భంగా కూరాకుల లలిత ఓదెలు మాట్లాడుతూ అక్రమంగా షెడ్డును కూల్చి వేయడం వల్ల బర్రెలు ఇబ్బందులు పడుతున్నాయని తమకు న్యాయం చేయాలని కోరుతూ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంకు రావడం జరిగిందని వారు తెలిపారు.



## ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ తప్పనిసరి

నల్లబెల్లి, జులై 31, ప్రభాతవార్త



ఏ ప్రభుత్వ శాఖలో పనిచేస్తున్న ప్రతి ఉద్యోగికి పదవి విరమణ అనే ఘట్టం తప్పనిసరి అని స్థానిక తహసీల్దార్ ముప్పు కృష్ణ, మహబూబాబాద్ జిల్లా పంచాయతీ అధికారి హరిప్రసాద్‌లు పేర్కొన్నారు. మడల కేంద్రంలోని ఎంపిడివో కార్యాలయంలో ఎంపిడివో నర్సింహమూర్తి గురువారం పదవి విరమణ రోజు సందర్భంగా ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అధిగా



పాల్గొన్న అధికారులు మాట్లాడుతూ ప్రతి ఉద్యోగికి పదవి విరమణ అనేది తప్పనిసరి అని తాను కర్తవ్య నిర్వహణ నిర్వహిస్తున్న క్రమంలో ప్రజలతో మమేకమై తత్సంబంధాలు పెంచుకున్నప్పుడే అవి చిరస్థాయిగా నిలిచిపోతాయని వారు గుర్తు చేశారు. పదవి విరమణ పొందుతున్న ఎంపిడివో నర్సింహమూర్తి పట్ల ప్రజలు, అధికారులు, ప్రజాప్రతినిధులు మమేకమై ఉండటమే ఇందుకు నిదర్శనమని వారు గుర్తు చేశారు. అనంతరం ఎంపిడివో దంపతులతో పాటు ఎంపిడివో తల్లిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తాజామాజీ తాజా ప్రతినిధులు, గతంలో ఇక్కడ విధులు నిర్వహించిన ఎంపిడివో విజయ్‌కుమార్, ప్రస్తుత మండల పంచాయతీ అధికారి రవీందర్, సూపరిండెంట్ అబీద్‌అలీ, వివిధ శాఖల అధికారులు ఉపాధిహామి సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, ప్రభుత్వ ఉపాధ్యాయులు స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## ఎరువుల కృత్తిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు

**-ఏడిఏ దామోదర్‌రెడ్డి**



నల్లబెల్లి, జులై 31, ప్రభాతవార్త

ఎరువుల బస్తాలను నిల్వ చేసి కృత్తిమ కొరత సృష్టించినట్లయితే ఎంతటి వారిపై అయిన చర్యలు తీసుకోక తప్పదని నర్సంపేట వ్యవసాయ సంచాలకులు దామోదర్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని గురువారం మేడపల్లి రైతు పరస్పర సహకార సంఘంతో పాటు శనిగరం గ్రామానికి చెందిన మన ఆగ్రోస్‌తో పాటు వివిధ ప్రైవేటు షాపుల్లో ఆయన తనిఖీ నిర్వహించారు. స్టార్ రిజిస్టర్లను రైతులు ఎరువులు కొనుగోలు చేస్తే అందించే రశీదులను సైతం ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎరువుల బస్తాల నిల్వలు వ్యవసాయానికి అనుగుణంగా సరిపోను ఉన్నాయని రైతులు అధైర్య పడవద్దని ఆయన సూచించారు. అవసరం ఉన్నంత వరకే ఎరువులను కొనుగోలు చేయాలే తప్పా అదనంగా నిల్వ ఉంచేందుకు అన్నదాతలు ఇబ్బందులు పడి కొనుగోలు చేయవద్దని ఆయన కోరారు. రైతులు యూరియాను నిల్వ చేసుకున్నట్లయితే నత్రజని విలువలను కాపాడలేరని తద్వారా అన్నదాతలు నష్టపోతారని ఆయన వివరించారు. అనంతరం మండల ంలోని అన్ని గ్రామాలలో ఉన్న ఎరువుల షాపులలో అమ్మకాల గురించి అడిగి తెలుసుకున్నారు. వీరి వెంట మండల వ్యవసాయాధికారి బన్న రజిత, ఏఈవోలు శివకుమార్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదకరంగా మిషన్‌భగీరథ గుంట

**-పరిశీలించిన బిజెపి నాయకులు**

**-స్పందించిన మున్సిపల్ కమిషనర్**

నర్సంపేట, జులై 31, ప్రభాతవార్త



పట్టణంలోని 21వ వార్డు చింతల నరేందర్ ఇంటి వద్ద మిషన్ భగీరథ పైప్‌లైన్ తీయగా పెద్ద గుంత ఏర్పడింది. దీనిని స్థానిక అధికారులు మున్సిపల్ సిబ్బంది ఏమాత్రం పట్టించుకోకుండా వ్యవహరిస్తున్నారు. ఈ ప్రాంతంలో ప్రైవేటు పాఠశాల ఉన్నందున విద్యార్థులు నిత్యం ఈ గుంత పక్క నుండే వెళుతుంటారు. గుంత ప్రమాదకరంగా మారడంతో బిజెపి నాయకులు జూలూరి మనీష్‌గౌడ్, బిజెవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు కొంకీస విఙ్ఞేష్‌గౌడ్‌లు గుంతను పరిశీలించి స్థానిక కమీషనర్ కాటం భాస్కర్ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో స్పందించిన కమీషనర్ మున్సిపాలిటీ క్యాంటీన్ ఇన్‌స్పెక్టర్ కిరణ్‌తో గుంతను పరిశీలించి తక్షణమే గుంతను పూడుస్తామని అందుకు చర్యలు తీసుకుంటామని కమీషనర్ హామి ఇచ్చారు.

## బాదిత కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే పరామర్శ

చెన్నారావుపేట, జులై 31, ప్రభాతవార్త



మండలంలోని పలు గ్రామాల్లో బాధిత కుటుంబాలను నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి గురువారం పరామర్శించారు. మండలంలోని పదహారుచింతల్‌తండా గ్రామానికి చెందిన బిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు బానోతు గణేష్‌ను అలాగే ధర్మతండాలో భూక్యవాలి కుటుంబ సభ్యులను, పాపయ్యపేటలో భూక్య ఈర్యనాయక్ కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు. వీరి వెంట మంల పార్టీ అధ్యక్షుడు బాల్నె వెంకన్న, మాజీ జడ్పిటిసి పత్తినాయక్, మాజీ ఎంపిపి జక్క అశోక్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్లు కొండవీటి ప్రదీప్‌కుమార్, అమ్మ రాజేష్, మాజీ సర్పంచ్‌లు కుండె మల్లయ్య, బోడ సమ్మునాయక్, మండల యూత్ ప్రెసిడెంట్ మంచోజు మనోజ్‌కుమార్, బుర్ర సుదర్శన్‌గౌడ్, గుర్రం రవి, బోడ భద్రు, బోడ మురళినాయక్ తదితరులు పాల్గొన్నారు.

## తాళాలు పగలగొట్టి దొంగతనానికి పాల్పడి

చెన్నారావుపేట, జులై 31, ప్రభాతవార్త

కొంత మంది గుర్తు తెలియని వ్యక్తులు ఇంట్లో దొంగతనానికి పాల్పడిన సంఘటన మండల కేంద్రం చెన్నారావుపేటలో నెలకొంది. బాధితుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. చెన్నారావుపేట గ్రామానికి చెందిన తాళ్లపెల్లి నర్సయ్యగౌడ్ రెండు రోజుల క్రితం కుటుంబ సభ్యులతో కలిసి హైదరాబాద్‌లోని ఆసుపత్రికి వెళ్లాడన్నారు. ఈ క్రమంలో బుదవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ఇంటితాలం పగులగొట్టి లోనికి ప్రవేశించారన్నారు. ఇంట్లో ఉన్న నగదు రూపాయలు 27వేలు ఎత్తుకెళ్లారన్నారు. స్థానికులు గురువారం ఉదయం గమణించి పోలిసులకు సమాచారం అందించారు. దీంతో ఎస్ఐ రాజేష్‌రెడ్డి క్లూస్ టీమ్ పోలిసులు జాగిరాలతో ఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. కాగా బాధిత కుటుంబ సభ్యుల ఫిర్యాదుద మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.



## నేరాలు-దారుణాలు

## వ్యాదుల నివారణకు పరిశుభ్రతను పాటించాలి

నెక్కొండ, జులై 31, ప్రభాతవార్త



సీజనల్ వ్యాదులు ప్రబలుతున్నందున ప్రజలు వ్యక్తిగత పరిసరాల పరిశుభ్రతను పాటించడంతో ఎంతో మంచిదని వైద్యాధికారి డా.అఖిల్ అన్నారు. అలంకానిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో మండలంలోని పెద్దకోర్పోలు గ్రామంలో గురువారం వైద్య శిబిరాలు ఏర్పాటు చేశారు. వైద్యాధికారి గ్రామస్తులను పరీక్షించి పలువురికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణి చేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ జాగ్రత్తలు పాటిస్తే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారన్నారు. అలాగే అసంక్రమిత వ్యాధుల వ్యాప్తి పట్ల అప్రమత్తంగా ఉండాలని ముందస్తుగా వైద్య పరీక్షలు చేయించుకోవడం ఎంతో మంచిదన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలను ప్రజలు వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ రమాదేవి, సిబ్బంది కరుణ, ఇంచార్జి పంచాయతీ కార్యదర్శి నవీన్, కారోబార్ వెంకటేశ్వర్లు, ఆశా కార్యకర్త కవిత తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే దొంతి

నెక్కొండ, జులై 31, ప్రభాతవార్త



మండలంలోని రెడ్లవాడ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మాజీ ఎంపిపి పిఏసిఎస్ చైర్మన్ ఆవుల చంద్రయ్య తల్లి నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆవుల శ్రీనివాస్ నానమ్మ అనారోగ్యంతో మృతిచెందగా నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిల చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ పరామర్శలో పిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, నెక్కొండ మార్కెట్ కమిటి చైర్మన్ రావుల హరీష్‌రెడ్డి, నర్సంపేట, మార్కెట్ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బక్కి అశోక్, డిసిసి ప్రధాన కార్యదర్శి పెండ్యాల హరిప్రసాద్, నర్సంపేట కోర్టు ఏజీపీ బండి శివకుమార్, రామాలయ కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్‌రెడ్డి, మండల పార్టీ ఉపాధ్యక్షులు పొలిశెట్టి బాను తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన జిల్లా ప్రధాన కార్యదర్శి

చిట్యాల, జులై 31 ప్రభాతవార్త:



చిట్యాల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బండి సుదర్శన్ గౌడ్ కుమారుడు బండి కిరణ్ ఇటీవల మృతి చెందాడు. మృతుడి స్వగ్రామం ఆకనపల్లి గ్రామానికి వెళ్లి బండి సుదర్శన్ గౌడ్ ను కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ముకిరాల మధు వంశీకృష్ణ గురువారం పరామర్శించారు. మృతుడి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన వెంట జిల్లా, మండల నాయకులు చిలుకల రాజ కొమురయ్య, అల్లం రాజు, పువ్వాటి వెంకటేశ్వర్లు, తదితరులు ఉన్నారు.

కాటారం వార్త

# కాళేశ్వరంలో పలు దుకాణాల కోసం వేలం

-వేలం పాటలో పాల్గొన వ్యాపారులు

-పర్యవేక్షణాధికారిగా పరకాల డివిజన్ ఇన్స్పెక్టర్ కవిత

-టెండర్ల ద్వారా ఆదాయం రూ.61,31,782-

-వాయిదా పడ్డ మిగతా 6 టెండర్లు

కాళేశ్వరం, జూలై 31, ప్రభాతవార్త



శ్రీ కాళేశ్వర-ముక్తీశ్వర స్వామి దేవస్థానం కాళేశ్వరం ఈఓ కార్యాలయంలో వివిధ షాపులు నడుపుకొను లైసెన్స్ హక్కుల గురించి గురువారం ఇ-టెండర్, సీల్డ్ టెండర్, బహిరంగ వేలమును కార్య నిర్వహణాధికారి ఎస్.మహేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. సదరు టెండర్లకు పర్యవేక్షణాధికారిగా పరకాల డివిజన్ ఇన్స్పెక్టర్ నందనం కవిత పాల్గొన్నారు. షాప్ నెంబర్ 3లో బొమ్మలు, గాజులు, ఆటవస్తువులు అమ్ముకొను హక్కునకు రూ.6,80,000/-,టెంకాయలు, పూజా సామాగ్రి అమ్ముకొను హక్కునకు రూ.23,00,000/-, షాప్ నెంబర్ 5లో బొమ్మలు గాజులు, ఆటవస్తువులు అమ్ముకొను హక్కునకు 7,90,116/-, కొబ్బరి ముక్కలు పోగు చేసుకును హక్కునకు 20,11,666/-, అమ్మవార్ల చీరలు పోగు చేసుకొను హక్కునకు 3,50,000/- వేల రూపాయలు హెచ్చు పాటలు వచ్చినట్లు తెలిపారు. మిగతా 6 టెండర్లు సరియైన పాట దారులు రానందున తదుపరి నిర్వహించుటకు వాయిదా వేయడమైనదని తెలిపారు. గురువారం నిర్వహించిన టెండర్ల ద్వారా దేవస్థానమునకు రూ.61లక్షల31వేల782 ఆదాయము వచ్చినట్లు ఈఓ ఎస్ మహేష్ తెలిపారు.

## పశువులను రోడ్లపై వదిలితే చర్యలు తప్పవు

-మహదేవపూర్ ఎస్సై పవన్ కుమార్

మహదేవపూర్, జూలై 31, ప్రభాతవార్త



పశువులను రోడ్లపై వదిలితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై పవన్ కుమార్ పేర్కొన్నారు. పశువుల యజమానులు తమ పశువులను వదలడంతో రాత్రి వేళలో రోడ్లపై పడుకోవడం వల్ల ప్రయాణికులు అసౌకర్యానికి గురవుతున్నారని, ద్విచక్ర వాహనదారులు ప్రమాదాల భారిన పడుతున్నారని, భారీ వాహనాల రాకపోకలతో పశువులు మృతి చెంది నష్టం వాటిల్లే అవకాశాలు ఉన్నాయని అన్నారు. ఇందుకు గాను మండల పరిషత్ కార్యాలయంలో నోటీసు ఇచ్చామని అన్నారు. పశువులు రోడ్లపై రాకుండా యజమానులు జాగ్రత్తలు తీసుకోవాలని, లేదంటే గ్రామపంచాయతీ, పోలీస్ సమన్వయంతో యజమానులకు జరిమానా విధించడమే కాకుండా పశువులను గోశాలకు తరలించడం జరుగుతుందని అన్నారు.

## వసతి గృహంలో పరిశుభ్రతను పాటించాలి

-విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలి

-ఎంజేపి పాఠశాలను తనిఖీ చేసిన తహశీల్దార్ నాగరాజు

కాటారం, జూలై 31, ప్రభాతవార్త



కాటారం మండలకేంద్రంలోని ఎంజేపి బాలుర పాఠశాలను కాటారం తహశీల్దార్ ఏ.నాగరాజు గురువారం తనిఖీ చేశారు. పాఠశాలలోని కిచెన్, స్టోర్ రూమ్, డైనింగ్ హాల్ని తనిఖీ చేశారు. ఆహార నాణ్యత, ఆర్ఓ ప్లాంట్, వ్యక్తిగత పరిశుభ్రత, హాస్టల్, స్కూల్ ఆవరణ సక్రమంగా నిర్వహించాలని ప్రిన్సిపాల్, సిబ్బందిని తహశీల్దార్ ఆదేశించారు. వారివెంట ఎంజేపి సిబ్బంది ఉన్నారు.

## పదవీ విరమణ పొందిన పోలీసు అధికారులకు సన్మానం

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో



పోలీసు శాఖలో 35 ఏళ్ల పాటు సమర్థవంతం గా విధులు నిర్వహించి పదవీ విరమణ పొందు తున్న రేగొండ ఏఎస్సై మల్యాల ప్రభాకర్, ఘనపురం ఏఎస్సై బైరే అబ్బయ్యలను జిల్లా పోలీసు కార్యాలయంలో గురువారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే పూలమాలలు, శాలువాలతో సన్మానించి, వారికి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా సుదీర్ఘ కాలం క్రమశిక్షణతో, బాధ్యతాయుతంగా విధులు నిర్వహించి, పదవి విరమణ పొందడం అభినందనీయమని, అంకిత భావంతో ఇరువురు పోలీసు అధికారులు ప్రజలకు విశిష్ట సేవలందించారని ఎస్పీ కిరణ్ ఖరే కొనియాడారు. పదవి విరమణ అనేది అనివార్యమని, ప్రతిఒక్కరూ పదవీ విరమణ పొందుతారని, వారి భావిజీవితం సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఎస్పీ ఆకాంక్షి ంచారు. కార్యక్రమంలో భూపాలపల్లి అడిషనల్ ఎస్పీ ఏ.నరేష్ కుమార్, రిజర్వు ఇన్స్పెక్టర్లు రత్నం, శ్రీకాంత్ ,జిల్లా పోలీసు అధికారుల సంఘం నేత యాదిరెడ్డి, పదవి విరమణ పొందుతున్న ప్రభాకర్, అబ్బయ్య, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్తున్న ఏపీఎంకు ఘన సన్మానం

మహదేవపూర్, జూలై 31, ప్రభాతవార్త



మహదేవపూర్ మండలంలో సెర్ప్ ఏపీఎంగా గత ఐదు సంవత్సరములుగా విధులను నిర్వర్తించి బదిలీపై వెళ్తున్న ఏపిఎం టి. రవీందర్కి సెర్ప్ సిబ్బంది సీసీలు, వివోఏలు, అకౌంటెంట్, ఆపరేటర్, మండల సమాఖ్య ఓబీలు సన్మానం చేశారు. ఈ సందర్భంగా పలువురు సిబ్బంది, సభ్యులు మాట్లాడుతూ..రవీందర్ ఏపిఎంగా పనిచేసిన కాలంలో సెర్ప్ ఆక్టివిటీస్లో మహాదేవపూర్ మండలంను ముందంజలో ఉంచారని, ముఖ్యంగా సంఘాల యొక్క రుణముల రికవరీ శాతము 99.6 శాతముగా ఉంచడం జరిగినదన్నారు. తద్వారా ఆ సంఘాల మహిళలు వడ్డీ లేని రుణాలు లబ్ది పొందినారని తెలిపారు. అదేవిధంగా సంఘాలలోని పేద సభ్యులను గుర్తించి వారికి కొత్త ఆదాయ మార్గాలను ఏర్పరిచి వారి యొక్క కుటుంబ ఆదాయం పెంచడం జరిగినదన్నారు. యూనిఫామ్ స్టిచ్చింగ్ సెంటర్ని ఏర్పరిచి 15 మంది పేద మహిళలకు ఆదాయ మార్గాన్ని చూపించడం జరిగిందని తెలిపారు. ఇప్పటివరకు వారిచే 20వేల స్కూల్ విద్యార్థుల యూనిఫామ్స్ కుట్టించడం జరిగిందన్నారు. ప్రభుత్వం ఏర్పరిచిన ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాలను జిల్లాలోనే అధికంగా మహాదేవపూర్ మండలంలో గ్రౌండ్ చేయడం జరిగిందని అన్నారు. ఈసందర్భంగా ఏపిఎం టి.రవీందర్ మాట్లాడుతూ..తను మహాదేవపూర్ మండలంలో పనిచేసిన ఈ కాలంలో సిబ్బంది, పై అధికారులు, ప్రజా ప్రతినిధులు, లైన్ డిపార్ట్మెంట్ సిబ్బంది చాలా సహకరించి ప్రోత్సహించారని వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

## తాళాలు పగలగొట్టి ఆలయంలో చోరి

నెక్కొండ, జూలై 31, ప్రభాతవార్త

గుర్తు తెలియని వ్యక్తులు ఆలయంలో చోరి చేసిన సంఘటన మండలంలోని పెద్ద కోర్పోలు గ్రామంలోని శ్రీ హనుమాన్ సీతారామచంద్రస్వామి దేవాలయంలో గురువారం నెలకొంది. గుడి యొక్క తాళం పగలగొట్టి గుడి లోపల ఉన్న వెండి శఠగోపం, వెండి గిన్నె, ఒక చిన్న ప్లేటు మొత్తం 24 తులాల వెండి ఆభరణములను దొంగిలించినట్లు ఇట్టి విషయమై గుడి పూజారి పురోహితులు రామానుజ వెంకటేశ్వర్లు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మహేందర్ పేర్కొన్నారు.



## రాజారాం నాయక్ భవిష్యత్తులో మరిన్ని పదవులు అధిరోహించాలి

-ఫర్టిలైజర్ అసోసియేషన్ అధ్యక్షులు కవ్వాల చంద్రశేఖర్

-నూతన మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాజారాంకు ఘన సన్మానం

కాటారం, జూలై 31, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన డైరెక్టర్గా నియమితులైన మహాముత్తారం మండలం పెగడపల్లి గ్రామానికి చెందిన జాటోత్ రాజారాం నాయక్ని కాటారం మండల ఫర్టిలైజర్స్ అసోషియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. అనంతం పూల బోకే అందజేసి శాలువాతో సన్మానం చేసి మిఠాయి తినిపించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా కాటారం మండల ఫెర్టిలైజర్ యూనియన్ అధ్యక్షుడు కవ్వాల చంద్రశేఖర్ మాట్లాడుతూ..జాటోత్ రాజారాం నాయక్ భవిష్యత్తులో మరిన్ని పదవులు అధిరోహించాలని ఆకాంక్షి ంచారు. కార్యక్రమంలో కాటారం మండలం ఫర్టిలైజర్ యూనియన్ అధ్యక్షుడు కవ్వాల చంద్రశేఖర్, గౌరవ అధ్యక్షులు బొమ్మ సమ్మిరెడ్డి, కొత్త రాజేందర్, అల్లాడి చంద్రమౌళి, నిడిగొండ చెన్నకేశవ్, గట్టు రమేష్, సామ బాలచందర్, తోట కోటేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## డిపీవోతో మర్యాదపూర్వక కలయిక

నల్లబెల్లి, జూలై 31, ప్రభాతవార్త



మహబుబాబాద్ జిల్లా పంచాయతీ అధికారి హరిప్రసాద్ను నల్లబెల్లి మండల వివిధ గ్రామాల పంచాయతీ మల్టీపర్పస్ వర్కర్లు గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు. మండల కేంద్రంలోని ఎంపిడివో కార్యాలయంలో ఎంపిడివో నర్సింహమూర్తి పదవివిరమణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగ పాల్గొన్న మహబూబాబాద్ జిల్లా పంచాయతీ అధికారి హరిప్రసాద్ను మల్టీపర్పస్ వర్కర్లు గతంలో ఇక్కడ ఈవోపిఆర్డిగా విధులు కొనసాగించి మహబూబాబాద్ జిల్లా పంచాయతీ అధికారిగా విధులు నిర్వహించడంపై వారు అభినందనలు తెలియజేశారు. అనంతరం ఆత్మీయంగా మర్యాదపూర్వకంగా కలిసినట్లు వారు పేర్కొన్నారు.

# ఆర్థిక సంక్షోభాలకు ఫ్రైడ్‌మాన్ సిద్ధాంతాలే పరిష్కారం

*జులై 31, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :*



ఉజ్వల భారతి స్వచ్ఛంద సంస్థ కార్యాలయంలో ప్రముఖ ఆర్థికవేత్త, నోబెల్ బహుమతి గ్రహీత మిల్టన్ ఫ్రైడ్‌మాన్ 113వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ సీఈవో ఆచార్య గడ్డం భాస్కర్ మాట్లాడుతూ, మిల్టన్ ఫ్రైడ్‌మాన్ సిద్ధాంతాలు నేటికీ ఆర్థిక వ్యవస్థలకు ఎంతో కీలకమని పేర్కొన్నారు. ఆధునిక సమాజంలో ఆర్థిక వ్యవస్థలు ఎదుర్కొంటున్న సమస్యలకు, ద్రవ్యోల్బణాన్ని అధిగమించడానికి, ఆర్థిక సంక్షోభం నుంచి బయటపడటానికి, ఆర్థిక వ్యవస్థను స్థిరీకరించడానికి ఫ్రైడ్‌మాన్ ద్రవ్యరాశి సిద్ధాంతం నేటికీ ఎంతో ప్రాముఖ్యత కలిగి ఉందన్నారు. మిల్టన్ ఫ్రైడ్‌మాన్ ఒక అమెరికన్ ఆర్థికవేత్త. అతను 20వ శతాబ్దంలో ఆర్థిక శాస్త్రంపై గణనీయమైన ప్రభావాన్ని చూపారన్నారు. స్వేచ్ఛా మార్కెట్ ఆర్థిక వ్యవస్థకు అనుకూలంగా వాదించిన ఆయన, ప్రభుత్వ నియంత్రణలకు వ్యతిరేకంగా గట్టిగా నిలబడ్డారని తెలిపారు. 1976లో ఆయనకు ఆర్థిక శాస్త్రంలో నోబెల్ బహుమతి లభించింది. ఇర్వింగ్ ఫిషర్, మార్షల్, కీన్స్ వంటి ఆర్థికవేత్తల ద్రవ్యరాశి సిద్ధాంతాలను క్షుణ్ణంగా పరిశీలించిన ఫ్రైడ్‌మాన్, "ది క్వాంటిటీ థియరీ ఆఫ్ మనీ ఏ రీస్టేట్మెంట్ " అనే తన వ్యాసంలో ఆధునిక ద్రవ్యవాదం గురించి వివరించారు. ద్రవ్యరాశి సిద్ధాంతం అనేది ద్రవ్య డిమాండ్ యొక్క సిద్ధాంతం మాత్రమేనని, దీనికి ఉత్పత్తి, ఆదాయం లేదా ధరలతో సంబంధం ఉండదని ఆయన స్పష్టం చేశారు. ద్రవ్యాన్ని వినిమయ మాధ్యమం కంటే సంపదగా పరిగణించడమే ప్రాథమికమని ఫ్రైడ్‌మాన్ వివరించారు. ద్రవ్యోల్బణాన్ని అరికట్టడానికి ద్రవ్య సరఫరాను నియంత్రించాలని ఆయన ప్రతిపాదించిన సిద్ధాంతాలు నేటికీ ఆచరణీయమైనవిగా భాస్కర్ ఉద్ఘాటించారు. మిల్టన్ ఫ్రైడ్‌మాన్ సిద్ధాంతాలు, ముఖ్యంగా ద్రవ్యోల్బణం, ప్రభుత్వ జోక్యంపై ఆయన ఆలోచనలు ప్రస్తుత ఆర్థిక పరిస్థితులపై తీవ్ర ప్రభావాన్ని చూపుతున్నాయి. ఆయన ప్రతిపాదించిన ద్రవ్యవాదం (మోనిటేరిజం) సిద్ధాంతం ప్రకారం, ద్రవ్యోల్బణం ఎల్లప్పుడూ డబ్బు సరఫరాలో పెరుగుదల వల్లే వస్తుంది. కాబట్టి, ప్రభుత్వాలు ద్రవ్య సరఫరాను నియంత్రించడం ద్వారా ద్రవ్యోల్బణాన్ని అదుపు చేయవచ్చని ఈ సిద్ధాంతం సూచిస్తుంది. ఆయన సిద్ధాంతాలు 1980ల నాటి ప్రభుత్వ విధానాలపై గణనీయమైన ప్రభావాన్ని చూపాయి. అంతేకాకుండా, 2008 ఆర్థిక సంక్షోభం తర్వాత ఫెడరల్ రిజర్వ్ అనుసరించిన ద్రవ్య విధానాన్ని కూడా ప్రభావితం చేశాయని గడ్డం భాస్కర్ పేర్కొన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఆర్థిక వ్యవస్థ ఎదుర్కొంటున్న ఒడిదొడుకులను తట్టుకునేందుకు మేధావులు, విద్యార్థులు, పరిశోధకులు ప్రముఖ ఆర్థికవేత్త మిల్టన్ ఫ్రైడ్‌మాన్ సిద్ధాంతాలపై లోతుగా అధ్యయనం చేయాలని ఆచార్య గడ్డం భాస్కర్ సూచించారు. ఈ జయంతి వేడుకలో ఎంఎన్ మూర్తి, సుభాష్ రెడ్డి టి. శ్రీనివాస్, నాగరాజు, వివేకానంద తదితులు పాల్గొన్నారు.

## మల్లన్నను దర్శించుకున్న జిపిఏ డైరెక్టర్

*ఐనవోలు,ప్రభాతవార్త*



ప్రముఖ శైవ క్షేత్రమైన శ్రీ ఐన వోలు మల్లికార్జున స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించా రు.తెలంగాణ పోలీస్ డ్యూటీ మీట్ 2025 సందర్భంగా మా మునూరు పోలీస్ ట్రైనింగ్ సెంటర్ (పిటిసి)కి వెళ్లి అనం తరం స్వామివారిని దర్శించు కోగా ముందుగా ఆలయ అర్చ కులు మధుకర్ శర్మ, నరేష్ శ ర్మ,శ్రీనివాస్ ఆలయ సంప్రదా యం ప్రకారం పూర్ణకుంభంతో స్వాగతం పలికి అభిషేకం,అర్చ న పూజలు నిర్వహించి స్వామి వారి శేష వస్త్రాలతో సత్కరిం చి తీర్థప్రసాదాలు అందజేశా రు.అనంతరం ఆలయ విశిష్టత ను అర్చకులు నరేష్ శర్మ వివ రించారు.ఈ కార్యక్రమంలో మామునూరు బెటాలియన్ కమాండెంట్ ప్రకాష్,ఆర్ఐ, మామునూరు ఏసిపి వెంకటే ష్,పర్వతగిరి సీఐ రాజగోపా ల్,ఎస్సై పస్తం శ్రీనివాస్,సి బ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా పదవీ విరమణ వీడ్కోలు

*జులై 31, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్*



:వరంగల్ 2 డిపోలో గురువారం ఎన్. లాలయ్య, కండక్టర్, వై. శ్రీనివాస్, డ్రైవర్ల పదవీ విరమణ సందర్భంగా డిపో మేనేజర్ ఎం. రవిచందర్ శాలువాలు, కప్పి బొకేలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ ఎం. రవిచందర్ మాట్లాడుతూ లాలయ్య, శ్రీనివాసులు సంస్థకు 30 సంవత్సరాలు పైబడి సేవ చేశారని, వారి సేవలు ఎప్పుడు మర్చిపోమని, ఎటువంటి ఇబ్బందులు లేకుండా, ఎటువంటి ఒడిదుడుకులు లేకుండా సంస్థకు మంచి పేరు తెచ్చే విధంగా విధులు నిర్వహించారని వారి సేవలను కొనియాడారు. వయస్సు రీత్యా ప్రతి వ్యక్తికి ఉద్యోగ విరమణ తప్పదని, మిగిలిన శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో సంతోషంగా ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ భవాని, ఆఫీసు సూపరెన్టెంట్ సురేష్, మరియు కార్మిక సంఘాల నాయకులు, డ్రైవర్లు, కండక్టర్లు, మెకానిక్ లు, ఏడీసీలు , సెక్యూరిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లు పేదలకు వరం

*రాయపర్తి ప్రభాత వార్త జూలై 31*

రాయపర్తి మండల కేంద్రంలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఆదేశాల మేరకు టౌన్ అధ్యక్షుడు మచ్చ రమేష్ గారి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పలువురు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల పిలుపుమేరకు, భూమి పూజలో పాల్గొనడం జరిగింది. టౌన్ అధ్యక్షుడు మచ్చ రమేష్ మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇండ్లలో ఎలాంటి అవకతవకలు లేకుండా ఎలాంటి లంచాలు లేకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతి పేదవాడికి ఇల్లు ఇవ్వాలని ఇంకా మిగిలిన వారు కూడా దశలవారీగా ఇస్తామని ఇలాంటి ప్రలోభాలకు లొంగకుండా లబ్ధిదారులు స్వచ్ఛందంగా ఇల్లు నిర్మించుకోవాలని కోరినారు. మన పాలకుర్తి చిరుత ఎమ్మెల్యే యశస్విని రెడ్డి గారు ఇంకా రాయపర్తి మండలానికి అభివృద్ధి పనులు చేస్తారని ప్రజలు నిండు మనసుతో కాంగ్రెస్ పార్టీని దీవించాలని కోరినారు.






## తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో స్పాట్ కౌన్సిలింగ్

*రాయపర్తి ప్రభాతవార్త జూలై 31*



తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/కళాశాల ,రాయపర్తి లో 2025!!2026 విద్యా సంవత్సరానికి గానూ ఇంటర్ మొదటి సంవత్సరంలో స్పాట్ కౌన్సిలింగ్ నిర్వహించారు.ఈ కౌన్సిలింగ్ కి 89 విద్యార్థులు తమ ధ్రువపత్రాలతో హాజరు అయ్యారు. ధృవీకరణ పత్రాల పరిశీలన అనంతరం లీశిది లో 6, తీశిది లో 9 సీట్లు భర్తీ చేయడం జరిగింది. ఈ స్పాట్ కౌన్సిలింగ్ లో కళాశాల ప్రిన్సిపల్ మేడం ళీ. సరిత మేడం గారు,వైస్ ప్రిన్సిపల్ మేడం ఠీ.లీల మేడం గారు ,ఞ. సృజన,లీ. కళమ్మ మరియు కమిటీ మెంబెర్స్ పాల్గొన్నారు .

## బదిలీపై వెళ్లిన ఏపీఎం శ్రీధర్ రెడ్డికి సన్మానం

*.శాయంపేట, జులై 31, (ప్రభాతవార్త)*



శాయంపేట మండల కేంద్రంలోని సురేఖ మండల సమాఖ్య కార్యాలయంలో అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ గా పనిచేస్తున్న కొప్పుల శ్రీధర్ రెడ్డి ఏటూరు నాగారం మండలానికి బదిలీపై వెళుతున్నందున గురువారం మండల కేంద్రంలోని మండల సమాఖ్య కార్యాలయ సమావేశం మందిరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఏపిఎం శ్రీధర్ రెడ్డిని మండల సమాఖ్య పాలకవర్గం, గ్రామ సంఘాల సభ్యులు పుష్పగుచ్ఛ అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సురేఖ మండల సమాఖ్య అధ్యక్షురాలు గడిపే సుమలత మాట్లాడుతూ బదిలీ కావడం సహజమని బదిలీ అయిన వారు ఏ మండలంలో పనిచేసిన తమ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించాలని కోరారు. ఏపీఎం శ్రీధర్ రెడ్డి గత పది సంవత్సరాలుగా శాయంపేట మండలంలో ఎనలేని సేవలు అందించారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సురేఖ మండల సమాఖ్య కార్యదర్శి అమ్మ వసంత, కోశాధికారి దాసరి కల్పనాదేవి, సీసీలు గాజుల కేదార్, గుర్రం విజయ్ కుమార్, దొమ్మటి ప్రభాకర్, బోట్ల హేమలత, అకౌంటెంట్ గోలి అనిత, గ్రామైక్య సంఘాల అధ్యక్షురాళ్ళు తదితరులు పాల్గొన్నారు.

## జూలకంటిని కలిసిన ప్రైవేటు కళాశాలల యాజమాన్యం

*చౌటుప్పల్, జూలై 31 ప్రభాతవార్త*

సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డిని ప్రైవేటు కళాశాలల యాజమాన్యం గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గత నాలుగు సం.రాలుగా ఉపకార వేతనాలను రాక తీవ్ర ఇబ్బందులకు గురౌతున్నామని, కనీసం కళాశాలల విద్యుత్ బిల్లులు చెల్లించలేకపోతున్నామన్నారు. తమ సమస్యల పరిష్కారం కోసం సిపిఎం పక్షాన తమకు మద్దతు తెలపాలని కోరారు. ఈ కార్యరమకంలో ప్రైవేటు కళాశాలల యాజమాన్యం ప్రతినిధులు బత్తుల శంకర్, గంగాపురం జంగయ్య, వల్లమల్ల రాజశేఖర్, సిలివేరు శ్రీనివాస్, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గోశిక కరుణాకర్ తదితరులున్నారు.

# వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి: మంత్రి సీతక్క

మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులకు సూచన..
ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే ప్రతి రోగి ముఖ్యుడేనన్న మంత్రి..
మానవతా దృక్పథంతో పనిచేయాలని ఆదేశాలు..





**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,** కలెక్టరేట్ సమావేశ మందిరంలో గురువారం రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క,జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తో కలిసి సీజనల్ వ్యాధులపై వైద్య అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ప్రివెన్షన్ బెటర్ దెన్ క్యూర్ అనే నినాదానికి బద్ధులై పనిచేయాలని, వైద్యుడుగా కనిపించే దేవుళ్ళని వైద్యశాఖకు తెలుపుతూ, వర్షాకాలంలో వచ్చే మలేరియా, డెంగ్యూ, అతిసార, టైఫాడ్లపై చికిత్సతో పాటు గ్రామాలలో గ్రామ పెద్దలు యువకుల సమూహంతో అవగాహన కార్యక్రమాలు పెద్ద ఎత్తున నిర్వహించాలని, అప్పుడే ప్రజలు వ్యాధి నియంత్రణ పట్ల చైతన్య వంతులు అవుతారని తెలిపారు. దట్టమైన అడవి ప్రాంతాలు, రోడ్డు సౌకర్యం లేని గ్రామాలలో ఉదయాన్నే గ్రామాలకు వైద్య సిబ్బంది చేరి ఇంటింటి సర్వే చేసి వ్యాధిగ్రస్తులను గుర్తించి చికిత్సను అందించి ఉచిత వైద్య శిబి రాలను నిర్వహించాలని వైద్య సిబ్బందిని సూచించారు. గర్భిణుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. వారికి పరీక్షలు, మందులు సకాలంలో అందించాలని అన్నారు. రాబోయే రెండు నెలలు వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండి వైద్య సేవలు అందించాలని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే ప్రతి రోగి ముఖ్యుడే అని, మానవతా దృక్పథంతో పనిచేయాలని,రోగులపట్ల ప్రేమ,వాత్సల్యంతో వైద్యం అందిస్తే ప్రజలలో వైద్యుల పేర్లు చిరకాల నిలుస్తుందని,వైద్య సిబ్బంది సమయాన్ని పాటించాలని వైద్యశాఖ అధికారులను ఆదేశించారు. గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ ములుగు వచ్చే రోగులకు అన్ని రకాల వైద్య సేవలను అందించాలని జనరల్ హాస్పిటల్ అధికారులను సూచించారు. సీజనల్ వ్యాధుల నియంత్రణకు పటిష్ట ప్రణాళిక తయారు.జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వర్షాకాలంలో వచ్చే వ్యాధులను దృష్టిలో పెట్టుకొని ప్రతి ఆరోగ్య కేంద్రానికి ముందస్తుగానే నిధులను మంజూరు చేశామని గత సంవత్సర పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని ముందస్తుగానే వర్షాకాలంలో వచ్చే వ్యాధులపై పటిష్టమైన ప్రణాళికలను తయారు చేసుకొని చివరి సర్వే,ఆంటీ లార్వా చర్యలను, నిర్వహిస్తున్నామని హైరిస్కు గ్రామాలను ముందస్తు గానే గుర్తించి ఆ గ్రామాలలో దోమల నియంత్రణకై యాంటీ లార్వా స్ప్రే, ఫాగింగ్ లాంటి చర్యలు తీసుకున్నామని దానితోపాటు ప్రతి గ్రామంలో ఇప్పటి వరకే రెండు పర్యాయాలు ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించామని ట్రైబల్ వెల్ఫేర్, సోషల్ వెల్ఫేర్, ఆశ్రమ స్కూల్లో కూడా వైద్య శిబిరాలను నిర్వహించి విద్యార్థులకు వైద్య చికిత్సలను అందించటంతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత పోషకాహార ప్రాముఖ్యత మీద అవగాహన కార్య క్రమాలు నిర్వహించామని తెలిపారు. ఈ కార్య క్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, సిబ్బంది ఇతర శాఖలు అధికారులు పాల్గొన్నారు.

# విద్యారంగం బలోపేతం దిశగా ప్రభుత్వం చర్యలు

జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.



**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,** ములుగు జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలను గురువారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో చదువు తున్న పదవ తరగతి,తరగతి గదులను పరిశీలించి విద్యార్థినిలతో తెలుగు, ఇంగ్లీష్ ,హింది సబ్జెక్టుల వారీగా వివరాలు అడిగి తెలుసుకొని, తెలుగు, ఇంగ్లీష్ పై పట్టు ఉండాలని, విద్యార్థులతో తెలుగు చదివించారు. ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు అన్ని సౌకర్యాలను కల్పించడం జరిగిందని తెలిపారు. విద్యార్థులు మంచిగా చదువుకొని పోటీ తత్వంలో భవిష్యత్తుకి బాటలు వేసుకోవాలని అన్నారు. మీరు మంచిగా చదువుకోని మీ తల్లి తండ్రులకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులతో కలిసి మీకు ఏమైనా సమస్యలు ఉన్నాయా వివరాలు అడిగి తెలుసుకున్నారు.పరిసరాలను పరిశీలించి ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు.విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, వర్షాకాలం కావడంతో పాఠశాలలో పారిశుధ్య నిర్వహణ పకడ్బంధీగా చేపట్టాలని తెలిపారు. అనంతరం మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా అన్ని తరగతి గదులను పరిశీలించారు. విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలు, విద్యాబోధన, డిజిటల్ క్లాసు నిర్వహిస్తున్న తీరును పరిశీలించారు. 3 వ తరగతి విద్యార్థిని డిజిటల్ స్క్రీన్ లో ఇంగ్లీష్ పదాలను చదువుతుండగా కలెక్టర్ వీక్షించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# దర్రా దామోదర్ పుట్టినరోజు వేడుకలు

**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో(వెంకటాపురం),ప్రభాత వార్త** వాడబలిజ సేవా సంఘం ఆధ్వర్యంలో దర్రా దామోదర్ జన్మ దిన వేడుకలు వి అర్ కె పురంలో నిర్వహించారు. బీసీ మర్రి గూడెం వాడబలిజ సేవా సంఘం యూత్ కమిటీ ఆధ్వర్యంలో దార్రా దామోదర్ గారికి పుట్టినరోజు వేడుకలు నిర్వహించి సాల్వతో సత్కరించి కేకు కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు.ఈ కార్యక్రమంలో గగ్గూరి రమేష్, బొల్లె వంశీ, బంధ నాగేంద్ర, పానేం కిషోర్, బొల్లె కిషోర్,గగ్గూరి సంతోష్, కుప్ప రామ్ చరణ్, బొల్లె సాయి తేజ, తోట మురళి సాగర్, సాత్విక్, బద్ది రవీంద్ర, కొప్పుల ప్రణయ్, బొల్లె రాకేష్, బొల్లె రామ్ చరణ్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ సర్వే ను అడ్డుకున్న గిరిజన మహిళలు రెవెన్యూ అధికారులతో వాగ్వాదం

**ప్రభాతవార్త ఏటూరు నాగారం జులై 31:** మండల కేంద్రంలోని ఎక్కెల గ్రామంలో ఉన్నటువంటి సెరికల్చర్ ప్రభుత్వ భూమిని వరద ముంపు గ్రామాల ప్రజలకు ఇండ్ల స్థలాల కేటాయింపు కొరకు ప్రభుత్వ ఆదేశాల మేరకు సర్వే నిర్వహించుచుండటంతో ఇట్టి సర్వే ను అదే గ్రామం నకు చెందిన ఈ సం స్వరూప, యాలం మహాలక్ష్మి మరి కొంతమంది గిరిజన మహిళలు సర్వేను అడ్డుకుని ఈ భూమి తమదే నంటూ మేము గిరిజనులం మాకు అన్ని రకాల హక్కులు ఉంటాయంటూవాగ్వాదానికి దిగి సర్వే అడ్డుకున్నట్లు ఆర్ ఐ కిరణ్ తెలిపారు . ఆర్ ఐ కిరణ్ తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రంలోనిఎక్కె ల గ్రామంలో రెవెన్యూ పరిధిలోని సెరికల్చర్ 13 ఎకరాల ప్రభుత్వ భూమి ఉందని అందులో కొంత భాగం గార్డెన్స్ స్కూల్స్ మరియు కొంత భాగం గతంలో కుందేళ్ళ ఫారం కొరకు కేటాయించడం జరిగిందని, 13 ఎకరాల సెరికల్చర్ భూమి ఇందులో 146 సర్వేనెంబర్ ప్రభుత్వ భూమి అని 92 96 97 సర్వే నెంబర్లు గల భూమిని గతంలో ఐటీడీఏ కొనుగోలు చేసి సెరికల్చర్కు అప్పగించిందని ఆర్ ఐ తెలిపారు. వరదముంపు గ్రామాల ప్రజల కొరకు ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇళ్ల స్థలాల కేటాయింపు కొరకు గురువారం సర్వే నిర్వహించుటకు వెళ్లగా పైన తెలిపిన వారు అడ్డుకొని ఈ భూమి తనదేనని గొడవ కు దిగడంతో తాసిల్దార్ జగదీశ్వర్ దృష్టికి మరియు ఈ విషయాన్ని స్థానిక పోలీసుల దృష్టికి తీసుకొని వెళ్లడంతో పోలీసులు వచ్చి ఇక్కడ ఇలాంటి గొడవలు పెట్ట వద్దని మీ వద్ద ఆధారాలు ఏమైనా ఉంటే రేపు తీసుకొని రాగలరని చెప్పడంతో గొడవ సద్దు మని గిందనీ ఆర్ ఐ కిరణ్ తెలిపారు పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది

# ములుగు వార్త

## పట్టా దారుల వివరాలను పారదర్శకంగా ఎంక్వయిరీ చేయాలి..

రెండు రోజుల్లో రిపోర్ట్ అందించాలని ఆదేశాలు.
రాష్ట్ర సిసిఎల్ఎ..కమిషనర్ లోకేష్ కుమార్,
సర్వే సెటిల్మెంట్ కమిషనర్ రాజీవ్ గాంధీ హనుమంతు.



**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాతవార్త,** హైదరాబాద్ నుండి సిసిఎల్ఎ, సర్వే సెటిల్మెంట్ కమిషనర్ లోకేష్ కుమార్, రాష్ట్ర స్థాయిలో పైలట్ ప్రాజెక్ట్ (రీసర్వే) లో ఎపికైన ఖమ్మం, సంగారెడ్డి, జగిత్యాల, మహబూబ్ నగర్, ములుగు జిల్లాల కలెక్టర్ లతో గురువారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా లోకేష్ కుమార్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. సిసిఎల్ఎ, సర్వే సెటిల్మెంట్ కమిషనర్ లోకేష్ కుమార్ రాష్ట్ర వ్యాప్తంగా ఎంపికైన ఖమ్మం, సంగారెడ్డి, జగిత్యాల, మహబూబ్ నగర్, ములుగు జిల్లాలలోనీ ఒకొక్క గ్రామం వారిగా డ్రోన్ రీ సర్వే వివరాల ప్రగతిని సమీక్షించారు.అధికారులకు పలు, సూచనలు సలహాలు అందజేశారు. మిగిలి ఉన్న భూ రీ సర్వే నంబర్లకు సర్వే సిబ్బందిని పంపించి సర్వే పూర్తి చేసి,సర్వే చేసిన పట్టదారుల వివరాలు,పహాని లోని వివరాలు ఎంక్వైరీ చేసి 2 రోజులలో రిపోర్ట్ పంపించాలని కలెక్టర్లను కోరారు.ఈ విషయంపై జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా రెవెన్యూ. సర్వే సిబ్బందికి ఫీల్డ్ వెళ్ళి విచారణ జరిపి రిపోర్టు సమర్పించాలని సూచించారు. భూ సమస్యల పరిష్కారానికి సంబంధించి అధికారులు పూర్తి పారదర్శకంగా.. చట్టం ప్రకారం.. నిబంధనల మేరకు వ్యవహరించాలని కమిషనర్ పేర్కొన్నారు.ఈ వీడియో సమావేశంలో ఆర్డీఓ వెంకటేష్, వెంకటాపురం తహసిల్దార్ వేణుగోపాల్, పాల్గొన్నారు.

## ఏజెన్సీలో అనుమానితులపై పోలీసుల డేగ కన్ను

**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో(వెంకటాపురం) ప్రభాత వార్త,** మావోయిస్టు అమరవీరుల వారోత్సవాల నేపథ్యంలో జిల్లా పోలీసులు అప్రమత్తమయ్యారు. అంతర్ రాష్ట్ర సరిహద్దుల నుండి ములుగు జిల్లా ప్రాంతంకి వచ్చి పోయే వాహనాలను ముమ్మరంగా తనిఖీలు చేస్తున్నారు. అటవీ సరిహద్దు గ్రామాలపై నిఘా పెంచారు.వాస్తవంగా ఛత్తీస్‌గఢ్, ఏవోబీలో మావోయిస్టులకు వరుస ఎదురుదెబ్బలు తగులుతున్నాయి.ఈ నేపథ్యంలో క్యాడర్‌లో ఆత్మస్థైర్యం నింపడానికి వారోత్సవాలను ఘనంగా నిర్వహించడానికి మావోయిస్టులు యత్నిస్తున్నారని వినికిడి.ఈ నేపథ్యంలో పోలీస్ బలగాలు అడవులను జల్లెడపడుతునట్టు సమాచారం.ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా వెంకటాపురం పోలీసులు ప్రత్యేక కార్యాచరణతో పకడ్బందీగా అడుగులు వేస్తున్నారు.ఈ క్రమంలో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు,సిఐ వెంకటాపురం వారి సూచనతో వెంకటాపురం మండలం, నూగూరు గ్రామ సమీపంలో ఎస్ఐ కొప్పుల.తిరుపతిరావు వాహనాలను తనిఖీలు చేపడుతూ,ఏజెన్సీ ప్రాంతంలో అనుమానితులుగా సంచరిస్తున్న వారిపై డేగ కన్నేశారు.ఈ తనిఖీలలో ఎస్ఐ కొప్పుల. తిరుపతిరావు, ప్రొబేషనరీ ఎస్సైలు సాయికృష్ణ,తిరుపతి రెడ్డి,సివిల్, సీఆర్పీఎఫ్ సిబ్బందితో పాల్గొని విస్తృతంగా వాహన తనిఖీలు చేపట్టారు.



# పసర పీహెచ్ సీని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

జిల్లా కలెక్టర్ టి.ఎస్. దివాకర



**గోవిందరావుపేట ప్రభాతవార్త** పసర ప్రభుత్వప్రాథమిక ఆరోగ్య కేంద్రాని, గురువారం జిల్లా కలెక్టర్ టీ.ఎస్. దివాకర ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని వివిధ భాగాలు ల్యాబ్, ఓ పి, వార్డు గదులను పరిశీలించారు. ఆసుపత్రిలో విధుల్లో ఉన్న మెడికల్ ఆఫీసర్ తో పాటు ఇతర సిబ్బంది హాజరను పరిశీలించారు. ఆసుపత్రి కి వచ్చే రోగులకు వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు. వర్షా కాలం నేపథ్యంలో మలేరియా,డెంగ్యూ వైరల్ ఫీవర్ల చికిత్సకు అవసంమైన మందులు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండాలని సూచించారు. రక్తపరీక్షలను నిర్వహించి మెరుగైన వైద్యాన్ని అందించాలని, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. పసర వైద్యాధికారిణి డాక్టర్ సుహానా ను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ల్యాబ్ టెక్నీషియనుతో రూమును మలేరియా, డెంగ్యూ ఆర్డిటి పరీక్షలకు సరిపడా టెస్టు పరికరాలు,ల్యాబ్ రియేజెంట్ ఉన్నాయా అడిగి తెలుసుకుని లేనియెడల సమకూర్చుకోవాలని, లాబ్ టెక్నీషియన్కు తెలిపారు. అనంతరం మందుల నిల్వల గదిని చూసి వర్షాకాలానికి సరిపడే మందులు అందుబాటులో ఉంచుకోవాలని, వాటితో పాటు అత్యవసర మందులైన, పాముకాటు కుక్క కాటు వ్యాక్సిన్ లను నిల్వ ఉంచుకోవాలని ఫార్మ సిస్టుకు తెలిపారు. ఈ కార్యక్రమంలో పసర వైద్యాధికారిణి డాక్టర్ సుహానా, ఫార్మసిస్ట్ శారద,స్టాఫ్ నర్సులు సంధ్య,రమాదేవి,ల్యాబ్ టెక్నీషియన్ చంద్రశేఖర్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# శాంతిభద్ర త లకు విఘాతం కలగకుండా చర్యలు చేపట్టాలి

సైబర్ నేరాలు రోడ్డు భద్రత నియమాలపై ప్రజలకు అవగాహన కల్పించాలి

ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి

ఏ ఎస్ పి శివం ఉపాధ్యాయ



**పభాతవార్త ఏటూరునాగారం జూలై 31:** శాంతిభద్ర తలకు విఘాతం కలగకుండా చర్యలు చేపట్టాలని ,సైబర్ నేరాలు, రోడ్డు భద్రతా నియమాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఏఎస్పీ శివం ఉపాధ్యాయ అన్నారు. స్థానిక పోలీస్ స్టేషన్ గురువారం ఏఎస్పి శివంఉపాధ్యాయ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ రికార్డు లను తనిఖీ చేసి పోలీస్ సిబ్బంది పని తీరు, ప్రజలకు అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. అలాగే నేరాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. శాంతి భద్రతల పరిరక్షణ గురించి ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు. సిబ్బంది తో మాట్లాడి పోలీస్ స్టేషన్లో 5ఎ ఇంప్లిమెంటేషన్ మరియు వర్టికల్స్ విధానాన్ని అమలు చేయాలని,పిటిషన్ మేనేజ్మెంట్ మరియు పోలీస్ స్టేషన్ యొక్క పనితిరును రిసెప్షన్ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. క్రైమ్ వెహికల్స్, అబండెడ్ వెహికల్స్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. పోలీసులు విధుల్లో నిరంతరం అప్రమత్తంగా ఉండాలన్నారు. పోలీస్ స్టేషన్ కి వచ్చే వారితో మర్యాదగా మెలాగలన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలగుండా గ్రామాల్లో గస్తీ పెంచాలన్నారు. అదేవిధంగా పాత నెరగాళ్లపై నిఘా ఉంచాలని, 100 డయల్ ఫిర్యాదుల పట్ల వేగవంతమైన స్పందన ఇస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని, పోలీస్ స్టేషన్ పరిధి లో నేరాలను నియంత్రణ చెయ్యాలని అన్నారు. పోలీసు సిబ్బంది ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా ఉంటూ తమ తమ విధులు క్రమశిక్షణతో నిర్వహించాలని అన్నారు. ఈకార్యక్రమంలో సీఐ అనుముల శ్రీనివాస్, ఎస్సై రాజకుమార్, శిక్షణ ఎస్సైలు నరేష్, రచిత్ర లు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ఏటూరునాగారం వార్త

# సీఐ రమేష్ నుకలిసి శుభాకాంక్షలు తెలిపిన పెరక సంఘం నాయకులు




**ములుగు జిల్లా క్రైమ్ (వెంకటాపురం),ప్రభాతవార్త** వెంకటాపురం (నూగూరు)సీఐగా బాధ్యతలను చేపట్టిన ముత్యం రమేష్ ను గురువారం పెరిక సంఘం నాయకులు మర్యాధ పూర్వకంగా కలిశారు. శుభా కాంక్షలు తెలిపారు. శాంతి భద్రతలు కాపాడాలని కోరారు. ఈ సందర్భంగా పెరిక సంఘం నాయకులు సిఐ రమేష్ కు శాలువా కప్పి సన్మా నించారు. ఈ కార్యక్రమంలో పల్నాటి నాగేశ్వరరావు, చిడెం సాంబ శివరావు, చిట్టెం ఆదినారాయణ,పల్నాటి ప్రకాష్ రావు, క్యాప నరసింహా రావు, చిట్టెం వాసు, చిట్టెం రవి, తిప్పని సమ్మయ్య తదితరులు ఉన్నారు.

# పోలీసుల హై అలర్ట్....

మావోయిస్టుల వారోత్సవాల నేపథ్యంలో విస్తృత తనిఖీలు



**ప్రభాత వార్త వాజేడు** ములుగు జిల్లా వాజేడు మండలంలో మావోయిస్టుల వారోత్సవాల నేపథ్యంలో పోలీసులు విస్తృతంగా వాహనా తనిఖీలు నిర్వహించారు. పేరు ఎస్ఐ కృష్ణ ప్రసాద్ ఆధ్వర్యంలో కృష్ణాపురం వద్ద వాహనా తనిఖీలు నిర్వహించగా వాజేడు ఎస్సై జక్కుల సతీష్ ఆధ్వర్యంలో గుమ్మడిదొడ్డి వద్ద వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూమావోయిస్టు వారోత్సవాల నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రం అలర్ట్ అయ్యిందని జిల్లాల వారీగా టార్గెట్ చేస్తూ తనిఖీలు ముమ్మరం చేస్తున్నామని, ఈ నెల 28 నుండి, ఆగస్టు 3 వరకు వరకు జరగనున్న మావోయిస్టు పార్టీ ఆవిర్భావ వారోత్సవాలపై పోలీసులు హై అలెర్ట్ ఆయినట్లు పోలీసులు ప్రత్యేక బలగాలతో అటవీ,గ్రామీణ ప్రాంతాలను జల్లెడ పడుతున్నామని సరిహద్దు గోదావరి తీర ప్రాంతాల్లో, లోతట్టు గ్రామాలు, అంతరాష్ట్ర వంతెనల వద్ద గట్టి నిఘా ఏర్పాటు చేశామని వాహనాల తనిఖీ చేపట్టి అనుమానితులను విచారిస్తున్నారు పోలీసులు. ప్రధాన రహదారులు.అడవులను జల్లెడ పడుతున్న పోలీస్ బలగాలు. ఏజెన్సీ గ్రామాల్లో కొత్త వ్యక్తులు కనిపిస్తే తక్షణమే పోలీసులకు సమాచారం ఇవ్వాలంటున్నారు. ఏజన్సీ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎవరిమీద అయినా అనుమానం వస్తే తెలియచేయాలని ఎస్సై తెలిపారు. ఈ తనిఖీల్లో సివిల్ మరియు సిఆర్పిఎఫ్ బలగాలు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలి

ఆగస్టు 13న ఛలో హైదరాబాద్ కు పిలుపు.

చాతాళ్ళ రమేష్ మాదిగ మడిపల్లి శ్యాం బాబు మాదిగ



**ప్రభాతవార్త ఏటూరు నాగారం జులై 31:** మండల కేంద్రంలోఎమ్మార్పీఎస్ ఏటూర్ నాగారం మండల అధ్యక్షులు ఏం పెళ్లి జాషువా మాదిగ, శివనేని గీత అధ్యక్షత తన గురువారం సమావేశం నిర్వహించారు ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథులుగాచాతాళ్ళ రమేష్ మాదిగ ,ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, ములుగు జిల్లా ఇంచార్జ్ లీలీశి ములుగు జిల్లా అధ్యక్షులు మడిపల్లి శ్యాంబాబు మాదిగలు హాజరైమాట్లాడుతు ఎన్నికల ముందు ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. వికలాంగుల పెన్షన్ 4000 నుండి 6000 కు, వృద్ధులు, వితంతువుల పెన్షన్ 2016 నుండి 4000 వరకు కండరాల క్షీనత రోగులకు, ఇతర తీవ్రమైన రోగులకు 15000 కి ఆంధ్రప్రదేశ్ లో లాగా పెంచి, తెలంగాణ ఎన్నికల ముందు రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ ని నిలబెట్టుకోవాలని, హెచ్చరించారు. అందాల పోటీలకు, భూస్వాములకు రైతు భరోసాకు, అభివృద్ధి పేరుతో వేల కోట్ల ఖర్చు పెడుతున్నప్పుడు,కాళ్ళు, కళ్ళు, మాట్లాడలేని వికలాంగులకు, వయసు మీద పడిన వృద్ధులకు, భర్త లేకుండా బిడ్డలను పోషించే శక్తీ లేని వితంతువులకు, తీవ్రమైన రోగాలతో చావుతో సావాసం చేస్తున్న కండరాల, రక్త హీనత కలవారికి పెన్షన్ పెంచక పోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు .ఆగష్టు మొదటి వారం లోపు మా 15డిమాండ్స్ తీర్చకపోతే రేవంత్ రెడ్డి నాయకత్వం లోని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని, ఆగష్టు 13న హైదరాబాద్, లితీ స్టేడియంలో లక్షలాది మందితో జరిగే మహాగర్జన మహాసభ తో కుప్ప కూల్చుతామని హెచ్చరించారు. లీలీశిలీ పోరాటం తో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఆరోగ్య శ్రీ, వికలాంగుల, వృద్ధుల, వితంతువుల పెన్షన్ 200 నుండి 1000, 1500, 2000 సాధించుకొని ఆంధ్రప్రదేశ్ లోనేడు 6000 సాధించడం జరిగిందని ఆ స్పూర్తి తో తెలంగాణా లో కూడా పెన్షన్ 6000 కు, ఇతర డిమాండ్స్ సాధించేవరకు విశ్రమించే ప్రసక్తేలేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో... దాసరి నాగమణి మద్దూరు లక్ష్మి తోట జానకి అప్పని పుష్పలత శివనేని సరస్వతి మేకల శ్రీపతి అల్లి వెంకట నర్సు వెంకటేశ్వర్లు సౌందర్య మల్లమ్మ అనసూర్య సాంబ మల్లమ్మ శంకరయ్య మల్లమ్మ పద్మ సుభద్ర రజిత మల్లమ్మ ఎల్లయ్య సత్యం భవాని శివాని సమ్మయ్య కొమురయ్య లక్ష్మి వరమ్మ తదితరులు పాల్గొన్నారు

# ఆంజనేయస్వామి ఆలయంలో చోరి

హుండీ తాళాలు పగలగొట్టి కానుకలు చోరి

బుధవారం అర్ధరాత్రి చోరికి పాల్పడిన దుండగులు

**ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):** ఆంజనేయస్వామి దేవాలయంలో దుండగులు హుండీ తాళాలు పగలగొట్టి చోరికి యత్నించిన ఘటన మండలం లో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. వెంకటాపూర్ మండలం లోని రామానుజాపూర్ గ్రామంలో ఉన్న ఆంజనేయస్వామి దేవాలయంలో బుధవారం అర్ధరాత్రి గుర్తుతెలియని వ్యక్తులు చోరికి పాల్పడినట్లు ఆనవాళ్లు ఉన్నాయి. బుధవారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు చోరీకి పాల్పడినట్లు అనుమానాలకు దారి తీస్తోంది. ఆలయంలోని హుండీ తాళాన్ని పగలగొట్టి కానుకలను ఎత్తుకుపోయినట్లు స్థానికులు తెలిపారు. గురువారం ఉదయం స్థానికులు హుండీని చూడగా హుండీ తాళం పగిలి కింద పడి ఉండడంతో చోరికి పాల్పడినట్లు గుర్తించారు. ఆలయంలో సిసి కెమెరాలు లేకపోవడంతో ఈ ఘాతుకానికి పాల్పడినట్లు, గ్రామంలో ఇలాంటి ఘటన జరగడం ఇదే మొదటిసారి కావడంతో గ్రామస్థులు ఆందోళన చెందుతున్నారు. ఇది బయటి వ్యక్తుల పని కాదని, ఎవరో గ్రామానికి సంబంధించిన వారే ఈ చోరికి పాల్పడినట్లు పలువురు అనుమానాలు వ్యక్తం చేశారు.







# దశదిన కర్మలకు హాజరై నివాళ్లు

**మంగపేట జూలై31, ప్రభాత వార్త.** మంగపేట మండలం లోని చింతకుంట గ్రామానికి చెందిన యువజన కాంగ్రెస్ నాయకులు మద్దెల ప్రవీణ్ అమ్మ లక్ష్మి కొద్దీ రోజుల క్రితం వరంగల్ హాస్పిటల్లో తీవ్ర జ్వరం తో బాధపడుతూ స్వర్గస్థులు అవ్వగా ఈరోజు వారి నివాసం వద్ద దశదిన కర్మలకు హాజరై వారి చిత్ర పఠనికి పూలమాల వేసి నివాళ్లు అర్పించి అన్నివేళలా ఎల్లప్పుడూ మీ కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు .రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క కుమారుడు రాష్ట్ర యువజన కాంగ్రెస్ సెక్రటరీ యువనాయకుడు కుంజా సూర్య ఈ కార్యక్రమం లోజిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇస్సార్ ఖాన్, జిల్లా, నియోజకవర్గ, బ్లాక్ కాంగ్రెస్, మండల, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యం

**-స్ట్రీట్ ఫుడ్‌ఫెస్టివల్ ప్రదర్శనను ప్రారంభించిన**

**-ఎమ్మెల్యే భూక్య మురళినాయక్**



**మహబూబాబాద్ బ్యూరో,ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళినాయక్ అన్నారు. గురువారం




స్థానిక తొర్రూరు బస్టాండ్ ఆవరణలో స్ట్రీట్ ఫుడ్ ఫెస్టివల్ ప్రదర్శనను ప్రారంభించారు. ఈ సందర్భంగా రకరకాల వంటకాలతో ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో మహిళలకు పెద్దపీట వేయడం జరుగుతుందన్నారు. మెప్మా వారు పట్టణ పేదరిక నిర్మూలన, స్వయం ఉపాధి అవకాశాలు కల్పించడం, మహిళా సంఘాలను బలోపేతం చేయడం వంటి కార్యక్రమాలు చేపడుతూ స్ట్రీట్ ఫుడ్ ఫెస్టివల్ వంటి కార్యక్రమాల ద్వారా మెప్మా వీధి వ్యాపారులకు, చిన్న వ్యాపారులకు ఆర్థికంగా ఎదగడానికి సహాయపడు తుండడం అభినందనీయం అన్నారు. గత ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీల్లో ముఖ్యంగా మహిళలకు ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నామని మహిళలకు వడ్డీలేని రుణం, ఉచిత బస్సు ప్రయాణం, అనేక మహిళా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామన్నారు. మన పట్టణం-మన శుభ్రతపై ఆర్.పిలకు ఆదేశాలు జారీ చేశామని మున్సిపాలిటి సిబ్బందితో సమన్వయం చేసుకొని వార్డుల్లో శుభ్రం చేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రాజేశ్వర్, మెప్మా పిడి విజయ, కాంగ్రెస్ నాయకులు దిలీప్, ప్రవీణ్, ముస్తాఫా, లక్ష్మినారాయణ, చెలమల నారాయణ, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ కరుణాకర్, సింగు రమేష్, ఆర్.పిలు ఉమ, ఎస్.కె జహిరా, మంజుల, రాజేశ్వరి, శ్యామల, అరుణ, ప్రమీల, సుమలత, రహిమున్నీసా, పాషా, వివిధ సంఘాల మహిళలు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేర నియంత్రణకు చర్యలు తీసుకోవాలి

**-జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్**

**మహబూబాబాద్ బ్యూరో,ప్రభాతవార్త:** జిల్లాలో నేరనియంత్రణకు సమర్థమైన చర్యలు తీసుకోవాలని మహబూబాబాద్ జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్ అన్నారు. గురువారం స్థానిక పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన నెలవారీ నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ నేరాల నియంత్రణకు సాంకేతిక ఆధారాలతో కూడిన ఆధునిక పద్ధతులను అమలు చేయాలని, పెండింగ్ కేసుల సంఖ్య తగ్గించేందుకు అధికారులు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్‌డిపిఎస్ చట్టాలపై స్పష్టమైన అవగాహనతో మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణాను నిరోధించడానికి కేసులను దర్యాప్తు చేసి నిందితులకు శిక్షలు పడేలా కృషిచేయాలన్నారు. ఫోక్సో, ఎస్సి,ఎస్టి కేసుల్లో వేగవంతమైన విచారణ చేయాలని, సీసీటివిలను మరింత విస్తరించాల్సిన అవసరం ఉందని, రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నియంత్రణలో శాఖల మధ్య సమన్వయం ఉండాలన్నారు. రౌడీ షీటర్లపై ప్రత్యేక నిఘా,




రాత్రి/పగలు పెట్రోలింగ్ నిర్వహించాలన్నారు. సైబర్ నేరాలు, ఆన్‌లైన్ బెట్టింగ్, లోన్‌యాప్ మోసాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. గంజాయి అక్రమ రవాణా, జూదం, పిడిఎస్ బియ్యం అక్రమ వినియోగం చేస్తే కఠిన చర్యలు ఉంటాయన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ఇప్పటి నుండే తగిన కార్యాచరణ ప్రారంభించాలన్నారు. విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన అధికారులకు, సిబ్బందికి ప్రశంస ప్రోత్సహకాలు అందజేశారు. ఈ సమావేశంలో డిఎస్పిలు తిరుపతిరావు, కృష్ణకిషోర్, డిసిఆర్‌బి సిఐ సత్యనారాయణ, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ చంద్రమౌళి, సైబర్‌క్రైమ్ డిఎస్పి శ్రీనివాస్, రూరల్ సిఐ సర్వయ్య, ఎస్సై దీపిక, అడ్మిన్ ఎస్సై ప్రశాంత్, శివ, ఫింగర్‌ప్రింట్ ఎస్సై శివకుమార్, సిసిఎస్ ఇన్‌స్పెక్టర్లు హత్తిరాం, అన్ని పోలీస్‌స్టేషన్ల ఎస్‌హెచ్‌వోలు, ఎస్సైలు, ఐటికోర్ టీం, సిబ్బంది పాల్గొన్నారు.

# సర్దార్ సర్వాయిపాపన్న గౌడ్ జయంతి ఉత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

**ఎడ్యుకేషన్ కేయూ, జూలై 31 ప్రభాతవార్త :** ఆగస్టు 10వ తేదీ హైదరాబాద్ రవీంద్రభారతిలో జై గౌడ ఉద్యమం జాతీయ కమిటీ ఆధ్వర్యంలో వట్టికూటి రామారావుగౌడ్ అధ్యక్షతన సర్దార్ సర్వాయి పాపన్న 375వ జయంతి ఉత్సవాలను విజయవంతం చేయడం కోసం జిల్లాల వైస్‌గా పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో భాగంగా గురువారం వరంగల్ జిల్లా అధ్యక్షులు మార్గరవి గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ సోల్తి కిరణ్ గౌడ్ అధ్యక్షతన ఈరోజు కాకతీయ యూనివర్సిటీ సెకండ్ గేట్ వద్ద జాతీయ అధ్యక్షుల, రాష్ట్ర అధ్యక్షుల చేతులమీదుగా పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా అధ్యక్షులు మార్గరవిగౌడ్ మాట్లాడుతూ ఆగస్టు 10వ తారీఖు



రవీంద్రభారతిలో జరిగే సర్దార్ సర్వాయి పాపన్న జయంతి ఉత్సవాలను వరంగల్ నుంచి అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయగలరని పిలుపునిచ్చారు. ఆవిష్కరణ కార్యక్రమంలో వరంగల్ జిల్లా గౌడ సంఘం నాయకులు బొనగాని యాదగిరి గౌడ్, జనగాం శ్రీనివాస్ గౌడ్, అనంతుల రమేష్ గౌడ్, నకిర కంటి మోహన్ గౌడ్, పులి మోహన్ గౌడ్, వినోద్ వెంకన్న గౌడ్, మెరుగు రాజేష్ గౌడ్, కొయ్యడి అంజయ్య గౌడ్, కుమార్ గౌడ్, బొమ్మగాని వెంకటేష్ గౌడ్, చిర్రా రాజేష్ గౌడ్, బండి రాకేష్ గౌడ్, గిరి కత్తుల సాయిబాబాగౌడ్, అన్వేష్, నరేష్, సింహాద్రి, నాగరాజు వెంకటేష్ వంశీ తదితరులు పాల్గొన్నారు.

# ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు

**-జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు**

**మహబూబాబాద్ అగ్రికల్చర్,జూలై31,ప్రభాతవార్త:**



రైతులకు ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా వ్యవసాయ అధికారి అజ్మీర శ్రీనివాసరావు అన్నారు. గురువారం పట్టణంలోని నర్సింహ ఫెర్టిలైజర్స్, మణికంఠ ఏజెన్సీస్, ఆగ్రోస్ రైతుసేవాకేంద్రం (జామండ్లపల్లి) లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎరువుల నిల్వలను,



స్టాక్ రిజిస్టర్‌లను, ఈపాస్ మిషన్‌లను, స్టాక్‌బోర్డులను వెరిఫై చేశారు. రైతులకు అధిక ధరలకు విక్రయిస్తే లైసెన్స్‌లను రద్దు చేస్తామన్నారు. ధరల పట్టికను రైతులకు కనిపించే విధంగా ప్రదర్శించాలన్నారు. జిల్లాలో వరినాట్లు కొనసాగుతున్నాయని ఎరువుల కొరత లేదని అన్నారు. ఈ తనిఖీల్లో మండల వ్యవసాయ అధికారి ఎన్.తిరుపతిరెడ్డి తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్‌లో భారీ చేరికలు

**బయ్యారం,జూలై31,ప్రభాతవార్త:**



బయ్యారం మండలంలోని బాలాజీపేట గ్రామం నుండి 30కుటుంబాలు సింగిల్‌విండో చైర్మన్ మూల మధుకర్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి ఎమ్మెల్యే కొరం కనకయ్య పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం అని గత ఎన్నికల ముందు ప్రజలకుఇచ్చిన ఆరు గ్యారెంటీలను దశల వారిగా అమలుచేస్తున్నామన్నారు. ప్రజా సంక్షేమాన్ని చూసి ఓర్వలేని ప్రతిపక్ష పార్టీలు అసత్య ఆరోపణలు చేస్తున్నారని వారి మాటలు నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరన్నారు. నూతనంగా పార్టీలో చేరిన నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్శితులై కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుమల ప్రభాకర్‌రెడ్డి, శ్రీనివాస్, సీతారామరెడ్డి, భాస్కర్, బిక్షం, జిల్లాపార్టీ ప్రధాన కార్యదర్శి భూక్య ప్రవీణ్‌నాయక్, రామునాయక్, కిషన్, సత్తిరెడ్డి, సోమేష్, లక్ష్మి, నిర్మల, వెంకటపతి, నాగేశ్వరరావు, రవి, రాంబాబు, ఉపేందర్, నర్సయ్య, మంగిలాల్, కృష్ణ, ప్రభాకర్, వెంకటేశ్వర్లు, లింగ్య, రమేష్, నాగరాజు, శ్రీను, సుమన్, శ్రీనివాస్‌రెడ్డి, అశోక్, గోపాల్, క్రాంతి, బీముడు, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ట్స్ కళాశాల విద్యార్థికి ఢిల్లీ వర్సిటీలో సీటు!

**ఎడ్యుకేషన్ కేయూ, జూలై 31 ప్రభాతవార్త :**



హనుమకొండ సుబేదారిలోని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో బిఎ చదువుకున్న ఎల్లబోయిన నవీన్ కుమార్‌కు ఢిల్లీ కేంద్రీయ విశ్వవిద్యాలయంలో ఎంఏ రాజనీతి శాస్త్రంలో సీటు పొందినట్లు ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి తెలిపారు. ఈ మేరకు గురువారం కళాశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో విద్యార్థిని ప్రిన్సిపాల్ జ్యోతి, వైస్ ప్రిన్సిపాల్ రెహమాన్, రాజనీతి శాస్త్ర విభాగం అధ్యాపకులు విభాగాధిపతి సంజీవ్, డాక్టర్ వీరస్వామి, డాక్టర్ విజయకుమార్ తదితరులు విద్యార్థిని అభినందించారు.

# విధి నిర్వాహన విషయంలో ముందంజలో తెలంగాణ

**ఈ డ్యూటీ మీట్ కు వాతావరణం**
**కుడా సహకరిస్తోంది**
**దేశంలోనే తెలంగాణ పోలీస్**
**మంచి గుర్తింపు ఉంది**
**గమ్యం కోసం సాధన చేస్తే**
**విజయం వరిస్తోంది**
**అదనపు డిజిపి మహేష్ భగవత్,**
**రాష్ట్ర పోలీస్ అకాడమీ**
**డైరెక్టర్ అభిలాష్ బిష్ట**




*వరంగల్ క్రైం జులై 31 (ప్రభాతవార్త)*

గమ్యం కోసం కఠినతరమైన సాధన చేస్తేనే విజయాన్ని చేరుకోగలమని అదనపు డిజిపి మహేష్ భగవత్, రాష్ట్ర పోలీస్ అకాడమీ డైరెక్టర్ అభిలాష్ బిష్త అన్నారు. వరంగల్ కమిషనరేట్ పోలీసుల ఆధ్వర్యంలో గురువారం నుండి పి.టి.సి మామూనూర్ వేదికగా 02 శనివారం వరకు తెలంగాణ పోలీస్ 2 డ్యూటీ మీట్ కార్యక్రమం జరుగుతున్నాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అదనపు డిజిపి మహేష్ భగవత్, రాష్ట్ర పోలీస్ అకాడమీ డైరెక్టర్ అభిలాష్ బిష్టలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించి జ్యోతి ప్రజ్వలన చేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం అధికారులు మాట్లాడుతూ సాధన కృషి పట్టుదలతోనే ఏదైనా సాధించిచగలమని అన్నారు. రానున్న 69వ ఆల్ ఇండియా డ్యూటి మిట్ ఫోటో వీడియో గ్రాఫిలో సత్తా చాటాలని కోరారు. రాష్ట్రంలో డాగ్ స్క్వాడ్ బృందాలు సహితం సాధన చేసి మెడల్ సాధిస్తారని అభినందించారు. విధుల పట్ల తెలంగాణ పోలీసులు దేశంలోనే అగ్ర గామిగా నిలుస్తున్నారని కితాబిచ్చారు. పోలీస్ వృత్తిలో నైపుణ్యం సాధించేందుకు డ్యూటీ మీట్లు దోహదపడుతాయని అన్నారు. మీ ఆటల్లో ఉత్తమ ప్రతిభ ప్రదర్శించి మెడల్ సాధించాలని సూచించారు. వరంగల్లో పోలీస్ డ్యూటీ మీట్ నిర్వహించడం ఇది రెండవ సారని, గతంలో 2008 ఇక్కడ డ్యూటీ నిర్వహించడం జరిగిందని, ఇటీవల జరిగిన 68వ జాతీయ స్థాయి డ్యూటీ మీట్లో తెలంగాణ పోలీసులు 18 పతకాలు సాధించిన తొలి రాష్ట్ర పోలీస్గా తెలంగాణ ఘనత సాధించిందని. ఇదే రీతిలో త్వరలో జరిగే జాతీయ స్థాయిలో మరిన్ని పతకాలను సాధించేందుకు ప్రతి కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమములో సిఐడి డీఐజీ నారాయణ నాయక్, ఏస్పీ రాంరెడ్డి, డిసిపిలు అంకిత్కుమార్, షేక్ సలీమా, రాజమహేంద్ర నాయక్, పిటిసి ప్రిన్సిపాల్ పూజ, కమాండెట్లు రాంకుమార్, రామకృష్ణతో పాటు ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# ప్రజా మరుగుదొడ్ల నిర్వహణ పక్కాగా జరగాలి

**బల్దియా కమిషనర్**
**చాహత్ బాజ్ పాయ్**
**నగరంలోని పలు ప్రాంతాలలో**
**క్షేత్రస్థాయిలో పర్యటన**



*వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త*

ప్రజా మరుగుదొడ్ల నిర్వహణ పక్కా గా జరగాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అన్నారు. గురువారం నగర పరిధిలోని హన్మకొండ లోగల ఏసియన్ మాల్ ప్రాంతం లో గల రెండు పడకల గదుల సమూహాన్ని, వరంగల్ 35 వ డివిజన్ లోని పుప్పాల గుట్ట ప్రాంతంలో వాటర్ ట్యాంక్ ప్రాంతం లో శానిటేషన్ తో అండర్ డక్ట్ పార్క్ ప్రాంతాల్లో చింతల్ బ్రిడ్జి ప్రాంతంలో గల ప్రజా మరుగుదొడ్లను కమిషనర్ క్షేత్ర స్థాయి లో సందర్శించి సమర్థవంతంగా నిర్వహించుటకు అధికారులకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక అమలులో భాగంగా మరుగుదొడ్ల నిర్వహణను సమర్థవంతంగా చేపట్టేలా చూడాలని, 35 వ డివిజన్ పుప్పాలగుట్ట ప్రాంతం లో పర్యటించి వాటర్ ట్యాంక్ ప్రాంతంలో సిబ్బంది ఫేస్ అటెండెన్స్ ను కమిషనర్ పరిశీలించారు. పారిశుద్ధ సిబ్బందితో ప్రత్యక్షం గా మాట్లాడిన కమిషనర్ క్షేత్రస్థాయిలో విధుల నిర్వహణను నిర్వహించే తీరు తో పాటు భోజనం ఒక పూట సరిపోతుందా? రెండు పూటలు అందించాలా? అని అడిగి తెలుసుకున్నారు. మీ ప్రాంతంలో ఎవరైనా బదిలీ వర్కర్ గా విధులు నిర్వహిస్తున్నారా? అని అడిగి తెలుసుకున్నారు. ఇది ప్రాంతంలో అమృత పథకంలో భాగంగా నిర్మించిన పార్క్ ను అండర్ గ్రౌండ్ డక్ట్ ను కమిషనర్ పరిశీలించారు. శివనగర్ లో అసంపూర్తి గా నిర్మాణంలో ఉన్న డక్ట్ ను పరిశీలించిన కమిషనర్ వేగవంతంగా పనులను పూర్తి చేయాలన్నారు. బాలసముద్రం ప్రాంతంలో ఉన్న రెండు పడకల గదుల సమూహాన్ని పరిశీలించిన కమిషనర్ ఈ ప్రాంతంలో ఏపుగా పెరిగిన బుషేష్ ను తొలగించాలని సి ఏం హెచ్ ఓ ను ఆదేశించారు. సి ఏం హెచ్ ఓ డా.రాజారెడ్డి ఎం హెచ్ ఓ డా.రాజేష్ హెచ్ ఓ లక్ష్మారెడ్డి డి ఈ లు రాజ్ కుమార్ రంగారావు ఏ ఈ హబీబ్ సానిటరీ సూపర్ వైజర్ లు భాస్కర్ గోల్కొండ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# సీసీ అశోక్, ఏవో పరమాత్మల సేవలు మరువలేనివి

**ఉద్యోగుల సేవలు**
**చిరస్మరణీయంగా ఉండాలి**
**డిఆర్డిఏ జిల్లా అధికారి కౌసల్య దేవి**



*వరంగల్ బ్యూరో, జులై 31, (ప్రభాతవార్త)*

ఉద్యోగులు విధి నిర్వహణలో అందించిన సేవలు ప్రజల హృదయాల్లో చిరస్మరణీయంగా ఉండాలని వరంగల్ జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ జిల్లా అధికారి కౌసల్య దేవి అన్నారు. గురువారం డిఆర్డిఏ సమావేశం మందిరంలో పదవి విరమణ పొందిన డిఆర్డిఏ ఏవో పరమాత్మ, సెర్ప్ కమ్యూనిటీ కోఆర్డినేటర్ గడ్డి అశోక్ లతోపాటు జిల్లా నుండి బదిలీపై వెళ్లిన నలుగురు జిల్లా ప్రాజెక్టు మేనేజర్లను, 11 మంది ఏపీఎం లకు ఆత్మీయ వీడ్కోలు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డిఆర్డిఒ కౌసల్య దేవి ముఖ్య అతిథిగా పాల్గొని, అడిషనల్ డిఆర్డిఒ రేణుకా దేవితో కలిసి, పూలమాలలు శాలువులతో ఘనంగా సత్కరించి మెమోటోలను అందజేశారు. పదవి విరమణ పొందిన ఏవో పరమాత్మ, సిసి అశోక్ లు ఆయురారోగ్యాలతో కలిగి ఉండి, సామాజిక కార్యక్రమా లలో భాగస్వాములు కావాలని సూచించారు. వీరిరువురు అందించిన సేవలు మరువ లేనివని కొనియాడారు. ఈ సన్మాన కార్యక్రమంలో సెర్ప్ ఏ పీ డి రేణుకాదేవి, డిఆర్డిఏ సూపరింటెంట్ భవాని, కార్యక్రమ నిర్వాహకులు రమేష్, గోలి కొమురయ్య కుమార్, రవి ధర్మేందర్ సుధాకర్ విజయ్, సన్మాన గ్రహీతలు డిపిఎంలు దయాకర్, అనిత, సరిత, నీలవేణి లతోపాటు డీపీఎంలు రేవతి, దాసు, అనిల్, వరలక్ష్మి కృ. శంకర్, వివిధ మండలాల ఏపిఎంలు సీసీలు తదితరులు పాల్గొన్నారు.




## బిజెపి మండల అధ్యక్షులు శిక్షణ శిబిరం ప్రారంభం

*వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త*



భారతీయ జనతా పార్టీ తెలంగాణ మండల అధ్యక్షుల ప్రశిక్షణ శిబిరం వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ ఆధ్వర్యంలో స్థానిక వాగ్దేవి ఇంజనీరింగ్ కళాశాల లో రెండు రోజులు మండల అధ్యక్షుల శిక్షణ తరగతులు ను పి మురళీధర్ రావు జాతీయ నాయకులు గురువారం జ్యోతి ప్రజ్వలన జేసీ ప్రారంభించినారు. ఈ శిక్షణ తరగతుల లో మొత్తం ఏడు కాలంశాలు జరుగుతాయి మొదటి కాలంశం పి మురళీధర్ రావు మోదీ సూపరిపాలన పేదల సంక్షేమం కోసం తీసుకున్న ముఖ్య విధానాలు పై శిక్షణ ఇస్తారు. రెండవ కాలంశం ఎన్ రాంచందర్ రావు బిజెపి రాష్ట్ర అధ్యక్షులు వీరు బిజెపి పార్టీ వికాసం, ఉద్యమం పై శిక్షణ ఇస్తారు. ఈ శిబిరం లో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, ఎం ధర్మారావు జాతీయ కౌన్సిల్ సభ్యులు, డా విజయ రామారావు, వన్నాల శ్రీరాములు, ప్రశిక్షణ తరగతుల కన్వీనర్ ఓ శ్రీనివాస్ రెడ్డి, గౌతమ్ రావు, క్రాంతికుమార్, కొండేటి శ్రీధర్, సంతోష్ రెడ్డి, కుసుమ సతీష్, రత్నం సతీష్ షా, డా వి వెంకటరమణ, డా విజయ చందర్ రెడ్డి శిక్షణ తరగతులలో పాల్గొన్నారు.

## ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ సహజం

**రిటైర్మెంట్ ఉద్యోగులు అనుభవాలను**
**సమాజసేవకు వినియోగించాలి**
**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

*వరంగల్ కలెక్టరేట్ జులై 31 (ప్రభాతవార్త):*



ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ సహజమని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పేర్కొన్నారు. జిల్లా ముఖ్య ప్రణాళి కాధికారి గోవిందరాజన్, నల్లబెల్లి ఎంపిడిఓ నరసింహమూర్తి, డిఆర్డీఏ అకౌంట్ అధికారి పరమాత్మ పదవీ విరమణ సందర్భంగా గురువారం సాయంత్రం కలెక్టరేట్లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పదవి విరమణ పొందుతున్న అధికారులు జిల్లాల, మండలంలో ప్రధాన శాఖలను నిర్వర్తిస్తూ నిత్యం ప్రజలకు అందుబాటులోకి ఉంటూ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేశారన్నారు. వారు విధుల పట్ల నిబద్ధతో పనిచేశారని, తోటి అధికారులు, సిబ్బందితో స్నేహభావంగా ఉంటూ క్రమ శిక్షణతో విధులు నిర్వర్తించారని అన్నారు. పదవి విరమణ పొందుతున్న అధికారులతో కలిసి గత సంవత్సర కాలంలో జిల్లాలో కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ విమానాశ్రయం, సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా పథకాలు సమర్థవంతంగా అమలు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ గుర్తు చేశారు. వారి సేవలను అధికారులు స్ఫూర్తిగా పదవీ విరమణ ముగింపు కాదని, కొత్త ఆరంభమని, వారు తమ అభిరుచులను కొనసాగించేందుకు ఇదొక అవకాశం అని కలెక్టర్ ఉద్ఘాటించారు. వారి సేవల్లో పొందిన అపార అనుభవం మరియు జ్ఞానాన్ని సమాజ సేవా కు వినియోగించాలని అన్నారు. అనంతరం పదవి విరమణ పొందుతున్న ముగ్గురు అధికారులను కలెక్టర్, అధికారులు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించి మెమొంటోలను అందజేశారు. అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, డిఆర్డీఓ కౌసల్యాదేవి, జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, జిల్లా అధికారులు డిఆర్డిఏ సెర్ప్ ఉద్యోగులు ధర్మేందర్ సుధాకర్ ప్రేమ్ రాజ్ వేణు రమేష్ భవాని విజయ్ అశోక్ మొదలగు ఏపీఎంలు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగులు సమాచారహక్కు చట్టంపై అవగాహన పొందాలి

**- కార్యాలయాల్లో సమాచారహక్కు చట్టం బోర్డులు ఏర్పాటుచేయాలి**

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

ఆర్‌టీఐ దరఖాస్తులకు సమాచారం అందించేందుకు ఉద్యోగులు అవగాహన పొందాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా తెలిపారు. గురువారం ఆర్‌టీఐ దరఖాస్తుకు ఇవ్వవలసిన సమాచారంపై అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్ ఆధ్వర్యంలో హనుమకొండ జిల్లా భూగర్భ జలశాఖ పర్యవేక్షకులు ధరంసింగ్ శిక్షణ ఇవ్వగా జిల్లాలోని అన్ని శాఖల అధికారులకు, సిబ్బందికి సమాచార



హక్కు చట్టం2005పై అవగాహన కల్పించారు. ఈ శిక్షణ సమావేశానికి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా పాల్గొని మాట్లాడుతూఆర్. టి. ఐ. దరఖాస్తు ఇన్వర్డ్ రిజిస్టర్‌లో నమోదు చేయనవసరం లేదని పి. ఐ. ఓ. నేరుగా స్వీకరించ వచ్చునన్నారు. అధికారి దృష్టికి తదనంతరం తీసుకుపోవచ్చునని, కాలయాపన చేయరాదన్నారు. 30రోజులలో సమాచారాన్ని రాతపూర్వకంగా ఇవ్వాలన్నారు. ప్రభుత్వ నుండి వేతనం పొందుతున్న ప్రతీఒక్కరూ ఆర్. టి. ఐ. పరిధిలోకి వస్తారని తెలిపారు. ప్రతి 3నెలలకు ఒకసారి నివేదికలు ఇవ్వవలసి ఉంటుందన్నారు. వ్యక్తిగత సమాచారం కోరినా ఇవ్వరాదన్నారు. విచారణలో ఉన్న వారి సమాచారం ఇవ్వరాదని, విచారణ పూర్తి అయిన తర్వాతనే సమాచారం ఇవ్వాలన్నారు. ఈ శిక్షణ సమావేశంలో డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, కలెక్టర్ కార్యాలయ ఏవో శ్రీకాంత్, జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సబ్‌జైల్‌ను సందర్శించిన సీనియర్ సివిల్‌జడ్జి

*జనగామ టౌన్, జూలై 31 ప్రభాతవార్త :*

జిల్లా న్యాయసేవాధికారి సంస్థ చైర్‌పర్సన్ ప్రధాన న్యాయమూర్తి బి. ప్రతిమ ఆదేశానుసారం జిల్లా న్యాయసేవ అధికారిసంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్‌జడ్జ్ సి. విక్రమ్ గురువారం జనగామలోని సబ్‌జైలును సందర్శించారు. జైల్లోఉన్న, నేరం మోపబడిన ఖైదీలను పలకరించి వారిసమస్యలను అడిగి తెలుసుకున్నారు. న్యాయవాదులు లేని ఖైదీలు ఎవరన్నా ఉన్నారా అలాంటి వాళ్ళుఉంటే జిల్లా న్యాయసేవ అధికారిసంస్థ దృష్టికి లిఖితపూర్వకంగా తెలియజేయాలని, మీకు ఉచిత న్యాయవాదిని ఇస్తామని, ఒక్క రూపాయి కూడా



ఫీజు రూపంలో న్యాయవాదులకు ఇవ్వవలసిన అవసరం లేదన్నారు. ఖైదీలకోసం జైల్లో ఏర్పాటు చేసిన లీగల్‌ఎయిడ్ క్లినిక్‌ను కూడా ఏర్పాటు చేశామన్నారు. మీకు అందుబాటులో ఉన్న చీఫ్‌లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ ఎం. రవీంద్ర, మీకు దరఖాస్తులు రాసుకోవటానికి సహాయకారిగా పారాలీగల్ వాలంటరీ బి. శేఖర్ ఉన్నారన్నారు. అలాగే భోజన వసతులు ఎలా ఉన్నాయి, విచారణలో ఉన్న ఖైదీలతో జైల్ సిబ్బంది ప్రవర్తన గురించి అడిగి తెలుసుకున్నారు. ఖైదీలకోసం ఏర్పాటుచేసిన కంప్లైంట్ బాక్స్‌లో మీరు మీ సమస్యలను రాసి అందులో వెయ్యాలన్నారు. ఆబాక్స్‌ను జిల్లాన్యాయ సేవ అధికారిసంస్థ మాత్రమే తెరుస్తారని అన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా న్యాయసేవాధికారి సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జ్ సి. విక్రమ్ తోపాటు సబ్‌జైల్ సూపరింటెండెంట్ కృష్ణ కాంత్, పేరాలీగల్ వాలంటరీ బి. శేఖర్ పాల్గొన్నారు.

# గిరిజన ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయుడికి ఘనంగా వీడ్కోలు

*జనగామ టౌన్, జూలై 31 ప్రభాతవార్త :*

జనగామ జిల్లాకేంద్రంలోని గిరిజన ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తు గురువారం పదవీవిరమణ చేస్తున్న పోరిక రతన్‌సింగ్ కు ఘనంగా పదవి విరమణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యులు జె. లచ్చిరాం, స్టాఫ్ సెక్రటరీ బి. వాసు, ఎసీఎంఓ సారయ్య దొర, పీఈ టీ సి ప్రిన్సిపాల్ శ్రీరాములు, ఇన్కమ్ టాక్స్ అడిషనల్ కమీషనర్ ప్రకాష్ రాథోడ్, సామజిక వేత్త భాష్యం శేషాద్రి, టీడబ్ల్యుటీయు రాష్ట్ర భాద్యులు ధరావత్ రాజు, జగ్గన్నపెట కాలేజ్ ప్రిన్సిపాల్ వేణుగోపాల్, నర్మెట ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కిష్ట తదితరులు మాట్లాడుతూ సమాజంలో ఉపాధ్యాయ వృత్తి ఉన్నతమైందని, ఇలాంటి వృత్తిని 34సంవత్సరాలు నిబద్దటతో నిర్వహించి నేడు పదవి విరమణ పొందుతున్న రతన్ సింగ్,



గిరిజన విద్యార్థుల జీవితాలను గొప్పగా తీర్చిదిద్దారని, వారి జీవితం ధన్యమైందన్నారు. ఇలాంటి స్వభావం కలిగిన మీరు ధన్యజీవులు ఆలోచనలు ఎంత గొప్పగా ఉన్నా వాటి ఆచరణ లేకపోతే ఫలితం శూన్యం అని, ఆలోచన రావడమే తరువాయి వెంటనే ఆచరించి ఫలితాన్ని రాబట్టే మీరు ఆదర్శప్రాయులు అన్నారు. గతం గొప్పగా లేదని తెలిసినప్పుడు భవిష్యత్తు కోసమైనా బలంగా పోరాడాలని చెప్పే మీజీవితం ఎందరితో స్ఫూర్తి అన్నారు. ఎక్కడ పుట్టామన్నది కాదు ఎక్కడ చేరామన్నదే ముఖ్యమని, నిరంతరం కష్టపడే మీ తత్వం మాకు ఆదర్శం అన్నారు. మీ క్రమశిక్షణ మీ బోధనా పటిమ ఈ కార్యదక్షత గుర్తించిన అధికారులు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుతో మిమ్మల్ని సత్కరించడం గొప్ప పురస్కారం. వారి అన్యోన్య దాంపత్యానికి గుర్తుగా కలిగిన ఐదుగురు సంతానం ఉన్నత స్థానాలలో స్థిరపడడం గొప్ప అదృష్టం అన్నారు. "వీడ్కోలు" అంటే మళ్లీ కలిసే వరకు ఒక మంచి జ్ఞాపకంగా మిగలాల్సిన కలయికలో చివరి క్షణాలు ఆత్మీయులను గుండెకు హత్తుకొని నీకు నేనున్నాను దిగ్విజయంగా వెళ్లి రమ్మంటూ ఇచ్చే భరోసా అన్నారు. కార్యక్రమంలో కుటుంబ సభ్యులు పోరిక గోవిందనాయక్, టిఆర్ఎస్ నాయకులు, కుమారులు రాంకుమార్, పోరిక కుమారి, డాక్టర్ జనరల్ మెడిసిన్ చేసిన కూతురు డా. రేఖ, అల్లుడు డా. నవీన్ కుమార్, కుమారుడు వెంకటేష్ ఇంజనీర్, షాలిని ఇంజనీర్లు అల్లుడు ఇంటలిజన్స్ డీస్పీ, ఉపాధ్యాయులు జయరాం, రాములు, స్వరూప, సారయ్య, వీరన్న, శత్రు, శిరీష, ఉపేందర్, పరమేశ్వర్ పాల్గొన్నారు.

## త్వరితగతిన ఇండ్ల నిర్మాణాలు పూర్తిచేయాలి

*బచ్చన్నపేట, జూలై 31 ప్రభాతవార్త :*

మండలంలోని ఆయా గ్రామాలకు ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి కోటాకింద మంజూరు ఇండ్లను త్వరితగతిన నిర్మాణాలను పూర్తి చేయాలని రైతుబంధు సమితి జిల్లా మాజీ అధ్యక్షులు ఇర్రి రమణారెడ్డి సూచించారు. గురువారంనాగిరెడ్డిపల్లి, కేశిరెడ్డిపల్లి, గంగాపూర్, రామచంద్రాపూర్ గ్రామాల్లో ఇండ్ల నిర్మాణాలకు గాను ముగ్గులు పోశారు. కేశిరెడ్డిపల్లి గ్రామ సీనీ యర్ నాయకులు దూడల కనకయ్య, ఆముదాల మల్లారెడ్డి, వడ్డేపల్లి మల్లారెడ్డి, మల్లవరం వెంకటేశ్వరరెడ్డి కలిసి మాట్లాడుతూ ప్రతీ పేదవాడు ఇండ్లు నిర్మాణం చేసుకుని సొంతిట్లో ఉండాలన్న ఆశయంతో ఇండ్లు మంజూరు చేయించడం జరిగిందన్నారు. గ్రామాల్లో బీఆర్ఎస్ నేతలు పేద వారికే కెటా యిం చారని వెల్లడించారు. ప్రభుత్వ నిబందనల ప్రకారం ఇండ్లు పూర్తి చేయాలన్నారు. ఎమ్మెల్యే పల్లా నియోజకవర్గ అభివృద్ధికి చేస్తున్న కృషి ఎంతో ఉందన్నారు. ఆయన సొంత ఆసుపత్రి నీలిమాలో ప్రతీరోజు ఎంతోమంది ఉచితంగా వైద్య సేవలు అందించడం జరుగుతుందన్నారు. పేదవారికి సైతం కార్పోరేట్ తరహాలో వైద్యం అందించే విధంగా ఎమ్మెల్యే కృషి చేస్తున్నారని గుర్తు చేశారు. ప్రతీరోజు ఎంతోమంది ఆసుపత్రికి వెల్తున్నారని అన్నారు. వారికి అన్ని రకాల పరీక్షలు, మందులు ఉచింతంగా అందించి పంపించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో కర్నాల వేణుగోపాల్, కాపర్తి హరిప్రసాద్, ఉగ్గె




చంద్రశేఖర్, బందారపు వినయ్కుమార్, సాయి కుమార్, అంబదాసు, శ్రీహరి, జీవన్ రెడ్డి, అంజిరెడ్డి, కుమారస్వామి, హరిబాబు, బొడికె కృష్ణ, మాజీ సర్పంచ్ తాతిరెడ్డి భవాని శశిధర్రెడ్డి, సుశీల, అనిల్ రెడ్డి, నీల బాపిరాజు, రాములు, బందెల రాజు, ఆముదాల ఇంద్రారెడ్డి, వద్దుల మల్లయ్య, భైరగోని సంతోష్, భాస్కర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి రాధాక్రిష్ణ, నర్ర దామోదర్ రెడ్డి, ఆముదాల భూపాల్ రెడ్డి, మామిండ్ల భాస్కర్, నరేశ్, కంతి భాస్కర్, సయ్యద్, సార్ల కిష్టయ్య, శ్రీనివాస రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జనగామ వార్త



## బాలికలు చదువుపై శ్రద్ధచూపాలి




*జనగామ టౌన్, జూలై 31 ప్రభాతవార్త :*

బాలికలు చదువుపై శ్రద్ధచూపాలని జిల్లా న్యాయసేవాధికారి సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి సి. విక్రమ్ అన్నారు. జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయసేవ అధికారి సంస్థ చైర్‌పర్సన్ బి. ప్రతిమ ఆదేశానుసారం జిల్లా న్యాయ సేవ అధికారిసంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జ్ సి. విక్రమ్ గురువారం బాలాసదన్ ఫర్ గర్ల్స్‌హోంను సందర్శించారు. ఈసందర్భంగా అక్కడ ఉన్న బాలికలతో మాట్లాడి వారికి ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం సీనియర్ సివిల్‌జడ్జి విక్రమ్ మాట్లాడుతూ బాలికలు చదువుపై శ్రద్ధ చూపాలని, 18సంవత్సరాలలోపు ఉన్న బాలికలను వివాహం చేసుకున్నచో చట్టపరమైన శిక్షల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జ్ సి. విక్రమ్ తోపాటు బాలాసదన్ హోమ్‌ఫర్ గర్ల్స్ సిబ్బంది, ఎస్. నివేదిక, బి. స్రవంతి పాల్గొన్నారు.

## కస్తూర్బా పాఠశాలను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్



*తరిగొప్పుల, జూలై 31 ప్రభాతవార్త :*

తరిగొప్పులమండలంలోని కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలను అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ గురువారం తనిఖీ చేశారు. పాఠశాలలోని విద్యార్థుల భోజన ఏర్పాట్లు, త్రాగునీరు, డ్రైనేజీ, తదితర వసతులను పరిశీలించారు. తరగతి గదులను సందర్శించి విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా, వంటగదిని, ఆహారపదార్థాల నిల్వలను పరిశీలించి, మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని పాఠశాల ప్రత్యేకాధికారిణి సునీతకు సూచించారు. అనంతరం పర్యావరణ పరిరక్షణలో భాగంగా పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి భోజన్న, జిసిడిఓ గౌసియా బేగం, ఎంపిడిఓ దేవేందర్ రెడ్డి, మండల విద్యాధికారిణి జానకి, పంచాయతీ కార్యదర్శి భాగ్య లక్ష్మీ, పాల్గొన్నారు.

## శేష జీవితం ప్రశాంతంగా గడపాలి: కలెక్టర్

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*



ప్రభుత్వ ఉద్యోగులు పదవి విరమణ చెందడం సహజమని, జీవితం ఎన్నో ఒడిదొడుకులతో ఆటు పోట్లను ఎదుర్కొంటూ విధులు నిర్వహిస్తామని, పదవి విరమణ అనంతరమైనా శేష జీవితం ప్రశాంతంగా గడపాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా కోరారు. గురువారం కలెక్టర్ కార్యాలయం లో జిల్లా సహకార శాఖ అధికారిగా సేవలందించిన రాజేందర్ రెడ్డి దంపతులను పదవి విరమణ సందర్భంగా కలెక్టర్ శాలువ కప్పి సన్మానించారు. తోటి ఉద్యోగులు క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తూ... శాఖ కు వన్నె తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్, డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పారిశుధ్య కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

**-టియుసిఐ వరంగల్**

**జిల్లా కార్యదర్శి అడ్డూరి రాజు**

*నర్సంపేట, జులై 31, ప్రభాతవార్త*



కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దేశంలో కార్మిక వర్గానికి కనీస వేతనం 26వేలు ఇవ్వాలని కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ కార్మికుల రెగ్యులర్ చేయాలని పెన్షన్ 9వేల రూపాయలు ఇవ్వాలని 12గంటల పని వ్యతిరేకించాలి అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని గ్రామపంచాయతీ మున్సిపాలిటీలో పనిచేస్తున్న కార్మికులకు హెల్త్ ఇన్సురెన్స్ సౌకర్యం ప్రభుత్వమే కల్పించాలని డిమాండ్ చేస్తూ టియుసిఐ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా జులై 31న నర్సంపేట ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి ఏవో శ్రీనివాస్‌కి మెమోరాండం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దశాబ్దాలుగా కనీస వేతనాలు లేకుండా అధిక పని గంటలకు కార్మికులు శ్రమదోపిడికి గురవుతున్నారని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల నాడు కార్మికుల సంక్షేమ బోర్డు చేస్తానని హామీ ఇచ్చిందని హామీ దృష్ట్యా కార్మికుల అందరిని రెగ్యూలర్ చేయాలని కనీస వేతనం 26వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులకు పని భద్రతతో కూడిన సమగ్ర చట్టం ఈ ఎస్ఐపిఎఫ్ హెల్త్ స్కీములు ప్రమాదభీమా లాంటి న్యాయ హక్కులు కూడా వారికి లేవని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమస్యల పరిష్కారం కోసం భవిష్యత్తులో కార్మికులందరు సంఘటితమై ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టియుసిఐ జిల్లా కమిటీ నాయకుడు బానోతు జవహర్లాల్, ఎండి. ఖలీల్, రాజేందర్, శ్రీరామోజు భద్రాచారి, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

## నోటీసులు లేకుండా తొలగించడం అన్యాయం

*నర్సంపేట, జులై 31, ప్రభాతవార్త*



నోటీసులు లేకుండా తొలగించడం అన్యాయమని చిరువ్యాపారులకు ప్రత్యామ్నాయం చూపాలని ఎంసిపిఐ(యు) నర్సంపేట డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం నర్సంపేటలో ఆయన మాట్లాడుతూ చాలా ఏళ్లుగా చిరు వ్యాపారులు తమ వ్యాపారాలను చేసుకుంటున్నారని, ఇప్పుడు మున్సిపల్ అధికారులు వారి దుకాణ సముదాయాలు తొలగించి వారి దుకాణ సామాగ్రిని మున్సిపల్ అధికారులు స్వాధీనం చేసుకున్నారని వెంటనే ఎవరి సామాగ్రి వారికి ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఇదంతా అధికార పార్టీ నాయకుల కనుసన్నల్లోనే జరుగుతుందన్నారు. మున్సిపల్ అధికారుల తీరుతో వందలాది కుటుంబాలు రోడ్డున పడే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికార యంత్రాంగం స్పందించి వారికి తక్షణ ప్రత్యామ్నాయం చూపాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన నాయకులు

*నర్సంపేట, జులై 31, ప్రభాతవార్త*



ఇటీవల మృతిచెందిన 4వ వార్డు స్థానికులు ఆలకుంట మల్లయ్య(భైరవ్) ఇటీవల మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు నాగెల్లి వెంకటనారాయణగౌడ్, ఆర్ఎస్ఎస్ రాష్ట్ర సభ్యులు రాయిడి రవీందర్‌రెడ్డి, మాజీ ఎంపిపి, సర్పంచ్, సీనియర్ నాయకులు నల్ల మనోహర్‌రెడ్డి పరామర్శించి మృతిపట్ల ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ పట్టణ ప్రచార కార్యదర్శి మండల శ్రీనివాస్, శివరాత్రి స్వామి, నాల్గవ వార్డు అధ్యక్షులు సంపంగి సాలయ్య, పట్టణ యువజన నాయకులు దొమ్మటి సంతోష్, రాపోలు రాములు, రాపోలు రవి, ఆలకుంట కొమురమ్మ, స్థానికులు పాల్గొన్నారు.

## జాతీయ ఓబీసీ 10వ మహాసభను విజయవంతం చేయాలి

*నర్సంపేట, జులై 31, ప్రభాతవార్త*



జాతీయ ఓబీసీ 10వ మహాసభను విజయవంతం చేయలని బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా గౌరవ అధ్యక్షులు రిటైర్డ్ సూపరిండెంట్ డా.పి.గోపాల్ అన్నారు. వరంగల్ జిల్లా అధ్యక్షులు నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి ద్యాగల శ్రీనివాస్‌ముదిరాజ్‌లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డా.గోపాల్ మాట్లాడుతూ దేశ జనాభాలో 56 శాతం ఉన్న బీసీ కులాల హక్కుల కోసం బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్‌గౌడ్ నిరంతరం అలుపెరగని పోరాటం చేస్తున్నారన్నారు. ద్యాగల శ్రీనివాస్ మాట్లాడుతూ ఆగస్టు 7న జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనన్న నేతృత్వంలో గోవాలో జరిగే అఖిల భారత జాతీయ ఓబీసీ 10వ మహాసభలను విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట పట్టణ అధ్యక్షులు మద్దెల శ్యామ్‌కుమార్‌యాదవ్, గుండు బాబ్జీ, చెన్నారావుపేట మండల నాయకులు మేరుగు శంకర్‌లింగం దుగ్గొండి మండల నాయకులు కడారి సురేష్‌యాదవ్, కొలిపాక సుధాకర్, శీరంశెట్టి రాజేందర్‌లు పాల్గొన్నారు.

## వేముపల్లి సుబ్బారావుకి కేంద్ర ప్రభుత్వం గౌరవ డాక్టరేట్ పురస్కారం

*నర్సంపేట, జులై 31, ప్రభాతవార్త*

పాఠశాలలో చదువుతూ తల్లిదండ్రులను కోల్పోయిన పేద, ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు పదవ తరగతి వరకు ఉచితంగా నాణ్యమైన విద్యను అందిస్తున్న గీతాంజలి స్కూల్ యాజమాన్యానికి కేంద్ర ప్రభుత్వం అరుదైన గౌరవాన్ని అందించింది.దేశంలోని వివిధ రాష్ట్రాల నుండి ఎంపిక చేయబడిన అనేక సంస్థల మధ్య గీతాంజలి స్కూల్ ప్రాధాన్యతను సంపాదించి సామాజిక విద్య సేవ విభాగంలో గౌరవ డాక్టరేట్‌ను కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ జగదీష్ ముఖిజి, అస్సాం, నాగాలండ్, మిజోరాం రాష్ట్రాల గవర్నర్, చిరాగ్ పాశ్వాన్‌జీ, గౌరవనీయులైన ఆహార ప్రాసెసింగ్ పరిశ్రమల మంత్రి మీనాక్షి లేఖిజీ, మాజీ విదేశంగ సహాయమంత్రి చందన్‌కుమార్, చౌదరిజీ ఢిల్లీ శాసనసభ సభ్యుడు సుప్రత్‌బారుచా భారతీయ బాలివుడ్ నటి నవాజ్, నజాఫ్‌అలీఖాన్ తదితర ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వేములపల్లి సుబ్బారావు మాట్లాడుతూ ఈ గౌరవం మాకు ప్రోత్సాహం ఇది మా బాధ్యతను మరింత పెంచింది. ఇంకా ఎక్కువ మంది పేద విద్యార్థులకు చేరువయ్యేలా మా సేవలను విస్తరించబోతున్నామని తెలిపారు. స్థానిక ప్రజలు, విద్యార్థుల తల్లిదండ్రులు ఈ వార్తను సంతోషంగా స్వాగతించారు. ప్రభుత్వం ఇలా ఉత్తమ విద్యాసంస్థలకు గుర్తింపు ఇవ్వడం ఇతర సంస్థలకు ప్రేరణగా నిలుస్తుందని వారు అభిప్రాయపడ్డారు.



## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

*దుగ్గొండి, జులై 31, ప్రభాతవార్త*

మండలంలోని గిర్నిబావికి చెందిన కూస రాజు అనారోగ్యంతో మృతిచెందారు. మృతుడి ప్రార్థీవ దేహానికి నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి గురువారం పూలమాల వేసి నివాళ్లర్పించారు. కుటుంబాన్ని పరామర్శించి ఎలా మృతిచెందారో వివరాలు అడిగి తెలుసుకున్నారు. మృతుడి కుటుంబానికి మనోధైర్యం కల్పించారు. ఈ పరామర్శలో మార్కెట్ కమిటి చైర్మన్ పాలాయి శ్రీనివాస్, నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాస్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు చుక్క రమేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఒలిగె నర్సింగరావు, నాయకులు, మచ్చ రాజు, జంగిలి రవి, అజ్మీర రవీందర్‌నాయక్, ఆవుల నర్సింహారెడ్డి, పెండ్లి వెంకటేశ్వర్లు, దంజ్యానాయక్, రామారావు, మాదాసి సాంబయ్య, నగేష్, శివాజీ, కొత్తకొండ రవివర్మ, రాజేష్, కూరతోట సురేష్, బూసాని యాకాంబ్రం, తిరుపతి, రవి, సుమన్, నరేష్, రాజబాబు తదితరులు పాల్గొన్నారు.



## గుంతల మయంగా మారిన నర్సంపేట నెక్కొండ రోడ్డు

**-నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులు**

*నర్సంపేట, జులై 31, ప్రభాతవార్త*



నెక్కొండ నర్సంపేట పట్టణ రహదారి కాకతీయ నగర్ ప్రాంతంలో రోడ్డు గుంతల మయంగా మారిన ప్రాంతాన్ని సీపీఎం నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా సీపీఎం పట్టణ కమిటీ సభ్యులు కందికొండ రాజు మాట్లాడుతూ నర్సంపేట నుండి నెక్కొండకి వెళ్లే వాహనదారులకు అక్కడి రోడ్డు ఇబ్బందిగా మారిందని నిత్యం రోడ్డు ప్రమాదాలు కూడా జరుగుతున్న పరిస్థితులు కూడా ఉన్నాయని అన్నారు. వర్షం వస్తే వర్షం నీరు ఆ గుంతలో ఉండటం వలన వాహనదారులకు రాత్రి సమయంలో గుంత కనిపించకుండా ఉంటుందని ఆ సందర్భంలో కిందపడిపోయిన సందర్భంలో వాహనదారులకు కాళ్ల చేతులకు గాయాలపాలయ్యారన్నారు. పట్టించుకోవాల్సిన అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఇప్పటికైనా సంబంధిత అధికారులు గుంతలుగా మారి ఉన్న ప్రాంతాలను పరిశీలించి మరమ్మత్తులు చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే సీపీఎం ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ నాయకులు కలకోట అనిల్, ఎండి ఫరీదా, వజ్జంతి విజయ, ఉదయగిరి నాగమణి, బిట్ర స్వప్న, గణిపాక విలియంకేరి, యాకలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో పేరుకుపోతున్న సమస్యలు

*చెన్నారావుపేట, జులై 31, ప్రభాతవార్త*

గ్రామపంచాయతీలో సమస్యలు పేరుకుపోయి ప్రజలు ఇబ్బంది పడుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని సిపిఎం జిల్లా కమిటి సభ్యులు పరికి మధూకర్ అన్నారు. ఈ మేరకు గురువారం విలేకరులతో మాట్లాడుతూ మండలంలో పలు గ్రామాలకు కార్యదర్శులు లేరన్నారు. ఉన్న స్పెషల్ ఆఫీసర్లు ఉండి ఎలాంటి ప్రయోజనం లేదన్నారు. వర్షాకాలం ప్రారంభమై గ్రామాల్లో అంటువ్యాదులు, విషజ్వరాలు ప్రబలుతున్న నివారణ చర్యలు తీసుకోవడం లేదన్నారు. మురుగు కాల్వలు చెత్తాచెదారం పేరుకుపోయిందన్నారు. ముఖ్యంగా గ్రామపంచాయతీలో సర్పంచ్ పాలకవర్గం లేకపోవడం సమస్యగా మారిందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ ఉన్నతాధికారులు స్పందించి గ్రామాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కారం అయ్యేలా చూడాలన్నారు.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# అర్చక వెల్ఫేర్ బోర్డు నుండి తొలగించండి

*భూపాలపల్లి, జూలై 31, ప్రభాతవార్త*

దేవాదాయ శాఖ అధీనం లోని అర్చక వెల్ఫేర్ బోర్డు ధూప దీప నైవేద్య అర్చకుల తరుపున బోర్డు నెంబర్ గా కొనసాగుతున్న జక్కాపూరం నారాయణ స్వామి వెల్ఫెర్ పేరుచెప్పి అక్రమాలకు పాల్పడుతున్నందున తక్షణమే తొలగించాలని ధూప దీప నైవేద్య అర్చక సంఘం డిమాండ్ చేశారు.ప్రభుత్వం అర్చకుల సంక్షేమం కొరకు వెల్ఫెర్ బోర్డు ఏర్పాటు చేసిందని అర్చక వెల్ఫెర్ బోర్డులో సుమారు 250కోట్ల నిధులు ఉన్నాయని, తెలంగాణా రాష్ట్రంలో ఉన్న అర్చకులతో ఎక్కువమంది ధూప దీప అర్చకులేనని అలాంటి ధూప దీప నైవేద్య అర్చకుల పేరుతో బోర్డు లో పదవి అనుభవిస్తూ అర్చక సమాఖ్య కు ఊడిగం చేస్తూ దూప దీప నైవేద్య అర్చకులకు ద్రోహం చేస్తున్నాడని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రం సాకారమై ధూప దీప నైవేద్య అర్చక కుటుంబాలలో జీవన ప్రమాణాలు మెరుగుపడతాయి, నెలకు ఇరవైవేలు,ముప్పైవేలు వేతనం పొందవచ్చని అర్చకులు ఆశిస్తున్నా తరుణంలో డిడియన్ అర్చకుల జీవనం పై ఎలాంటి సర్వే లేకుండా అర్చకుల వేతన విషయంలో ప్రభుత్వానికి



గ్రామీణ ప్రాంత అర్చకులే కదా 6వేలు ,10వేలు ఇస్తే సరిపోతుందని తప్పుడు సమాచారం ఇచ్చి అర్చకుల కుటుంబాలలో చీకట్లకు కారణమైన అర్చక సమాఖ్యను వారి సంఘ పెద్దలను నిలదీయవలసిన నారాయణ స్వామి వారికి ఊడిగం చేయడం చాలా బాధాకరం అన్నారు. దూప దీప నైవేద్య అర్చక సంఘము రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటద్రి స్వామి పై చేసిన ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నాం. అర్చక సమాఖ్య పెద్దల వల్లే 6000 రూపాయలు మరియు 10 వేల రూపాయల ఇప్పించారు అని చెపుతున్నారు. అదే సమాక్యా వారు 30 వేలో 40 వేలో ఇప్పించి అర్చకుల అభ్యున్నతి కొరకు పని చేయకుండా ఇలా అర్చకుల మనోభావాలు బాధ పడేలా ప్రవర్తించడం సరికాదన్నారు. రేవంత్ రెడ్డి కాంగ్రెస్ సర్కార్ అర్చకుల సంక్షేమం ,వారి కుటుంబ జీవన ప్రమాణాలు మెరుగుపరిచే విధంగా ప్రణాళికలు తయారు చేస్తున్న సమయంలో మరొక్కమారు డిడియన్ అర్చకులను సమాజం లో ఎదగకుండా చేయాలని అర్చక సమాఖ్య ప్రభుత్వానికి తప్పుడు సమాచారం ఇస్తున్నదని, దీనిపై డిడియన్ అర్చకులం అందరం గట్టిగా వ్యతిరేకించాలని ఈ ప్రకటనలో అర్చకులను కోరారు.జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు వెంకటరమణాచార్యులు, రాష్ట్ర క్రమశిక్షణ సంఘం కార్యదర్శి కర్నే సాంబయ్య, సహాయ కార్యదర్శి నంది విజయకుమార్, జిల్లా ఉపాధ్యక్షులు నంది శివకుమార్, ఇంద్రపాల మహాదేవ్, దండ సాంబశివుడు, వర్కింగ్ ప్రెసిడెంట్ పెండ్యాల ప్రభాకర్, హరి రఘు శర్మ ,పానుగంటి కోటేశ్వర్ ,రాకేష్, వేదాచారి,మండలాల అర్చకులు పాల్గొన్నారు.

# నకిలీ నక్సలైట్ అరెస్ట్

## నక్సలైట్ల ముసుగులో డబ్బుల వసూళ్లు

*చిట్యాల, జూలై 31 ప్రభాతవార్త:*

నక్సలైట్ల ముసుగులో లేఖలు సృష్టించి, డబ్బుల వసూళ్లకు పాల్పడిన నకిలీ నక్సలైట్ ను గురువారం అరెస్టు చేసి రిమాండ్ పంపినట్లు సీఐ మల్లేష్,ఎస్సై శ్రావణ్ కుమార్ తెలిపారు. స్థానిక పోలీస్ స్టేషన్ లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నకిలీ నక్సలైట్ వివరాలను సీఐ మల్లేష్, ఎస్సై శ్రావణ్ కుమార్ లు వెల్లడించారు. రేగొండ మండలం రంగయ్యపల్లి గ్రామానికి చెందిన పల్లెపాటి గోపాల్ రావు అనే వ్యక్తి గత 13 ఏళ్లుగా అనుమకొండలో నివాసం ఉంటూ తన పిల్లల్ని చదివిస్తూ ఉండేవాడని తెలిపారు. వ్యవసాయం సరిగా చేయకపోవడం వల్ల ఖర్చులు మోపిడై అప్పుల పాలైనట్లు చెప్పారు. దీంతో తాగుడుకు బానిసై అడ్డదారిలో డబ్బులు సంపాదించాలని దురుద్దేశంతో నక్సలైట్ల పేరుతో తనే లేఖను సృష్టించుకున్నట్లు చెప్పారు. అవకాశం కోసం ఎదురుచూడగా తమ గ్రామానికి చెందిన వెంగళ శంకరయ్య గుర్తుకు వచ్చినట్లు పేర్కొన్నారు. శేఖరయ్య ప్రస్తుతం మండలంలోని ఐలాపురం గ్రామ శివారు లో లక్ష్మీ ్మ నరసింహా రైస్ మిల్లు నడుపుతున్నారు . పథకం ప్రకారం ఒక



రోజు శేఖరయ్యకి ఫోన్ చేసి నేను మీతో ఒక విషయం మాట్లాడాలి అని చెప్పినట్లు శేఖర్ అయ్యా ఆచూకీ తెలుసుకొని గత నెల 20న మధ్యాహ్న సమయంలో శేఖరయ్య వద్దకు గోపాల్ రావు వెళ్లి కలిసినట్లు చెప్పారు. మావోయిస్టు పార్టీ ఇచ్చినట్లుగా కవర్ ని అందించగా శంకరయ్య లేఖ విప్పి చూశాడు. అందులో మావోయిస్టు వారు రాసినట్లుగా అందులో కామ్రేడ్ ఇప్పుడు ఉన్న నిర్బంధంలో మేము మిమ్మల్ని కలవలేక పోతున్నాము. చాలామంది కామ్రేడ్స్ ఎన్ కౌంటర్ లో గాయపడడం, చనిపోవడం జరిగింది. పార్టీ యొక్క ఆదేశానుసారము మీరు పార్టీ కోసం రూ 25 లక్షలు ఇచ్చినట్లయితే మీకు తర్వాత ఇస్తామని, పార్టీకి చందా రూపకంగా మీయొక్క విలువకు తగ్గట్లుగా డబ్బులు ఇవ్వాలని చెప్పి లేక లో కోరినట్లు చెప్పారు. ఇప్పటికిప్పుడు ఒక లక్ష రూపాయలు ఇవ్వాలని బెదిరించినట్లు పేర్కొన్నారు. శేఖరయ్య తన దగ్గర అంత డబ్బు లేదని , చెప్పడంతో డబ్బులు ఇవ్వకుంటే చంపేస్తానని బెదిరించగా జేబులో ఉన్న డబ్బులను తీసి ఇచ్చినట్లు పేర్కొన్నారు. వాటిని తీసుకుని లెక్కించగా కేవలం రూ 9 వేలు ఉన్నట్లు చెప్పారు. తర్వాత రూ 25 లక్షల రూపాయలను వారం రోజుల్లో ఇవ్వాలని, ఇవ్వని ఎడల ప్రాపర్టీ, ప్రాణ నష్టం కలిగిస్తామని గోపాలరావు శంకరయ్య హెచ్చరిస్తూ బెదిరింపులకు పాల్పడినట్లు చెప్పారు. శేఖరయ్య గోపాల్ రావు హెచ్చరికలను ఒప్పుకొని వారం రోజుల్లో రూ 25 లక్షలు ఇస్తానని హామీ ఇచ్చినట్లు చెప్పారు. అనంతరం శేఖరయ్య బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్న క్రమంలో శేఖరయ్య వద్ద డబ్బులు తీసుకోవడానికి గోపాల్ రావు ద్విచక్ర వాహనంపై గురువారం వెళుతుండ పెట్రోలింగ్ చేస్తున్న పోలీసులకు అనుమానాస్పదంగా కనిపించాడు . ద్విచక్ర వాహనాన్ని అదుపులోకి తీసుకొని, గోపాల్ రావు ని అరెస్ట్ చేసి రిమాండ్ పంపినట్లు సీఐ మల్లేష్, ఎస్సై శ్రావణ్ కుమార్ లు తెలిపా రు.చెప్పి పేర్కొన్నారు.

# సింగరేణి కార్మికులతో సిరికొండ

*భూపాలపల్లి, జూలై 31, ప్రభాతవార్త*

భారత రాష్ట్ర సమితి వ్యవస్థాపక సభ్యులు, తెలంగాణ తొలి శాసన సభాపతి, శాసన మండలి ప్రతిపక్షనేత సిరికొండ మధుసూదనాచారి గురువారం పదవి విరమణ పొందిన కార్మికుల ఉత్సవాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రిటైర్డ్ కార్మికులను ఘనంగా సన్మానించారు.. ఈ సందర్భంగా భూపాలపల్లి ఏరియాలోని కేటీకే1, 5 ఇంక్లైన్ లో పర్యటిస్తున్న క్రమంలో ఎం ఎల్ సి మధుసూదనాచారిని కలుసుకున్న కార్మికులు



శాసన సభాపతిగా ఉన్నప్పుడు వారికి హెచ్ ఆర్ ఏ పెంచి ఇప్పించారని గుర్తుచేసుకున్నారు. ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనా చారి భూపాల పల్లి ఏరియాకు వచ్చా డని తెలుసుకున్న ఓసిపి కాంట్రాక్ట్ కార్మికులు మీ సేవలు సింగరేణి కార్మి కులకు కావాలని, మళ్ళీ మీరే రావాలని కోరారు.

# పదవి విరమణ కార్మికులకు సన్మానం

*భూపాలపల్లి, జూలై 31, ప్రభాతవార్త*



భూపాలపల్లి ఏరియాలోని కేటీకే 5 ఇంక్లైన్ గని ఆవరణంలో పదవి విరమణ పొందిన వెలగందుల శంకర్ వారి సహచరి కి ఏఐటీయూసీ ఆధ్వర్యంలో గుర్తింపు సంఘం ఫిట్ సెక్రెటరీ దోర్నాల తిరుపతి, అధ్యక్షతన ఏరియా సహాయ కార్యదర్శి ఎండి ఆసిఫ్ పాషా, పదవి విరమణ పొందుతున్న సీనియర్ మైనింగ్ సర్దార్ వెలగందుల శంకర్ వారి సతీమణి, అలాగే జనరల్ అసిస్టెంట్ ఆకుల కొమురయ్య సతీమణికి పూలదండలతో ఘనంగా శాలువ కప్పి సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా దోర్నాల తిరుపతి మాట్లాడుతూ సింగరేణి పరిరక్షణ కోసం ఇన్ని సంవత్సరాలు పనిచేసిన వీరు కుటుంబాలు నిండు నూరేళ్ల సుఖశాంతులతో ఐశ్వర్యాలతో వాళ్ల శేష జీవితం గడపాలని భగవంతుడు వీరికి తోడుగా ఉండాలని చల్లగా కాపాడాలని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వెలగందుల మల్లికార్జున్, పి నారాయణమూర్తి ఈ కుమారస్వామి, నాగేంద్రబాబు, వి రాజేందర్, కే తిరుపతిరెడ్డి, బుద్ధరపు రాయమల్లు, కొండపల్లి శ్రీనివాసరావు, ఎస్ తిరుపతి, తుమ్మలపల్లి శ్రీనివాస్, కృష్ణారెడ్డి, దామోదర చారి, జన్నరాజు, టి రమేష్, బి శ్రీనివాస్, ఎం రాజేందర్, సిహెచ్ తిరుపతిరెడ్డి ఎండి సర్వర్ మియా, బి వీరన్న,జి భీమేష్, సిహెచ్ రామచందర్, చందు,ప్రవీణ్ ,శ్రీధర్, వి రాజు, శ్రీకాంత్ రెడ్డి, అఖిల్ తదితరులు పాల్గొన్నారు

# ఉద్యోగ విరమణ కార్మికులకు సన్మానం

*భూపాలపల్లి, జూలై 31, ప్రభాతవార్త*



భూపాలపల్లి ఏరియాలోని వర్క్ షాప్ లో అసిస్టెంట్ సూపరిండెంట్ గా 37 సంవత్సరాలు వివిధ డిపార్ట్మెంట్లలో తన సేవలు అందించి, కంపెనీకి సేవ చేసి గురువారం పదవి విరమణ పొందుతున్న బొద్దుల వెంకటయ్య, అసిస్టెంట్ సూపర్డెంట్ గారికి.. భూపాలపల్లి సెక్రెటేరియల్ (క్లరికల్) స్టాఫ్, భూపాలపల్లి కమిటీ, సిక్కా ఆధ్వర్యంలో.. ఘనంగా సన్మానించి మెమొంటోను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సెక్రెటేరియల్ స్టాఫ్ భూపాలపల్లి నాయకులు , జనరల్ సెక్రటరీ భోగ రమేష్, కోశాధికారి ఆకుల శ్రీనివాస్, క్లరికల్ నాయకులు మహేష్, చంద్రయ్య, నామాని రానా ప్రతాప్, అందే కృష్ణ, బుడిగ వెంకటేశ్వర్లు, కళ్లే పెల్లి కృష్ణ స్వామి, సంజీవ్,శర్మ, సురేష్ బాబు, రామకృష్ణ, సిక్కా నాయకులు సోప్పరి రామచందర్, దాసరి సంజీవ్, గంగినేని సతీష్ తదితరులు పాల్గొన్నారు..

# గత ప్రభుత్వంలో ఒక్క రేషన్‌కార్డు ఇవ్వలేదు

**-ఎమ్మెల్యే కోరం కనకయ్య**

*బయ్యారం,జూలై31,(ప్రభాతవార్త):*
గత బిఆర్ఎస్ ప్రభుత్వం పదేండ్ల పాలనలో ఒక్క రేషన్‌కార్డు కూడా ఇవ్వలేదని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య మండిపడ్డారు. గురువారం బయ్యారం మండలకేంద్రంలోని కొదండరాం ఫంక్షన్ హాల్లో మండల తహశీల్దారు నాగరాజు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో అర్హులైన లబ్దిదారులకు నూతన రేషన్‌కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మండలంలో 26రేషన్ షాపుల పరిధిలో 647మందికి రేషన్‌కార్డులు పంపిణీ చేసినట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం గత



ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నింటిని దశలవారిగా అమలు చేస్తూ వస్తున్నదన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి నిరుపేదకు ఇండ్లు వస్తాయని, రాని వారు ఎవరు అదైర్య పడొద్దని మరో మూడు సంవత్సరాల కాలంలో అర్హులందరికి ఇండ్లు ఇచ్చి తీరుతామన్నారు. అనంతరం సీఎం సహాయనిధి కింద మంజూరైన చెక్కులను లబ్దిదారులకు అందజేశారు. అదేవిధంగా పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించి దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో మూల మధుకర్‌రెడ్డి, తిరుమల ప్రభాకర్‌రెడ్డి, తమ్మిశెట్టి వెంకటపతి, సుధాకర్‌రెడ్డి, సీతారాంరెడ్డి, శ్రీనివాస్, నాగేశ్వర్‌రావు, వెంకటేశ్వర్లు, సోమేష్, ఆర్.ఐలు ఉపేందర్, సందీప్, జూనియర్ అసిస్టెంట్ వెంకన్న, లక్ష్మి నారాయణ, రికార్డు అసిస్టెంట్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## నిబద్ధత కలిగిన కమ్యూనిస్టు కార్యకర్త కామ్రేడ్ లింగన్న

*బయ్యారం,జూలై31,(ప్రభాతవార్త):*



విప్లవోద్యమంలో నిబద్ధత కలిగిన కమ్యూనిస్టు కార్యకర్తగా కామ్రేడ్ లింగన్న పనిచేశారని సీపీఐ ఎం.ఎల్ న్యూడెమోక్రసి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వేములపల్లి వెంకట్రామయ్య అన్నారు. పార్టీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య అధ్యక్షతన జరిగిన లింగన్న 6వ వర్ధంతి సభలో వారు పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వెంకట్రామయ్య మాట్లాడుతూ లింగన్న తన 20వ ఏట పార్టీలో చేరి పూర్తి కాలం కార్యకర్తగా పనిచేశారని, కొద్దిరోజుల్లోనే ప్రతిఘటన దళాల్లో చేరాడని, తన క్రమశిక్షణ, దృఢదీక్షతో క్రమక్రమంగా ఎదిగి రాష్ట్రస్థాయి నాయకుడిగా ఎదిగాడని అన్నారు. నాడు పోడురైతులను ఏకం చేసి వాటి రక్షణ కోసం బలమైన ఉద్యమాన్ని నిర్మించడానికి ఆహర్నిశలు కృషిచేశాడన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాడడమే లింగన్నకు ఇచ్చే నిజమైన నివాళి అన్నారు. ఈ సంతాప సభలో జెవి చలపతిరావు, గోవర్ధన్, మండల వెంకన్న, మొకాళ్ల మురళీకృష్ణ, బండారి ఐలయ్య, నందగిరి వెంకటేశ్వర్లు, సత్యనారాయణ, పద్మ, పుల్లన్న, లింగ్య, సక్రు, శ్రీశైలం, దేవేందర్, శ్రీధర్, వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

## పనిగంటల పెంపుతో కార్మికులపై అధనపు బారం

*మహబూబాబాద్ అగ్రికల్చర్,జూలై31,(ప్రభాతవార్త):*




రాష్ట్ర ప్రభుత్వం అదనంగా రెండు గంటల పని పెంపు చేపట్టడం రాజ్యాంగ వ్యతిరేకమని ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా మహబూబాబాద్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కొత్తపల్లి రవి, బిళ్లకంటి సూర్యంలు అన్నారు. టియుసిఐ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ నుండి ఫారెస్ట్ ఆఫీస్ మీదుగా నెహ్రూ సెంటర్ నుండి తహశీల్దారు కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 282జీవో విడుదల చేస్తూ రాష్ట్రంలోని 60లక్షల మంది కార్మికులను పారిశ్రామిక పెట్టుబడిదారి వర్గం దోచుకోవడానికి పనిగంటలు పెంచిందని ఇది రాజ్యాంగానికి వ్యతిరేకం అన్నారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం నాలుగు లేబర్‌కోడ్‌ల అమలు, రాష్ట్రంలో ప్రజాపాలన అంటూనే రేవంత్‌రెడ్డి ప్రభుత్వం కార్మికవర్గంపై బారాన్ని మోపడం ద్వంద నీతిని తెలియజేస్తుందన్నారు. దీనిపై కార్మికవర్గం ఐక్యంగా సమరశీల పోరాటాలు నిర్వహించాలని అన్నారు. అనంతరం డిపిఆర్‌వోకు, లేబర్ అధికారికి సంబంధిత వినతిపత్రాన్ని అందజేశారు. వెంకన్న, రాంలాల్, బిక్కు, శ్రీరాం పుల్లయ్య, లక్ష్మయ్య, వీరన్న, సత్యం పాల్గొన్నారు.

## డాక్టర్ వెంకట్రాములు పదవీవిరమణ

*మహబూబాబాద్ టౌన్,జూలై31,(ప్రభాతవార్త):*



మహబూబాబాద్ జిల్లాకేంద్రానికి చెందిన డాక్టర్ వెంకట్రాములు-సునిత గురువారం స్థానిక ఆర్.సి కన్వెన్షన్‌లో పదవీ విరమణ మహోత్సవాన్ని ఏర్పాటు చేయగా ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు, మాజీ ఎమ్మెల్సీ సత్యవతిరాథోడ్ హాజరై వారిని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్బంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ అంకితభావంతో విధులు నిర్వహించేవారని, ఎంతో మంది నిరుపేదలకు వైద్య సేవలు అందించారని కొనియాడారు. వైద్యరంలో మంచి పెరుప్రఖ్యాతలు సంపాదించారని, ప్రభుత్వ ఉద్యోగులకు పదవీ విరమణ తప్పనిసరి అని అన్నారు. డాక్టర్ కళావతిబాయి, డాక్టర్ నెహ్రూ, డాక్టర్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి, మార్నేని వెంకన్న, డాక్టర్ వెంకట్, సూర్నపు సోమయ్య, జిన్నారెడ్డి వెంకటేశ్వర్లు, జెర్రిపోతుల వెంకన్నగౌడ్, కొండపల్లి కరుణాకర్‌రెడ్డి, మంగళంపల్లి కన్న తదితరులు ఉన్నారు.

## భూకబ్జాదారుల నుండి నా భూమిని ఇప్పించండి

**-ధర్నాకు సిద్ధమవుతున్న 93ఏళ్ల వృద్ధుడు యూసుఫ్ అలీఖాన్**

*మహబూబాబాద్ టౌన్,జూలై31,(ప్రభాతవార్త):*



భూ కబ్జాదారుల నుండి తన భూమిని ఇప్పించాలంటూ 93ఏళ్ల కురువృద్దుడు యూసుఫ్ అలీఖాన్ ప్రభుత్వాన్ని కోరుతున్నాడు. గురువారం ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటి పరిధిలోని అంబేద్కర్ కాలనీ వెనుక ఉన్న 448సర్వే నెంబర్ భూమిలో పక్కనే ఉన్న 447 సర్వే నెంబర్ గల వ్యక్తులు డాక్యుమెంట్లు తయారుచేసుకొని ప్లాట్లు చేసి విక్రయించుకున్నారని, ఈ నెల 12న ప్రభుత్వ సర్వేయర్ ద్వారా సర్వే చేయగా ఆ భూమి తమదేనని తేలడంతో అక్కడ రాళ్లు పాతుకున్నామన్నారు. భూకబ్జాదారుల బెదిరంపులకు భయపడి ఈ నెల 20న భూమిని అక్రమంగా అమ్ముకున్నారని, ఇట్టి విషయమై టౌన్ పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేశామన్నారు. పోలీసులు చర్యలు తీసుకోకపోవడంతో వారు మరింతగా రెచ్చిపోయి హద్దురాళ్లను తొలగించారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే తన భూమి తనకు ఇప్పించాలని లేనియెడల తహశీల్దారు కార్యాలయం ఎదుట ధర్నాకు దిగుతామని అన్నారు. ఆయన వెంట తెలంగాణ ముస్లింసంఘాల జెఏసి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ అహ్మద్‌ఖాన్ ఉన్నారు.

## తీజ్ పండుగ పాట విడుదల

*మహబూబాబాద్ టౌన్,జూలై31,(ప్రభాతవార్త):*
సేవాలాల్ సేన ఆధ్వర్యంలో కళాకారుల సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్ నాయక్ రచించి పాడిన తీజ్ పండుగ పాటను గురువారం స్థానిక కార్తీక్ హాస్పిటల్‌లో ప్రముఖ వైద్యులు డాక్టర్ బానోత్ నెహ్రూరాథోడ్, సేవాలాల్ సేన రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ సేవాలాల్ వెంకన్ననాయక్‌ల చేతుల మీదుగా విడుదల చేశారు. కనుమరుగవుతున్న బంజారా సంస్కృతి సాంప్రదాయాలను, పండుగలను కాపాడాలనే ఉద్దేశ్యంతో ఇలాంటి పాటను రచించినట్లు దేవేందర్‌నాయక్ తెలిపారు. బంజారా పెద్దల సహకారం ఉంటే మరెన్నో పాటలను ముందుకు తీసుకొస్తానన్నారు. అనంతరం తీజ్ పండుగ సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుతున్న డాక్టర్ నెహ్రూరాథోడ్, సేవాలాల్ వెంకన్న, గాయకుడు దేవేందర్‌నాయక్‌ను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వీరన్ననాయక్, మాలోతు సురేష్‌నాయక్, బాలునాయక్, రాంబాబునాయక్, స్రవంతినాయక్, మల్సుర్‌నాయక్, రామకృష్ణనాయక్, సురేందర్‌నాయక్, అర్జున్‌చౌహాన్, దామునాయక్, మల్సుర్‌నాయక్, బాబురావు, సూర్యనాయక్, సుమన్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.



## కష్టపడి చదివితే ఎంతటి గమ్యాన్ని అయినా చేరుకోవచ్చు

**-జాతీయ ఎస్సి,ఎస్టీ కమిషన్ సభ్యులు హుస్సేన్‌నాయక్**

*మహబూబాబాద్ టౌన్,జూలై31,(ప్రభాతవార్త):*
విద్యార్థులు కష్టపడి చదివితే ఎంతటి గమ్యాన్ని అయినా చేరుకోవచ్చని జాతీయ ఎస్సి, ఎస్టి కమిషన్ సభ్యులు జాటోతు హుస్సేన్‌నాయక్ అన్నారు. ఇటీవల జరిగిన స్పేస్ సెటిల్మెంట్ కాంటెస్ట్‌లో రిలేటివిస్టిక్ ఆస్త్రానమి అనే అంశంపై పరిశోధన చేసి ప్రాజెక్టును సమర్పించిన శ్రీచైతన్య స్కూల్ విద్యార్థులకు జాతీయస్థాయిలో ద్వితీయ బహుమతి లభించడంతో గురువారం హుస్సేన్‌నాయక్ వారిని అభినందించారు. క్రమశిక్షణతో నేర్చుకున్న విద్యాబుద్దులు దేశాభివృద్ధికి ఉపయోగించాలన్నారు. శ్రీచైతన్య విద్యాసంస్థల చైర్మన్ శ్రీధర్, డైరెక్టర్ శ్రీ విద్య, ఏజీఎం చేతన్, రాష్ట్ర అకాడమిక్ కోఆర్డినేటర్ జయరాజు, జోనల్ అకాడమిక్ కోఆర్డినేటర్‌లు కృష్ణారావు, పార్వతి, గౌతమిలు విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ మదార్, వైస్‌ప్రిన్సిపల్ శ్రీలక్ష్మి, డీన్ నరేష్, నాసా ఇంచార్జ్ కాశీ విశ్వనాథ్, మల్లేశం, ప్రవల్లిక, షాహనాజ్, మురళి, సుధాకర్, యాకయ్య, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.



# విద్యాశాఖ మంత్రిని నియమించాలని సీఎం దిష్టిబొమ్మ దహనం

ఎడ్యుకేషన్ కేయూ, జూలై 31 ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థుల సమస్యలు పరిష్కరించడంలో సీఎం రేవంత్‌రెడ్డి విఫలమయ్యారని ఏబీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మందనరేష్ అన్నారు. గురువారం కాకతీయ యూనివర్సిటీ మొదటి గేట్‌ముందు ఏబీఎస్ఎఫ్ ఆధ్వర్యంలో సీఎం దిష్టి బొమ్మను దహనం చేయడానికి వెళ్తున్న ఏబీఎస్ఎఫ్ నాయకులను కెయూ సీఐ రవికుమార్ అడ్డుకున్నారు. అనంతరం ఏబీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మంద నరేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యార్థి తల్లిదండ్రుల ఓట్లతో కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో అధికారంలోకి రావడంతో వచ్చాక రాష్ట్రానికి రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యి పూర్తిగా విద్యార్థుల అన్యాయం చేయడం జరుగుతుందనీ మంద నరేష్ ఆవేదన వ్యక్తంచేశారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో విద్యాశాఖకి మంత్రినీ కేటాయించకపోవడం చాలా బాధాకరమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అన్నిశాఖలకి మంత్రిలను నియమించకొని కేవలం ఒక్క విద్యాశాఖకి మాత్రమే మంత్రినీ నియామంచకపోవడంతో సీఎం రేవంత్‌రెడ్డి విద్యార్థులపక్షాన లేడని తేలిపోయిందనీ మంద నరేష్ అన్నారు. ప్రభుత్వం నుండి విద్యార్థులకు రావాల్సిన ఫీజు రియంబర్స్మెంట్స్ నీ ప్రభుత్వం విడుదల చేయకపోవడంతో విద్యార్థులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని, ప్రైవేట్ విద్యాసంస్థలలో విద్యార్థులు చదువులు పూర్తిచేసుకొని పై చదువులకు వెళ్లాలంటే ప్రైవేట్ యాజమాన్యాలు ప్రభుత్వం ఫీజు రియాంబర్స్మెంట్ విడుదల చేయలేదు కాబట్టి విద్యార్థులే ఫీజులు కట్టాలని ప్రైవేట్ యాజమాన్యాలు విద్యార్థుల ఇబ్బందులకు గురిచేస్తున్నారని అన్నారు. అదేవిధంగా గురుకులాలో చదువుకుంటున్న విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టకపోవడంతో విద్యార్థులకు ఫుడ్ పాయిజాన్ అవ్వడంతో కొంతమంది విద్యార్థులు సైతం ప్రాణాలను కోల్పోతున్న కానీ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించకపోవడం చాలా సిగ్గు చెటని మంద నరేష్ అన్నారు జిల్లాలో ఉన్న ప్రభుత్వ విద్యాసంస్థలను బోలోపేతం చేయడంలో ప్రభుత్వం విఫలంఅయ్యింది అదేవిధంగా



జిల్లాలో ప్రైవేట్ యాజమాన్యాలు విచ్చలవిడిగా విద్యార్థుల తల్లిదండ్రులనుండి అధిక మొత్తంలో ఫీజుల దోపిడీ చేస్తున్న కానీ రాష్ట్ర ప్రభుత్వం మరియు విద్యాశాఖ అధికారులు ప్రజా ప్రతినిధులు స్పందించకపోవడం చాలా బాధాకరం అని అన్నారు. జిల్లాలో ప్రైవేట్ యాజమాన్యాలు పరిమిషన్ ఒక్క దగ్గర తీసుకొని విచ్చలవిడిగా బ్రాంచిలు ఓపెన్ చేసుకొని అధిక ఫీజులను వసూలు చేస్తున్న కానీ విద్యా శాఖ అధికారులు స్పందించకపోవడం చాలా బాధాకరమని తక్షణమే రాష్ట్ర ముఖ్యమంత్రి స్పందించి విద్యార్థులకు న్యాయం చేయాలనీ రాష్ట్రనికి విద్యాశాఖకి మంత్రినీ నియమించాకపోతే అన్నారు విద్యార్థులను కూడగట్టుకొని జిల్లాలో ఏబీఎస్ఎఫ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా నిరసన దీక్ష నీ చేపడుతాం అని మంద నరేష్ హెచ్చరించారు ఈ సమావేశంలో ఏబీఎస్ఎఫ్ నాయకులు విజయ్, నందు, విష్ణు, పీటర్, శ్రీకాంత్, పవన్, అరవింద్, నవీన్, తరుణ్, గణేష్, వంశీ, గోవింద్, సమ్మయ్య, సూర్య, సాయి తదితరులు పాల్గొన్నారు.

# ఇన్చార్జి ఫైనాన్స్ ఆఫీసర్‌గా డాక్టర్ మహమ్మద్ హబీబుద్దీన్

ఎడ్యుకేషన్ కేయూ, జూలై 31 ప్రభాతవార్త :



కాకతీయ యూనివర్సిటీ నూతన ఇంచార్జ్ ఫైనాన్సు ఆఫీసర్‌గా డిప్యూటీ రిజిస్ట్రార్ డాక్టర్ మహమ్మద్ హబీబుద్దీన్‌ను వైస్ ఛాన్సలర్ ఆచార్య కే.ప్రతాప్‌రెడ్డి ఆదేశాల మేరకు రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం గురువారం సాయంత్రం ఉత్తర్వులు జారి చేశారు. డాక్టర్ హబీబుద్దీన్ విశ్వవిద్యాలయంలో 1988వ సంవత్సరంలో ప్రవేశించారని, 1992 లో క్లర్క్ కం టైపిస్ట్ గా, 1999సంవత్సరంలో సీనియర్ అసిస్టెంట్‌గా, 2012లో సూపరింటెండెంట్‌గా, 2016లో సహాయ రిజిస్ట్రార్‌గా, 2025జూలై లో డిప్యూటీ రిజిస్ట్రార్ గా పదోన్నతి పొందారు. సోషియాలజీ విభాగంలో డాక్టరేట్ పొందారు. వలు విభాగాలలో, కార్యాలయాలలో వివిధ హోదాలలో పనిచేశారని, ఆగష్టు 1వ తేదిన ప్రస్తుత రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం నుంచి బాధ్యతలు స్వీకరిస్తారని తెలిపారు. ఈసందర్భంగా పలువురు బోధన, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు డాక్టర్ మహమ్మద్ హబీబుద్దీన్‌ను అభినందించారు.

# ఉద్యోగ విరమణ తర్వాత కుటుంబమే ప్రథమ ప్రాధాన్యత

ఎడ్యుకేషన్ కేయూ, జూలై 31 ప్రభాతవార్త :



ఉద్యోగ విరమణ తరువాత కుటుంబమే ప్రథమ ప్రాధాన్యత" అని కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్‌రెడ్డి అన్నారు. విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం అధ్యక్షతన, విశ్వవిద్యాలయ సెనెట్‌హాల్‌లో గురువారం సాయంత్రం నిర్వహించిన ఉద్యోగుల ఉద్యోగ విరమణ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని ఉద్యోగ విరమణ చేస్తున్న ఉద్యోగులు, బోధనా, బోధనేతర సిబ్బంది, బంధువులు, మిత్రులను ఉద్దేశించి ప్రసంగించారు, 3 దశాబ్దాల పైన విశ్వవిద్యాలయ సేవలు అందరికి ఆదర్శం అన్నారు. వారిస్ఫూర్తిని మిగితా ఉద్యోగులు కొనసాగించాలి అన్నారు. వారి క్రమశిక్షణ, సమయపాలన, కష్టపడే తత్వం, నిబద్ధత అందరు అలవర్చుకోవాలి అన్నారు. ఉద్యోగమే ప్రథమ ప్రాధాన్యత, ఇతర విషయాలు తుది ప్రాధాన్యత అన్నారు. ఈ సందర్భంగా సహాయ రిజిస్ట్రార్ జి.సరళాదేవి, టెక్నీషియన్ టి. నరసింగరావు, డ్రైవర్, లఖావత్ యాదగిరి, బుక్ కీపర్ కమల లను శాలువా, జ్ఞాపిక, బోకే తో సన్మానించారు, బోధనా, బోధనేతర ఉద్యోగులు, ఉద్యోగ సంఘ బాధ్యులు పాల్గొన్నారు. ప్రజా సంబంధాల అధికారి డాక్టర్ పృథ్వీరాజ్ వల్లాల సంయోజకులుగా వ్యవహరించారు.

# దేశ రక్షణకు పునాదిరాళ్లుగా క్యాడెట్స్

## - శిక్షణ ద్వారా ఎంతోనైపుణ్యం పొందారు

ఎడ్యుకేషన్ కేయూ, జూలై 31 ప్రభాతవార్త : కాకతీయ విశ్వవిద్యాలయం ఇండోర్ స్టేడియంలో ఎన్సిసి పదవ తెలంగాణ బెటాలియన్ వరంగల్ గ్రూప్ ఆధ్వర్యంలో పది రోజుల క్యాంపులో భాగంగా 8వ రోజు క్యాంప్ కమాండెంట్ కల్నల్ ఎస్ఎస్ రామదురై అధ్యక్షతన జరిగిన సంస్కృతిక కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గురువారం వరంగల్ గ్రూప్ కమాండర్ కల్నల్ సచిన్ అన్నారావ్ నిమ్బాల్కర్ మీర్ చక్ర ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. 8రోజుల క్యాంపు కార్యక్రమాలను క్యాంప్ కమాండెంట్ రామదురై మాట్లాడుతూ ఎన్సిసి క్యాడెట్స్ 24 జూలై నుండి ఆగస్టు రెండో తేదీ వరకు కొనసాగుతున్న అన్యువల్ ట్రైనింగ్ క్యాంప్ 6ద్వారా ఎంతో నైపుణ్యాన్ని పొందారు అని క్రమశిక్షణకు మారుపేరైన ఎన్సిసి ఇతర విద్యార్థులకు ఒక ఆదర్శమని, కెడెట్ జీవితంలో ఉన్నత శిఖరాలు చేరుకోవడానికి ఎన్సిసి ఎంతో ఉపయోగపడుతుందని క్రమశిక్షణ కలిగిన క్యాడెట్స్ ,దేశభక్తితో, దేశ సేవ కోసం భారత ఆర్మీలో ప్రవేశించాలని ఇలాంటి క్రమశిక్షణ కలిగిన క్యాడెట్స్ దేశ రక్షణకు పునాదిరాళ్లుగా ఉంటారని క్యాంప్ కమాండెంట్ తెలిపారు. క్యాడె ట్స్ యొక్క డ్రిల్లు ,సంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ ఆకర్షించాయి సమైక్యభావం స్ఫూర్తి ఎన్సిసి ద్వారా మాత్రమే సాధ్యమైతుందని, దేశ సమైక్యతకు, సమగ్రతకు ఎన్సిసి క్యాడె ట్స్ ఇతరులకు ఆదర్శంగా ఉండాలని. దేశ రక్షణలో సైన్యానికి సెకండ్ లైన్‌గా ఎన్సిసి ఉంటుందని ఎన్సిసిలో ప్రవేశాలు పొందారు అంటేనే దేశ రక్షణలో భాగస్వాములు అయినట్టు అని, మంచి పౌరులుగా దేశ అవసరాల కోసం సిద్ధమైన అయినారని రామదురై తెలిపారు. ఈ 10రోజుల క్యాంపులో భాగంగా 8రోజులు జరిగిన శిక్షణ కార్యక్రమాలను తిలకించి అభినందించాడు. అతిథులు ఆనందపడారు. క్యాబెట్స్‌చే బతుకమ్మ, క్లాసికల్, తెలంగాణ డప్పు సప్పుడు, తెలంగాణ జానపద నృత్యాలు అందరిని ఆకర్షించాయి. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ బోర్డ్ చైర్మన్ ప్రొఫెసర్ వెంకయ్య, క్యాంపు అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ లెఫ్టెంట్ కల్నల్ రవి సునారే, ఎన్సిసి తివిటీ లు, ట్రైనింగ్ ఇన్స్ట్రక్టర్స్, వరంగల్, ఖమ్మం అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.






# ఆలయాలు ఆధ్యాత్మితకు నిలయాలు ఎమ్మెల్యే డా.మురళీనాయక్

## ప్రతి ఒక్కరు దైవభక్తి పెంపొందించుకోవాలి

నెల్లికుదురు,జులై 31, ప్రభాతవార్త



ఆలయాలు ఆధ్యాత్మికతకు నిలయాలని,దేవుని సన్నిధిలో ప్రశాంతత లబిస్తుందని,ప్రతి ఒక్కరు దైవ భక్తిని పెంపొందించుకోవాలని స్థానిక ఎమ్మెల్యే డా.మురళీనాయక్ అన్నారు.గురువారం మండల కేంద్రంలోని శ్రీరామలింగేశ్వరస్వామి ఆలయంలో ధ్వజస్థంభం ప్రతిష్ఠ జరుగగా,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై స్వామివారిని దర్శించుకుని స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి,ఆలయ అభివృద్ధి పనులను పరిశీలించి,ఆలయ అభివృద్ధికి కృషిచేసిన వారిని అభినందించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ....నేటి ప్రజల దినచర్యలో భాగంగా ప్రజలు ఉరుకుల పరుగుల జీవితం గడుపుతున్నారమని,మనిషికి పనులు చేసుకోవడంతోపాటు ప్రశాంతత అవసరమని,ప్రశాంతత కేవలం దేవాలయాల్లో దేవుని సన్నిదిలో మాత్రమే లభిస్తుందని.మనిషి ఎంత ప్రశాంతగా టెన్షలు లేకుండా ఉంటారో అంత ఆరోగ్యకరమైన జీవనం ఉంటుందన్నారు.ఆలయ అభివృద్ధికి తమవంతుగా రూ.5లక్షలు అందచేస్తామన్నారు.అనంతరం నెల్లికుదురు మండల కేంద్రానికి చెందిన పార్టీ నాయకులు ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా,మండల నాయకులు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ప్లీడర్ బొట్ల సుధాకర్ ను సన్మానించిన పలువురు నాయకులు

రేగొండ జూలై 31 ప్రభాతవార్త :



మండల కేంద్రానికి చెందిన బొట్ల సుధాకర్ జిల్లా కోర్టు ప్రభుత్వ న్యాయవాదిగా (జి.పి ) గా నియమితులైన సందర్భంగా రేగొండ అంబేడ్కర్ విగ్రహ కమిటీ చైర్మన్ కోలేపాక బిక్షపతి ఆధ్వర్యంలో వారి స్వగృహంలో కలిసి శాలువాతో సన్మానించి తెలిపారు. ఈ సందర్భంగా బిక్షపతి మాట్లాడుతూ చిన్నప్పటి నుంచి ఎంతో కష్టపడి చదివి ఈరోజు ఈ స్థాయికి చేరుకున్నారంటే చాలా సంతోషకరమైన విషయమని, ఈనాటి యువతకు మార్గదర్శకులని, దళిత జాతి గర్వపడే విధంగా ఉన్నతమైన స్థాయికి చేరుకున్నాడని, ఇలాంటి బాధ్యతలు మరెన్నో చేయాలని అన్నారు. పరకాల కోర్టులో అనేక క్రిమినల్ సివిల్ కేసులలో ప్రావీణ్యం పొంది ఈరోజు జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రభుత్వ న్యాయవాదిగా పదవి బాధ్యతలు రావడం వలన గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని వారు అన్నారు. అదేవిధంగా (జి.పి)కావడానికి సహకరించిన భూపాలపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే గౌరవ గండ్ర సత్యనారాయణ గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇందుకు సహకరించిన న్యాయవాదులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ అంబేడ్కర్ యువజన సంఘం అధ్యక్షుడు మైస వీరస్వామి, లీలిశీలి రాష్ట్ర నాయకులు మైస రమేష్, గడ్డం సుధాకర్, మైస బాబు, పిఎసిఎస్ వైస్ చైర్మన్ సామల పాపిరెడ్డి, టీఆర్ఎస్ సీనియర్ నాయకులు హింగే మహేందర్ జీ, టీఆర్ఎస్ నాయకులు గుర్రాల సుమన్ రెడ్డి, టీఆర్ఎస్ యూత్ నాయకులు గజ్జెల రామకృష్ణ, మైస విరజ్, మైస రాజశేఖర్, మైస విజయ్, మైస పృధ్వీరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# పంటలను పరిశీలించిన జిల్లా వ్యవసాయాధికారి

*గూడూరు, జూలై 31, ప్రభాతవార్త*

మండలంలోని అప్పరాజుపల్లి, గోవిందాపురం గ్రామాలలోని పంట క్షేత్రాలను ఇంచార్జి జిల్లా వ్యవసాయాధికారి అజ్మీర శ్రీనివాస్ గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయా పంటల సాగు తీరును పరిశీలించి రైతులకు పలు సూచనలు చేసారు. వరి నాటు వేసిన తర్వాత ప్రతి రెండు మీటర్లకు ఒక కాలిబాట తీయాలని దాని వల్ల గాలి వెలుతురు బాగా ప్రసరించి సుడి దోమ ఉధృతిని తగ్గించే అవకాశముంటుందని సూచించారు. అదేవిధంగా పంటకు ఎరువులు, పురుగుమందులు వేయడానికి కూడా రైతులకు సులువుగా ఉంటుందని తెలిపారు. ముంపునకు గురైన పొలాలకు సల్ఫైడ్ దష్ప్రభావం ఆశించే పరిస్థితి ఉన్నందున పంటలో మొక్క వేర్లకు తగినంత గాలి తగిలేవిధంగా పొలంలో ఉన్న మురికి నీటిని తొలిగించాలని అన్నారు. పొలాన్ని సన్నని నెర్రలు వచ్చే విధంగా ఆరనిచ్చి ఆ తర్వాత మళ్లీ



నీరు అందించాలని సూచించారు. మొక్కజొన్న శాఖీయదశలో ఎక్కువ నీటిని తట్టుకునే పరిస్థితి ఉండనందున నిల్వ ఉన్న నీటిని వెంటనే తొలిగించాలని లేకుంటే మొక్కలు పసుపు రంగులోకి మారే ప్రమాదం ఉందని తెలిపారు. కత్తెర పురుగు నివారణకు ముందు జాగ్రత్త చర్యగా మక్కజొన్న విత్తిన 14 రోజులకు వేపనూనెను పిచికారి చేయాలన్నారు. ఆయన వెంట మండల వ్యవసాయాధికారి అబ్దుల్‌మాలిక్, ఎఇఓ మనోజ్ పాల్గొన్నారు.

## గుండాల మండలాన్ని సస్యశ్యామలంగా తీర్చిదిద్దుతాం

### నవాబుపేట రిజర్వాయర్‌లోకి నీటిని వదిలిన ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

*గుండాల, జూలై 31 ప్రభాతవార్త*



నిండు వర్షాకాలంలో నీళ్లు లేక బీడు భూములుగా మారిన వ్యవసాయ భూములకు ప్రాణం పోసేందుకు కృతనిశ్చయంతో ముందుకు సాగుతున్నామని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య అన్నారు. గురువారం ఆయన నవాబుపేట రిజర్వాయర్‌లోకి నీటిని అందించే దేవాదుల ఎత్తిపోతల ప్రాజెక్టు ద్వారా వచ్చే సాగునీటి జలాలను కుందారం వద్ద గేటు తిప్పి వదిలారు. నిండు వర్షాకాలంలో వరుణ దేవుడు కరుణించక నారుమళ్లు ఎండిపోతూన్నయని పలువురు రైతులు బుధవారం గుండాల పర్యటకు వచ్చిన ప్రభుత్వ విప్ ముందు తమ ఆవేధనను వెలుబుచ్చారు. దీనికి స్పందించిన బీర్ల అయిలయ్య సమస్యను రాష్ట్ర ఇరిగేషన్ శాఖా మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. నవాబుపేట రిజర్వాయర్‌ను తక్షణమే నింపేలా జలాలను విడుదల చేసి గుండాల మండలానికి తాగునీటిని అందించాలని సంబంధిత ఇరిగేషన్ శాఖ అధికారులను ఆదేశించారు. మంత్రి ఆదేశాల మేరకు నవాబుపేట రిజర్వాయర్‌కు దేవాదుల ప్రాజెక్టు నుంచి నీటిని విడుదల చేయడంతో గురువారం ఎమ్మెల్యే గేట్లు తిప్పి రిజర్వాయర్‌లోకి జలాలను వదిలారు. వారం రోజుల్లోపు రిజర్వాయర్ నిండే అవకాశం ఉన్నాయని, త్వరలోనే గుండాల మండలానికి నీటిని విడుదల చేసి మండల పరిధిలోని ప్రతి గొలుసుకట్టు చెరువును నింపుతామని ఆన్నదాతలకు ఆయన భరోసా ఇచ్చారు. తాగు, సాగునీటి వనరులను రప్పించి ఆలేరు నియోజవకర్గంను సస్యశ్యామలంగా తీర్చిదిద్దడం జరుగుతుందన్నారు. అసంపూర్తిగా వదిలేసిన దేవాదుల కాలువ నిర్మాణ పనులను త్వరలోనే పూర్తి చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చొరవతో జిల్లా మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్, ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డిల సహకారంతో తాగునీరు లేక ఎడారులుగా మారిన ఆలేరు నియొజవకర్గ ప్రజలకు తాగునీరు అందించేందుకు ప్రణాళిక బద్ధంగా ముందుకు పోతున్నామన్నారు. నిండు వేసవిలో సైతం దందమళ్ల రిజర్వాయర్ నుంచి బిక్కేరు వాగులోకి జలాలను వదిలి అన్నదాతలను ఆదుకోవడం జరిగిందన్నారు. పార్టీల తారతమ్యం లేకుండా సంక్షేమ అభివృద్ధి పనులను నియోజవకర్గంలో అమలు చేయడం జరుగుతుందని, ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. వెనుకబడిన ఆలేరు నియొజవకర్గంను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలన్న లక్ష్యంతో ముందుకు పోతున్నామన్నారు. దేవాదుల ఎత్తిపోతల పథకం నుంచి నవాబుపేట రిజర్వాయర్‌కు వచ్చే నీటి సామర్థ్యంను పెంచాలని సంబంధిత అధికారులను కోరగా, సంబంధిత అధికారులు సానుకూలంగా స్పందించారు.

## చిర్ర సాయిలు గౌడ్ కి నివాళులర్పించిన టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామారావు గౌడ్

*జులై 31, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :*



హన్మకొండ జిల్లా గోపా అధ్యక్షులు, కే యు. ఈసీ మెంబెర్ డా. చిర్ర రాజు గౌడ్ తండ్రి కీర్తిశేషులు. చిర్ర సాయిలు గౌడ్ చిత్రాపటానికి జై గౌడ్ జాతీయ అధ్యక్షులు,టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా,,వట్టికూటి రామారావు గౌ డ్ ముచర్ల గ్రామం లో పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బొనగాని యాదగిరి గౌడ్,జై గౌడ్ ఉద్యమం రాష్ట్ర అధ్యక్షులు గంద్రాతి నారాయణ గౌడ్, జై గౌడ్ ఉద్యమం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు మార్క రవి గౌడ్,గౌడ జన హక్కుల పోరాట సమితి మోకు దెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్, గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పులిమోహన్ గౌడ్, ,జై గౌడ్ ఉద్యమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సొల్తీ కిరణ్ గౌడ్, జై గౌడ్ నాయకులు చిర్ర రాజేష్ గౌడ్, బండి రాకేష్ గౌడ్, బొల్లికొండ వినోద్ గౌడ్ లు పాల్గొని కీర్తిశేషులు చిర్ర సాయిలుగౌడ్ కు నివాళులు అర్పించారు.

## రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

### సిబ్బంది పనితీరు పట్ల సంతృప్తి

*గుండాల ,జులై 31 తర్వాత వార్త :*

ప్రభుత్వ ఆసుపత్రిలో వచ్చే పేషెంట్లకు మెరుగైన వైద్యం అందించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. గుండాల మండల కేంద్రంలోని పి.హెచ్.సి ను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వైద్య సిబ్బంది అంతా విధులకు వచ్చారా అని ఆరా తీశారు. సమయపాలన పాటించాలన్నారు . వైద్యాధికారులు అందుబాటులో ఉండి పేషెంట్లకు సరైన సమయంలో చికిత్స అందించాలన్నారు. రోజు ఓపి కి ఎంత మంది పేషెంట్లు వస్తున్నారని,ఆస్పత్రిలోని ఇన్ పేషెంట్, ఔట్ పేషెంట్ వివరాలను డాక్టర్ ను అడిగి తెలుసుకున్నారు.ఆసుపత్రి లో ప్రతి నెల ఎన్ని డెలివరీలు జరుగుతున్నాయని అడిగి తెలుసుకున్నారు. జులై మాసంలో ఎన్ని డెలివరీలు అయ్యాయని అడిగి తెలుసుకొని, ప్రసవాల సంఖ్య పెరగాలని అన్నారు.ఆసుపత్రి కి వచ్చిన రోగులకు మెడిసిన్ అందుబాటులో ఉంచుకోవాలన్నారు. మందుల కొరత లేకుండా చూడాలన్నారు మాత, శిశు మరణాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అందుతున్న వైద్య సేవల గురించి ఆరా తీశారు. సిబ్బంది పనితీరు పట్ల జిల్లా కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేయడం అందుబాటు మరింత సమర్థవంతంగా విధులు నిర్వహించాలని సిబ్బందికి సూచించారు .సబ్ సెంటర్లకు భవనాల కొరత ఉందని , కొన్ని భవన నిర్మాణాలు మధ్యలోనే ఆగిపోయాయని స్థానిక వైద్యాధికారి జిల్లా కలెక్టర్ దృష్టి తీసుకుపోగా సానుకూలంగా స్పందించి సమస్యను పరిష్కరించేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు,అన్నపూర్ణమ్మ ,దుర్గమ్మ తదితరులు పాల్గొన్నారు




## కోబల్‌తండాలో ఘనంగా తీజ్ వేడుకలు

*గూడూరు, జూలై 31, ప్రభాతవార్త*



మండలంలోని కోబల్‌తండాలో గురువారం తీజ్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రతి శ్రావణమాసంలో ప్రతి తండాలో ఈ తీజ్ ఉత్సవాలను వారం రోజుల పాటు జరుపుకోవడం ఆనవాయితీగా వస్తున్న విషయం తెలిసిందే. ఈమేరకు కోబల్‌తండాలో కూడా ఈ ఉత్సవాలకు శ్రీకారం చుట్టి గురువారం నిమజ్జన వేడుక నిర్వహించారు. తొలిరోజు వెదురు బుట్టల్లో వేసి పెట్టిన గోధుమలకు తండా యువతులు ఉపవాస దీక్షలతో నిత్యం నీళ్ల పోయడం వల్ల గుబురుగా పెరిగిన నారుతో ఉన్న బుట్టలను తలలపై ధరించి ప్రధాన వీధుల్లో ఆటపాటల మధ్య ఊరేగింపు నిర్వహించారు. ఆ తర్వాత తండా సమీపంలోని రాళ్లవాగులో తీజ్‌లను నిమజ్జనం చేసారు. ఈ వేడుకల్లో భూక్య నాగరాజు, భూక్య వాగ్య, జరుపుల మోతీలాల్, వెంకన్న, రాజేందర్, విజేందర్, బాలు, చందా, బాసు, పంతుల్య, వాగ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నెట్‌బాల్ క్రీడలో కాంస్య పతకం

*కేసముద్రం, జూలై 31, ప్రభాతవార్త*




తమిళనాడులో జరిగిన సౌత్‌జోన్ నెట్‌బాల్ క్రీడల్లో పాల్గొని తన ప్రతిభను ప్రదర్శించిన స్థానిక సెయింట్‌జాన్ స్కూల్ విద్యార్థి దిలీప్ కాంస్య పతకం సాధించాడని పాఠశాల కరస్పాండెంట్ అల్లం శ్రావణ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ఈనెల 13న మహబూబ్‌నగర్‌లో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొన్న దిలీప్ సౌత్‌జోన్ పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. తెలంగాణ జట్టు నుండి ఈ క్రీడలో పాల్గొన్న దిలీప్ తెలంగాణ రాష్ట్రానికి కాంస్య పతకం సాధించి తెచ్చినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా గురువారం ఆ పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థి దిలీప్‌ను కరస్పాండెంట్ శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు ఎం వెంకటేశ్వర్లు, ఎన్ మహేష్‌లతో పాటు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## తీజ్‌వేడుకల్లో మానుకోట ఎమ్మెల్యే

*కేసముద్రం, జూలై 31, ప్రభాతవార్త*

కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని సబ్‌స్టేషన్‌తండాలో గురువారం నిర్వహించిన తీజ్ వేడుకల్లో మానుకోట ఎమ్మెల్యే డాక్టర్ మురళీ నాయక్ పాల్గొని సందడి చేసారు. తండా గిరిజనులందరికీ తీజ్ పండుగ శుభాకాంక్షలు తెలిపి వారితో పాటు తీజ్



బుట్టలను తలపై ధరించి ఊరేగింపులో పాల్గొన్నారు. ఆటపాటలతో ఈ ఊరేగింపు ఘనంగా కొనసాగింది. ఈ సందర్భంగా మురళీనాయక్ మాట్లాడుతూ గిరిజన సాంస్కృతిక వైభవానికి తీజ్ వేడుకలు ప్రతీకగా నిలుస్తాయన్నారు. గిరిజన మహిళలు ఆనందంగా జరుపుకునే ప్రకృతి పండుగ అన్నారు. పూలను, ప్రకృతిని ఆరాధిస్తూ పండుగలు జరుపుకోవడం మన సంస్కృతి అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ జిల్లా, మండల, పట్టణ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, యూత్‌కాంగ్రెస్ నాయకులు, తండావాసులు పాల్గొన్నారు.

# అటవీ గ్రామంలో జిల్లా కలెక్టర్ ఆకస్మిక పర్యటన

**ప్రభుత్వ పాఠశాల విద్యార్థులతో కలిసి భోజనం చేసిన కలెక్టర్**

**ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పరిశీలన**



*భూపాలపల్లి రూరల్, జూలై 31, ప్రభాతవార్త :*
భూపాలపల్లి మండలంలోని అటవీ గ్రామమైన



ఆజంనగర్ గ్రామంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆకస్మికంగా పర్యటించారు. ఈసందర్భంగా గ్రామంలోనీఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్ ఆసుపత్రికి వచ్చే రోజుల సంఖ్యతో పాటు, ఆసుపత్రి పరిసరాలు, ల్యాబ్, ఫార్మసీలను పరిశీలించి వైద్యులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అక్కడే సమావేశం నిర్వహించి ఏఎన్ఎంలు ,ఆశా వర్కర్లతో జిల్లా కలెక్టర్ మాట్లాడారు సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని, ఆస్పత్రి లో సరిపడా మందులు నిల్వ ఉంచుకోవాలని సూచించారు. వైద్య సిబ్బంది సక్రమంగా విధులకు హాజరు కావాలని, సమయ పాలన పాటించాలని సూచించారు. డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా లాంటి ప్రాణాంతకమైన వ్యాధులపై అప్రమత్తంగా ఉంటూ వైద్య సేవలు అందించాలని తెలిపారు. జ్వరం ప్రబలిన ప్రాంతాలల్లో వైద్య క్యాంపు లు నిర్వహిస్తూ వ్యాధుల ను అరికట్టాలని తెలిపారు. ప్రబలిన వ్యాధులపై అధికారులకు సమాచారం అందించాలని తెలిపారు. ముఖ్యంగా వివిధ గ్రామాలలోని పాఠశాలలు, గురుకుల పాఠశాలలో విద్యార్థులను పరీక్షి ంచి ప్రతి విద్యార్థి ఆధార్ కార్డు నెంబర్ ఆధారంగా విద్యార్థి యొక్క హెల్త్ ప్రొఫైల్ ను తయారు చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. అనంతరం జడ్.పి.హెచ్.ఎస్ ఉన్నత పాఠశాలను పరిశీలించి పాఠశాల ఆవరణ మొత్తం పరిశీలించారు. పాఠశాలలో బోధనా విధానాన్ని, మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి విద్యార్థులతో మాట్లాడారు. పాఠశాల ఆవరణలోనే అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడి కేంద్రానికి విద్యుత్ సదుపాయం లేదని వారు తెలుపగా వెంటనే జిల్లా విద్యుత్ శాఖ అధికారి కి ఫోన్ చేసి అంగన్వాడి కేంద్రానికి విద్యుత్ సరఫరా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అనంతరం నిర్మాణంలో ఉన్న గాజుల స్వాతికి చెందిన ఇందిరమ్మ ఇల్లు ను పరిశీలించి త్వరితగతిన నిర్మాణం పూర్తి చేయాలని ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఉచితంగా ఇసుకను అందించడం జరుగుతుందని తెలిపారు.నేను మీలాగే అని విద్యార్థులతో ముచ్చటిస్తూ భూపాలపల్లి మండలం అజాంనగర్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులతో కలిసి నేలపై కూర్చుని భోజనానికి ముందు ప్రార్థనలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ.గురువారం అజాంనగర్ గ్రామాన్ని ఆకస్మికంగా సందర్శించిన జిల్లా కలెక్టర్, పాఠశాల విద్యార్థులతో మమేకమై వారితో సంభాషించారు. భోజన సమయంలో విద్యార్థులతో కలిసి తినటమే కాక, భోజనానికి ముందు వారు చేసే ప్రార్థనలో కూడా కలెక్టర్ పాల్గొనడం ప్రత్యేకత సంతరించుకుంది.పిల్లలతో కలిసి ఉండటం



తనకు ఎంతో ఆనందంగా ఉందని కలెక్టర్ తెలిపారు. విద్యార్థుల విద్యా ప్రగతిపై ఆసక్తిగా ప్రశ్నలు వేసి, వారికి మార్గదర్శకంగా మౌలిక సదుపాయాల మెరుగుపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాజేందర్, డా. ప్రమోద్ కుమార్, తహసీల్దార్ శ్రీనివాస్, ఎం.పి.ఓ నాగరాజు ప్రధానోపాధ్యాయులు మంజుల, రాజు,పంచాయతీ సెక్రెటరీ శశిధర్ తదితరులు పాల్గొన్నారు.

# కష్టపడి ఇష్టంతో చదివితే ఉత్తమ ఫలితాలు

**-విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలి**

**-కలెక్టర్ సత్యశారద**



*దుగ్గొండి, జులై 31, ప్రభాతవార్త*
విద్యార్థులు కష్టపడి ఇష్టంతో చదివితే ఉత్తమ ఫలితాలు వస్తాయని జిల్లా కలెక్టర్ సత్యశారద అన్నారు. మండలంలోని మల్లంపల్లి కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలలో గురువారం



కిషోర రక్ష కార్యక్రమం నిర్వహించారు. ముందుగా విద్యార్థులకు అన్ని రకాల వైద్య పరీక్షలు బీపీ, షుగర్, రక్తపూత పరీక్షలు, న్యూమోనియా పరీక్షలు నిర్వహించి కిషోర రక్ష ఆరోగ్య కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లలు ఆరోగ్యవంతంగా ఉంటే చదువుల్లో ముందుంటారన్నారు. వ్యక్తిగత పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. విద్యార్థులకు మెనూ ప్రకారం పౌష్టికాహారం అందేవిధంగా చేయాలన్నారు. పాఠశాలలో ఫిర్యాదుల పెట్టే తప్పకుండా పెట్టాలన్నారు. విద్యార్థులు తమ సమస్యలు రాసి ఫిర్యాదు పెట్టలో వేయాలన్నారు. వంటగదికి వెళ్లి కూరగాయాలు, బియ్యం పప్పులు పరిశీలించారు. మధ్యాహ్న భోజనాన్ని చూశారు. రచికరంగా వంటలు చేసి విద్యార్థులకు పెట్టాలన్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. వంటకు తాజా కూరగాయాలను వాడాలని, పాడైన పదార్థాలను వంటలో వాడవద్దని సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వంట గదులను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. దోమలు రాకుండా పినాయిల్ పోసి కడగాలన్నారు. పాఠశాల ఆవరణంలో మంచి వాతావరణం కల్పించే విధంగా చేయాలన్నారు. వంటలు తయారు చేసే ముందు జాగ్రత్తలు పాటించాలన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థుల స్థాయికి వెళ్లి పాఠాలు బోధించాలన్నారు. పాఠశాలలో మెనూ రాసి పెట్టాలన్నారు. పాఠశాల ఆవరణంలో మొక్కలు నాటి నీరు పోశారు. ఈ కార్యక్రమంలో జడ్పీసీఈవో రామ్‌రెడ్డి, డిప్యూటి డీఎంఅండ్‌హెచ్‌వో సాంబశివరావు, ఎంపిడివో డా.లెక్కల అరుందతి, ఎంఆర్వో రాజేశ్వర్‌రావు, డిప్యూటి డీఎంఅండ్‌హెచ్‌వో డా.ప్రకాష్, ప్రిన్సిపాల్ మంజుల, ఆర్ఐ రాంబాబు, డాక్టర్లు కిరణ్‌రాజ్, రాకేష్, భరత్‌కుమార్, వనమాల, ఎంఈవో వెంకటేశ్వర్లు, రావుల రణదీర్, రవీందర్, సీహెచ్‌వో సలోమి, హెచ్‌ఈవో సాంబయ్య, ఎల్టీ స్వప్న తదితరులు పాల్గొన్నారు.



# క్షేత్రస్థాయిలో వైద్య కార్యక్రమాలు నిర్వహించాలి

**-జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్**

*మహబూబాబాద్ బ్యూరో,ప్రభాతవార్త:*



షెడ్యూల్ ప్రకారం క్షేత్రస్థాయిలో వైద్య కార్యక్రమాలు కొనసాగించాలని జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అన్నారు. గురువారం మండలంలోని కంబాలపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, జిల్లా పరిషత్ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సీజనల్ వ్యాదులు ప్రబలకుండా సెంటర్ పరిధిలోని సిబ్బంది ప్రతి రోజు ఇంటింటికి తిరుగుతూ ఆరోగ్య సర్వే నిర్వహించాలని, అవసరం ఉన్న చోట వైద్య శిభిరాలు నిర్వహించాలని, సీజన్‌కు అనుగుణంగా మందులను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. ఇన్‌పేషంట్, ఔట్‌పేషంట్ వివరాల రిజిస్టర్‌ను తనిఖీ చేసి చికిత్స పొందుతున్న వారితో స్వయంగా మాట్లాడారు. సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని, మాతా శిశుమరణాలు జరుగకుండా చర్యలు తీసుకోవాలని, ఆరోగ్యానికి సంబందించిన కార్యక్రమాలను షెడ్యుల్ ప్రకారం నిర్వహించాలన్నారు. ఆసుపత్రి ఆవరణలో క్రమం తప్పకుండా శానిటేషన్ నిర్వహించాలన్నారు. అనంతరం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న విద్యా, ఆహారం తదితర అంశాలపై ఉపాద్యాయులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు హెల్త్ ఎద్యుకేషన్ న్యూట్రిషన్‌లపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహించి అందుకు అనుగుణంగా క్షేత్రస్థాయిలో కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం కల్పించిన డైట్ మెనూ ప్రకారం ప్రతి ఒక్కరికి రుచికరమైన ఆహారాన్ని అందించాలన్నారు. పిల్లల మెదస్సును వెలికితీసేందుకు ఏఐ, డిజిటల్ క్లాసులు నిర్వహిస్తూ ఉపాద్యాయులు చర్యలు తీసుకోవాలన్నారు. కలెక్టర్ వెంట డాక్టర్ సాగర్, జెడ్పిహెచ్ఎస్ ఉపాద్యాయులు ఉన్నారు.

# ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి

**-జిల్లా పౌర సంబంధాల అధికారి రాజేంద్రప్రసాద్**

*మహబూబాబాద్ టౌన్,జూలై31,ప్రభాతవార్త:*
రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లాలని జిల్లా పౌరసంబంధాల అధికారి పి.రాజేంద్రపసాద్ అన్నారు. గురువారం జిల్లా సమీకృత భవనంలోని డిపిఆర్ఓ కార్యాలయంలో సాంస్కృతిక కళాబృందం జిల్లా అధ్యక్షుడు కంబాలపల్లి సత్యనారాయణ, టీం లీడర్లు కొమిరే వెంకన్న, గిద్దె రాంనర్సయ్య, మెరుగు రవీందర్‌గౌడ్‌లతో కలసి ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే గురుత్వరబాధ్యత ప్రభుత్వ సాంస్కృతిక సారథి సభ్యులపై ఉందన్నారు. ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ల నిర్వహణ, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పథకం, రైతుబంధు, రైతుభరోసా, రుణమాఫి, రైతుభీమా, ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, గృహజ్యోతి, 500లకే గ్యాస్‌పంపిణి, సన్నబియ్యం, నూతన రేషన్‌కార్డుల పంపిణీ, ఇందిరా జలగిరి వికాసం, స్వయం సహాయక బృందాలకు వడ్డీలేని రుణాల పంపిణీ, మహిళలకు పెట్రోల్ పంపుల నిర్వహణ, ఆర్టీసీ అద్దె బస్సుల నిర్వహణ తదితర ఆరు గ్యారెంటీల పథకాల ద్వారా ప్రజలు ఎంతో ఉపయోగపడటం జరుగుతుందని అన్నారు. క్షేత్రస్థాయిలో ప్రజలకు విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని తద్వారా ఎంతో మందికి లబ్ధి చేకూరుతుందని అన్నారు. వినూత్న రీతుల్లో పాటలు, పల్లె సుద్దులు, వీది నాటకాలు తదితర రూపాల్లో ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయాలని అన్నారు. జిల్లాలో జరిగే జిల్లాస్థాయి, రాష్ట్రస్థాయి ప్రత్యేక కార్యక్రమాల్లో సాంస్కృతిక సారథులు భాగస్వాములు కావాలని అన్నారు. రాము, సాంస్కృతిక సభ్యులు బండ వెంకన్న, ఐలేష్ కుమార్, భరత్, యుగంధర్, సురేష్, డప్పు శ్రీను, నరేష్, ప్రవీణ్, యుగేందర్, బక్కి యాది, అనిల్, పరమేష్, పాష, కవిత, రోజా, రాజ్యలక్ష్మి, అశ్విని, సింధుజ, కీర్తి తదితరులు పాల్గొన్నారు.



# కుర్నవల్లి సొసైటీ పాలకవర్గం రద్దుకు కమీషనర్ సిఫారసు..?

## కోటి ఆరు లక్షల రూపాయలు రికవరీ కోసం స్పెషలాఫీసర్ నియమాకం



*తల్లాడ, జులై 31, ప్రభాతవార్త*


కుర్నవల్లి సొసైటీ పాలకవర్గాన్ని రద్దు చేయడం కోసం కమీషనర్ కె. సురేంద్ర మోహన్ ఖమ్మం డిసిఓకు సిఫారసు చేసినట్లు తెలిసింది. ఇటీవల పాలకవర్గం నిర్మించిన రైస్‌మిల్ నిర్మాణం అస్తవ్యస్తంగా ఉండటంతో ఈదురుగాలులకు నేలకొరిగిన విషయం తెలిసిందే. దీంతో జిల్లా కోఆపరేటివ్ అధికారి మిల్లు కూలిపోయిన సంఘటనలో విచారణకు ఆదేశించగా నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు పాటించకపోవడంలో కూలిందని, సొసైటీలో ఏకపక్షంగా తీర్మానాలు చేసి, నిధులు దుర్వినియోగంకు పాల్పడ్డారని అభియోగాలు నమోదు చేసి, విచారణాధికారి డిసిఓకు నివేదిక సమర్పించిన నేపథ్యంలో డిసిఓ కోటి ఆరు లక్షల వరకు అక్రమాలు జరిగాయని, దీనికి కారకులైన సీఈఓ, సొసైటీ చైర్మన్‌లను బాధ్యులని ఆరోపిస్తూ సీఈఓ సస్పెన్షన్‌కు గురయ్యారు. దీంతో సొసైటీ చైర్మన్, పాలకవర్గంపై కూడా చర్యలు తీసుకోవాలని కోఆపరేటివ్ అధికారులు కమీషనర్‌కు నివేదిక సమర్పించిన నేపథ్యంలో రెండు రోజుల్లో సొసైటీకి స్పెషలాఫీసర్‌ను నియమించిన నిధులు రికవరీ చేయాలని కమీషనర్ నుండి లేఖ అందినట్లు తెలిసింది.

# గుండ్ల రాకేష్‌కు పలువురు నివాళులు...



*తల్లాడ, జులై 31, ప్రభాతవార్త*

ఇటీవల హైద్రాబాద్‌లో షెటిల్ ఆడుతూ గుండెపోటుతో క్రీడా మైదానంలోనే కుప్పకూలి మృతిచెందిన గుండ్ల రాకేష్ సంతాప సభకు రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులు, తోటి క్రీడాకారులు వందల సంఖ్యలో తరలివచ్చారు. రాకేష్ మృతి క్రీడా రంగానికి తీరని లోటని,



యువకులతో కలిసిమెలిసి మెలిగిన రాకేష్ మరణాన్ని వారు జీర్ణించుకోలేకపోతున్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, రెడ్డెం వీరమోహన్‌రెడ్డి, దొడ్డా శ్రీనివాసరావు, కాపా సుధాకర్, దగ్గుల రఘుపతిరెడ్డి, డి.వెంకటలాల్, జక్కంపూడి కిషోర్, దగ్గుల శ్రీనివాసరెడ్డి, జీవిఆర్, ఆపతి వెంకటరామారావు, పెరిక కిరణ్, గాదె కృష్ణారావు, కటికి కిరణ్, భూక్యా అంజయ్య, షేక్ ఈసుఫ్, కోడూరి వీరకృష్ణ, షేక్ మెహరాజ్, రేగళ్ళ పుల్లారెడ్డి, గుండ్ల నాగయ్య, వజ్రాల రామిరెడ్డి, షేక్ ఈసుబ్, బెల్లంకొండ ఆంజనేయులు, కోడూరి నాగేశ్వరరావు, కానిస్టేబుల్ బాలాజీ, పెరిక నాగేశ్వరరావు, బొడ్డు రామలక్ష్మణ్, షేక్ మెహరాజ్, పెరిక బసవయ్య తదితరులు నివాళులర్పించిన వారిలో ఉన్నారు. ఈ సందర్భంగా గుండ్ల రాకేష్ తల్లిదండ్రులను ఓదార్చారు.

# ఇందిరమ్మ ఇండ్లకు భూమిపూజ



*నర్మెట, జూలై 31 ప్రభాతవార్త :*

నియోజకవర్గ ఇన్చార్జ్ కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆదేశానుసారం నర్మెట మండలకేంద్రంలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు జంగిటి అశోక్, కొత్తపెల్లి కౌసల్య లతో కలిసి కాంగ్రెస్‌పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు యజ్ఞాపురం శ్రీధర్‌తో జిల్లా ఉపాధ్యక్షుడు గంగం నరసింహారెడ్డి, మండలశాఖ అధ్యక్షుడు రాజవైన లక్ష్మీనారాయణతో కలిసి గురువారం ముగ్గులుపోసి భూమిపూజ నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కళ్యాణం మురళి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎస్ఆర్‌ల అంజయ్య జిల్లా మండల నాయకులు వలబోజు శ్రీనివాస్, కన్నబోయిన రామకృష్ణ, వంగ భూపాల్‌రెడ్డి, దేవలపల్లి భాగ్యలక్ష్మీ, మానస పల్లె ప్రభుదాస్, బోలగం రాజు, తీగుళ్ల భూపతిరెడ్డి, శివరాత్రి మహేష్, పెద్దాపురం తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# తల్లాడ సొసైటీలో పోలీస్ పహారాతో యూరియా పంపిణి



*తల్లాడ, జులై 31, ప్రభాతవార్త*

తల్లాడ సొసైటీలో పోలీస్ పహారా నడుమ గురువారం యూరియా సంచులను రైతులకు పంపిణీ చేశారు. 440 సంచులు యూరియా రాగా ఏఓ ఎండి తాజుద్దీన్ పర్యవేక్షణలో ఏఈఓలు 220 మంది రైతులకు ఒక్కొక్కరికి రెండు కట్టల చొప్పున టోకెన్‌లు పంపిణీ చేసి పకట్బంధీగా పంపిణీకి శ్రీకారం చుట్టారు. రైతులు ఉదయం గం. 9.00లకే సొసైటీ వద్దకు చేరుకోగా లైన్లో నుంచోబెట్టి 220 మందికి టోకెన్లు పంపిణీ చేసిన అనంతరం 9 గంటల నుండి 12 గంటల వరకు 100 మంది రైతులకు 12 నుండి 2 గంటల వరకు మిగిలిన వారికి కట్టలు పంపిణీ చేసి కూపన్లు అందని వారికి మరో వారం రోజుల్లో యూరియా వస్తే పంపిణీ చేస్తామని చెప్పడంతో యూరియా అందని వారు బిక్కముఖంతో ఇంటికి వెళ్ళారు. ఏది ఏమైనా ఏ ఏడాది యూరియా రైతుల పాలిటి శాపంగా తయారైంది. ఈ కార్యక్రమంలో సొసైటీ సీఈఓ నాగరాజు, ఎఈఓలు హసీనా, మాధవి, మురళి, శివకుమార్, సాయి పాల్గొన్నారు.

# గంగదేవిపాడు సొసైటీలో ఎరువులను తనిఖీ చేసిన జేడిఏ



*తల్లాడ, జులై 31, ప్రభాతవార్త*

మండల పరిధిలోని గంగదేవిపాడు సొసైటీ పరిధిలోని యూరియా నిల్వలను జిల్లా వ్యవసాయ సంచాలకులు పి. పుల్లయ్య తనిఖీ చేశారు. సొసైటీ పరిధిలో ఇప్పటి వరకు యూరియా ఎంత మందికి పంపిణీ చేశారు.. నిల్వ ఎంత ఉంది.. ఇంకా యూరియా అవసరం ఉందా.. యూరియా స్టాక్ రిజిస్టర్లను, బిల్లు బుక్‌లను కూడా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జేడిఏ మాట్లాడుతూ యూరియా ప్రతి రైతుకు అందేలా చూడాలని ఏఓను ఆదేశించారు. రైతులతో ఎప్పటికప్పుడు మాట్లాడుతూ దశలవారీగా యూరియా సరిపడా అందేలా చొరవ చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఓ ఎండి. తాజుద్దీన్, ఎఈలో హసినా, సొసైటీ సీఈఓ రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# డ్రైవింగ్ చేసే ప్రతి ఒక్కరికీ పోలీసుల విన్నపం

*రఘునాథపల్లి, జూలై 31 ప్రభాతవార్త :*




ఈ భూమిపై మరోజన్మ పొందటానికి తల్లి గర్భంలో 9నెలలు వేచి చూడాలి... నడవడానికి 2సంవత్సరాలు. స్కూల్ కి వెళ్ళడానికి 3 సంవత్సరాలు, ఓటు హక్కుకై 18 సంవత్సరాలు, ఉద్యోగం కోసం 25సంవత్సరాలు, పెళ్ళికోసం 25నుండి 30 సంవత్సరాలు... ఇలా ఎన్నోసందర్భాలలో (వెయిట్) వేచి ఉంటాము. కానీ... ఓవర్ టేక్‌చేసే సమయంలో వాహనాలు నడుపుతున్నపుడు, 30సెకన్లు కూడా ఆగలేక పోతున్నాము. తర్వాత తప్పిపోయి ఏమన్నా యాక్సిడెంట్ అయితే హాస్పిటల్‌లో గంటలు, రోజులు, వారాలు, నెలలు, అవసరమైతే సంవత్సరాలు కూడా కోలుకోలేని పరిస్థితి.. కొన్ని సెకన్ల గడబిడ ఎంత భయంకరమైన పరిణామాలు ఎదుర్కొంటున్నారో ఆలోచించండి అని జనగామ రూరల్ సీఐ ఎడవెల్లి శ్రీనివాస్‌రెడ్డి సూచించారు. ముందు వెళ్ళేవారు వెళ్ళనీ.. వెనకాల హాయిగా వెళ్ళిపో.. దయచేసి సరైన వేగం, సరైన దిశలో ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ.. హెల్మెట్ వాడుతూ.. వాహనాలు నియంత్రణలో ఉంచుకొని నడపండి. సురక్షితంగా మీ గమ్యాన్ని చేరుకోండి. మీ కోసం, మీ యొక్క కుటుంబ సభ్యులు, పిల్లలు మీ ఇంటి వద్ద ఎదురు చూస్తుంటారని మరవకండి.

# చేనేత కార్మికుల రుణ మాఫీకి ప్రతిపాదనలు - జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా



*జనగామ టౌన్, జూలై 31 ప్రభాతవార్త :*

జిల్లాలోని చేనేత కార్మికులు 2017, ఏప్రిల్ 1 నుండి మార్చ్ 31, 2024 మధ్యకాలంలో తీసుకున్న చేనేత రుణాలమాఫీ కొరకు జిల్లా కమిటీ ద్వారా ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపుతున్నట్లు జిల్లా కలెక్టర్ చాంబర్లో గురువారం జిల్లాస్థాయి చేనేత కమిటీ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా 2017 ఏప్రిల్ నుండి మార్చ్ 2024 మధ్య కాలంలో చేనేత రుణాలు తీసుకున్న 442 కార్మికులకు సంబంధించిన రుణాలు రూ.3,71,35,208లను మాఫీ చేసేందుకు కమిటీ ద్వారా ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపుతున్నట్లు జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా తెలిపారు. అదే విధంగా ఇదే కాలంలో చేనేత రుణాలుపొంది మొత్తం రుణం తిరిగి చెల్లించిన 237మంది కార్మికులను సైతం రూ.1,31,40,000లు రుణ మాఫీ చేసి కార్మికుల ఖాతాల్లో జమ చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధంచేసి పంపించారన్నారు. ఈ సమావేశంలో జనగామ జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషాతోపాటు చేనేత, జౌళిశాఖ ఆర్‌డిడి పద్మ, సహాయ సంచాలకులు చౌడేశ్వరి, సీఈఓ డీసీసీబీ వజీర్ సుల్తాన్, లీడ్ బ్యాంకు మేనేజర్ మూర్తి, డిస్ట్రిక్ట్ ఆడిట్ ఆఫీసర్, జీఎం ఇండస్ట్రీస్ శివకృష్ణ ఠాకూర్ పాల్గొన్నారు.

# వెల్దండ రిజర్వాయర్ నుంచి నీళ్లు విడుదల



*నర్మెట, జూలై 31 ప్రభాతవార్త :*

జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నియోజకవర్గ ఇన్చార్జి కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆదేశాల మేరకు నర్మెట మండలంలోని వెల్దండ రిజర్వాయర్ నుండి గురువారం రోజున నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు గంగం నరసింహారెడ్డి మాట్లాడుతూ నర్మెట నుండి అమ్మాపురం, అక్కరాజు, తరిగొప్పుల నీళ్లు వెళ్లడానికి పెద్ద కెనాల్ గేటు తీయడం జరిగిందని గంగం నరసింహారెడ్డి తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండలశాఖ అధ్యక్షుడు రాజబోయిన లక్ష్మీనారాయణ బైరగోని అంజయ్య, బాల్ సింగ్, చెవుల పరుశరాములు, వంగ భూపాల్‌రెడ్డి, భూక్య రాజకుమార్, బుర్ర నరేష్, ముత్యాల రాజేష్, తీగుళ్ల భూపతి శ్రీనివాస్, ఇరిగేషన్ సిబ్బంది, మల్లేష్, భాస్కర్, శీను తదితరులు పాల్గొన్నారు.